ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం  fb.com/vaartha

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

6-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 5 పేజీలు: 14 వెల: 6.50

**ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ కన్నుమూత** 5లో

**గాజాను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్**



బుధవారం ప్రయాగరాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానమాచరిస్తున్న ప్రధాని మోడీ

## 'మహాకుంభ్'లో ప్రధాని మోడీ

**త్రివేణి సంగమంవద్ద పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని**

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 5:** ప్రపంచంలోని అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభ్‌మేళాలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. బుధవారం ఆయన పవిత్రత్రివేణి సంగమం >>2

# విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్




## విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లతో ఏర్పాటు

**ఆధికారిక ఉత్తర్వులు జారీ**

**విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు**

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నం రైల్వే డివిజన్, వైజాగ్ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలను కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని తాజాగా అధికారిక ఉత్తర్వులు విడుదల చేసింది విజయవాడలో రైల్వే పౌరసమాచార అధికారయంత్రాంగం ఈ వివరాలు వెల్లడించింది. కేంద్రం. వాల్తేర్ డివిజన్ పేరును విశాఖపట్నం డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్పు చేస్తూ తాజాగా ఉత్తర్వులు రిలీజ్ అయ్యాయి. సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు రానున్నాయి. రాయగడ రైల్వే డివిజన్ పరిధిని కూడా ఖరారు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ డివిజన్‌లో 410 కిలోమీటర్లు పరిధిని చేర్చారు రైల్వే అధికారులు. కొండపల్లి మొటుమర్రి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్ నుంచి విజయవాడ డివిజన్‌గా మారుస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. ఎన్నో రోజులుగా ఉత్తరాంధ్ర వాసులకు చిరకాల వాంఛగా ఉన్న సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిని నిర్ణయించడంతో పాటు విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో పాటు విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 410 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నారు. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్చింది కేంద్రం. విశాఖ డివిజన్ పరిధిలో ఏయే మార్గాలను చేరుస్తున్నారనే విషయాన్ని కూడా వెల్లడించింది కేంద్రం. అదే విధంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను మార్చారు. విశాఖ రైల్వే డివిజన్‌లో పలాస నుంచి విశాఖపట్నం దువ్వాడ, కూలేరు నుంచి విజయనగరం, నవపాడు జంక్షన్ వరకు.. సింహాచలం నార్త్ నుంచి దువ్వాడ బైపాస్ వరకు.. వడ్లపూడి నుంచి దువ్వాడవిశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వరకు రైల్వే ట్రాక్ మొత్తం విశాఖ రైల్వే డివిజన్‌లోకి వస్తుందని కేంద్రం పేర్కొంది. రాయగడ రైల్వే డివిజన్‌లోని కొన్ని మార్గాలను విశాఖపట్నం రైల్వే డివిజన్ పరిధిలోకి తీసుకొచ్చారు. రెండు డివిజన్ల పరిధిని ఖరారు చేశారు. విశాఖ రైల్వే డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేయడంతో సౌత్ కోస్టల్ >>2

## నేడు కేబినెట్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ నేడు ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీకి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలిలో కీలక చర్చ జరగనుంది. ప్రధానంగా వైకాంగ్రెస్ పార్టీ హయాంలో ఫ్రీ హోల్డ్ చేయబడిన 22ఏ భూముల వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. విశాఖ పంచగ్రామాల సమస్యపైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ భూములకు సంబంధించి ఏపీ సర్కార్ పరిష్కారం చూపించింది. అయితే స్థానికులకు ప్రత్యామ్నాయంగా అదే విలువ కలిగిన భూముల కేటాయించాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తోంది. దానిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

ఎస్ఐపిబిలో ఆమోదించిన రూ.44.776 కోట్ల విలువైన 15 ప్రాజెక్టులకు క్యాబినెట్ ఆమోదముద్ర పడే అవకాశం కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 19,580 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందనున్నారు. ఈ నెలాఖరులో జరగనున్న అసెంబ్లీ సమావేశాలపై క్యాబినెట్ మీటింగ్ అనంతరం సిఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. ఏపీలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత పైనా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఉన్నత విద్యామండలికి ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటుపైనా క్యాబినెట్‌లో మంత్రులు చర్చించే అవకాశం కనిపిస్తోంది.

## బిజెపికే ఢిల్లీ పీఠం!

**ఆప్‌కు రెండోస్థానం ఇచ్చిన ఎగ్జిట్‌పోల్స్**

**ఒకటి, రెండు సీట్లకే కాంగ్రెస్ పరిమితం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నిల పోలింగ్‌ముగిసిన వెంటనే వెల్లడవుతున్న ముందస్తు సర్వేలు బిజెపికే మొగ్గుచూపిస్తున్నాయి. అత్యధిక సర్వేసంస్థలన్నీ కూడా బిజెపి ప్రస్తుత అదికార పార్టీ ఆమ్ ఆద్మీపార్టీకంటే ఎక్కువస్థానాలు గెలుస్తుందని అంచనావేస్తున్నారు. పీపుల్స్ పల్స్ మినహా మిగిలిన అన్ని సర్వేసంస్థలు బిజెపికి 50స్థానాలకు తగ్గకుండా వస్తాయని ప్రకటించాయి. పీపుల్స్ పల్స్ మాత్రం బిజెపికి 51 నుంచి 60 స్థానాలు వస్తాయని, ఆమ్ ఆద్మీపార్టీకి 10 నుంచి 19స్థానాలు మాత్రమే వస్తాయని అంచనావేసింది. వివిధ సంస్థల అంచనాలకు అనుగుణంగానే ఎన్నికల ప్రచారం కూడా జోరుగా సాగింది. పోటీ ఆసాంతం ఆమ్ ఆద్మీ భారతీయ జనతాపార్టీమధ్యనే నడిచిందని పోలింగ్ సరళి రుజువుచేస్తోంది. వివిధ సర్వేసంస్థలన్నీ చేసిన సర్వేలనుచూస్తే కాంగ్రెస్ పార్టీకి ఒకటిరెండు స్థానాలకు మించి రావని స్పష్టంచేస్తున్నాయి. వివిధ సర్వేసంస్థల అంచనా స్థానాలు ఈ విధంగా ఉన్నాయి. ఢిల్లీలో మొత్తం రిజిస్టరు అయిన ఓటర్లు 1.52కోట్లకుపైగా ఉన్న ఢిల్లీ ఓటర్లు ఈసారి చైతన్యం ప్రదర్శించారని స్పష్టం అవుతోంది. ఎక్కువగా కొత్తగాచేరనవారి ఓట్లు పోలింగ్‌కు ఎక్కువ రావడంతో విజయం బిజెపికే ఖాయం అని విశ్లేషకులు అంచనాలువేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి 68 స్థానాల్లోపోటీచేస్తుంటే ఆప్ మొత్తం 70 స్థానాల్లోను పోటీచేస్తోంది. 15 ఏళ్లపాటు ఢిల్లీని పాలించిన కాంగ్రెస్ గడచిన రెండుదశాబ్దాలుగా ఒక్కస్థానం కూడా సాధించుకోలేకపోతోంది. ఇప్పటివరకూ వచ్చిన ఎగ్జిట్‌పోల్స్‌ను చూస్తుంటే కనీసం ఆరుసంస్థలు బిజెపికే గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు ప్రకటించాయి.

| సర్వేసంస్థ పేరు | ఆప్ | బిజెపి | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|---|
| చాణక్య స్ట్రాజీస్ | 25-28 | 39-44 | 2-3 | 0 |
| పీపుల్స్ పల్స్ | 10-19 | 51-60 | 00 | 0 |
| పోల్ డైరీ | 18-25 | 42-50 | 0-2 | 0 |
| వుయ్‌ప్రిసైడ్ | 46-52 | 18-23 | 0-1 | 0 |

**ఢిల్లీలో పోలింగ్ 57.7%**

**కేజ్రీవాల్ నియోజకవర్గంలో 54 శాతం** 2లో



## హెచ్‌వన్‌బి వీసా రెన్యువల్ రద్దుకు ట్రంప్ నిర్ణయం

**బైడెన్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ సెనేటర్లు తీర్మానం**

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** అమెరికాలో ఉద్యోగాలుచేసే విదేశీయులకు ట్రంప్ ఒక్కసారిగా షాక్ ఇచ్చారు. హెచ్‌వన్‌బీ, ఎల్‌వన్ వీసాలను ఆటోరెన్యువల్ చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని రద్దుచేయాలని ఇద్దరు రిపబ్లికన్ అమెరికన్ సెనేటర్లు తీర్మానం ప్రవేశపెట్టారు. వర్క్ వీసాలను ఆటోరెన్యువల్ అనేది ఇమిగ్రేషన్ అమలుకు అత్యంత ప్రమాదకరమని వారన్నారు. హెచ్‌వన్‌బీ, ఎల్‌వన్ వీసాల గడువును పొడిగింపును పెంచుతూ బైడెన్ సర్కారు నిర్ణయించింది. గతంలో ఇది కేవలం 180 రోజులుంటే గత సర్కారు 540 రోజులకుపెంచింది. ఈక్రమంలో ట్రంప్ కఠిన వలసల నియంత్రణ, కఠిన వీసా నిబంధనలకు ఇది అడ్డంకిగా మారుతుందని సెనేటర్లు వాదిస్తున్నారు. >>2



బుధవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహాన్ నాయుడు, ఎంపి కృష్ణదేవరాయలు తదితరులు

## డేటా చౌర్యం నిరూపిస్తే 10 కోట్ల బహుమతి

**వాట్సప్ గవర్నెన్స్‌పై ఆరోపణలను ఖండించిన మంత్రి లోకేష్**

**న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్, గూగుల్ క్లౌడ్ ఎండి విక్రమ్‌సింగ్, కంట్రీ డైరెక్టర్ అశుతోష్‌తో మంత్రి లోకేష్ భేటీ**

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** వాట్సప్ గవర్నెన్స్‌లో డేటా చౌర్యం నిరూపిస్తే రూ.10 కోట్లు బహుమతిగా ఇస్తామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో ఢిల్లీలోని ఆయన నివాసంలో ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యాచరణలు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలను రాజ్ నాథ్ సింగ్‌కి వివరించారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపికి వచ్చేలా సహకరించాలని కోరారు కేంద్రం అందిం >>2

## దస్తగిరి ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు

**వివేకా కేసు దర్యాప్తులో కీలక మలుపు**

**ప్రభాతవార్త బ్యూరో కడప ఫిబ్రవరి 5:** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. వివేక కేసులో అప్రూవల్ గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు దేవిరెడ్డి చైతన్య రెడ్డి,డీఎస్పీ నాగరాజులతో సహా నలుగురి పై జీరో ఎఫ్ ఐ ఆర్ ను ఈనెల 3వ తేదీన పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్టు పులివెందుల పోలీసులు తెలిపారు. 341 , 506 , 323 ,195 (ఏ) , 330 ఐ /డబ్ల్యూ, 109 ఐపీసీ సెక్షన్ల, మరికొన్ని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి , ఏ 2 గా జమ్మలమడుగులో పనిచేసిన డి.ఎస్.పి నాగరాజు, ఏ 3 గా ఎర్రగుంట్ల సీఐ గా పనిచేసిన ఈశ్వరయ్య, ఏ4 గా కడప జైల్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ప్రకాష్ ఉన్నారు. 2023 అక్టోబర్ లో దస్తగిరి బంధువుల అమ్మాయి ప్రేమ వివాహ విషయంలో దస్తగిరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో దస్తగిరిని ఏడు రోజులపాటు చీకటి గదిలో ఉంచి పోలీసులు చితకబాదినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అంతేకాకుండా ఈ కేసులో 2023 అక్టోబర్ నుంచి ఫిబ్రవరి 2024 >>2

## తెలుగులో కూడా ఇక ప్రభుత్వ ఉత్తర్వులు

**సర్కార్ కీలక నిర్ణయం • తొలుత ఇంగ్లీషు, తర్వాత తెలుగులో జారీ**

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగు భాషలో కూడ జారీ చేయనుంది. గత నెలలోనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించగా, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైంది. ప్రస్తుతం ఈ ప్రక్రియను హోంశాఖ ప్రారంభించింది. తొలి సారిగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన జిఒను తెలుగు భాషలో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక ప్రజల కోసం కీలకమైన చర్యగా భావిస్తున్నారు. ప్రతి జిఒ మొదట ఇంగ్లీషులో విడుదల కానుంది. ఆ తర్వాత రెండు రోజుల్లోపు అదే జిఒను తెలుగు భాషలో జారీ చేస్తారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు,ఉత్తర్వులు ప్రజలకు సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వులు రెండు భాషల్లో జారీ చేయాలనే ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరింత పారదర్శకతను, భాష పట్ల గౌరవాన్ని అందచేస్తుందని భావిస్తున్నారు. తెలుగు భాషలో ఉత్తర్వుల ప్రక్రియ త్వరితగతిన కొనసాగేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## భీమునిపట్నం బీచ్‌వద్ద అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయండి: హైకోర్టు

**విజయవాడ, ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలోని భీమునిపట్నం బీచ్ వద్ద నిర్మాణాలు అక్రమణ నిర్ధారణైతే కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. విశాఖ జిల్లా కలెక్టర్‌తో పాటు సిఆర్‌జెడ్ జోనల్ అధికారి, ఇతర అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. భీమునిపట్నం వద్ద చేపట్టిన నిర్మాణాలను కమిటీ పరిశీలించాలని, అవి అక్రమ నిర్మాణాలని తేలితే కూల్చివేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

తదుపరి విచారణ అయ్యేటప్పటికీ పూర్తి నివేదిక సమర్పించాలని కమిటీని న్యాయస్థానం ఆదేశించింది. నివేదికను సమర్పించడంలో విఫలమైతే అధికారులు కోర్టుకు హాజర >>2

## మద్యం అక్రమాలపై 'సిట్'

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన మద్యం అక్రమాలపై సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో ఈ సిట్ ఏర్పాటయింది.,మద్యం అమ్మకాలకు సంబంధించి సిట్‌కు అవసరమైన పూర్తి సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి.

దర్యాప్తు బృందం సీఐడీ చీఫ్ ద్వారా ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు ఎస్పీ సుబ్బరాయుడు,అడిషినల్ ఎస్పీ కొల్లి శ్రీనివాస్, సీఐడీ ఏఎస్పీ శ్రీహరిబాబు, డోన్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శివాజీని నియమించారు. సీఐడీ డీఐజీ ఆధ్వర్యంలోనే సిట్ పనిచేస్తోందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సిట్ బృందానికి పూర్తి అధికారాలు కల్పించారు.2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించి రూ.90వేలు కోట్ల నగదు లావాదేవీలు జరిగాయన్నది అభియోగం, నగదు లావాదేవీలతో పాటు హోలో గ్రామ్ వ్యవహారంలో కుడా పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## రిజిస్ట్రేషన్లలో అవధుల్లేని అక్రమాలు

**చర్యలకు జారీ చేసిన జీవోలు బుట్టదాఖలు**

**వందల డాక్యుమెంట్లలో బయల్పడిన అక్రమాలు**

**కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి బాగోతం**

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఒకరిని చంపినా ఒకే కేసు..ఇద్దరిని చంపినా ఒకే కేసు..తెగించిన క్రిమినల్స్ చెప్పే మాటలివి. ఎన్ని చేసినా ఒకే మర్డర్ కేసు కదా అనేది వారి ధీమా. రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కూడ అధికారులు కూడా అలా మారారు. ఒక తప్పు చేస్తే సస్పెన్షన్ చేస్తారు. మరలా ఆరు నెలలకు పోస్టింగ్ ఇస్తారు. మహా అయితే ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేస్తే, ఒకరి ఆస్థులు మరొకరికి రిజిస్ట్రేషన్ చేస్తే చీటింగ్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తారంతే కదా.. ఉద్యోగం నుంచి తొలగించడం అనేది అరుదు కదా అని ధీమాగా భావిస్తున్నారు. అందుకే క్రిమినల్ మైండ్‌తో ఉద్యోగం చేశారు. ఒకటి కాదు రెండుకాదు ఏకంగా వంద డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లో వారి అక్రమాలు నిర్ధారణ అయ్యాయి. వారి అక్రమాలను పెంచి పోషించిన ఒక జిల్లా రిజిస్ట్రార్ ఒక డీఐజిపై రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో జారీ చేసి క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. అయితే డీఐజిని వెంటనే ట్రాన్స్ ఫర్ చేశారు. మిగిలిన జిల్లా రిజిస్ట్రేషన్ అధికారిని కనీసం బదిలీ చేయలేదు..చర్యలు లేవు..కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వందల కోట్ల విలువైన ఆస్థుల రిజిస్ట్రేషన్‌ల అక్రమాలు నిగ్గుతేల్చడంలో రెవెన్యూ శాఖ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తోంది?

కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2022 మే నుంచి పనిచేసిన సబ్ రిజిస్ట్రార్లు అనేక అక్రమాలకు పాల్పొడినట్టు ఆరోపణలున్నాయి. ఎనివేర్ రిజిస్ట్రేషన్ కింద ఏకంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌కు కేటాయించిన భూములనే రిజిస్ట్రేషన్ చేసేందుకు ఇక్కడ బీజం పడిందంటే ఎంత బరితెగించిన సబ్ రిజిస్ట్రారో అర్థంచేసుకోవచ్చు. అలాంటి సబ్ రిజి >>2

6-2pg2exHMNWJQE.qxd:6-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





బుధవారం ఢిల్లీలో ఓటు వేసిన అనంతరం సిరా చుక్క చూపిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఆప్ అధినేత కేజ్రీవాల్, కాంగ్రెస్ ఎంపి ప్రియాంక తదితరులు

# ఢిల్లీలో పోలింగ్ 57.7%

## కేజ్రీవాల్ నియోజకవర్గంలో 54 శాతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బుధవారం జరిగిన పోలింగ్ ముగిసేనాటికి 57.7శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. 2020లో ఇదే సమయానికి 54.2శాతం ఓట్లు పోలయ్యాయి. ఐదేళ్లనాటికంటే ఓటరు నమోదు పెరగడం, ఓటర్లలోచైతన్యం వచ్చిందనే పెరిగిన ఓటింగ్‌శాతం చెపుతోంది. మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీచేస్తున్న ఢిల్లీ అసెంబ్లీలోని 70స్థానాలకు ఒకే విడతగా పోలింగ్ జరిగింది కేజ్రీవాల్‌పోటీచేస్తున్న న్యూఢిల్లీ స్థానంలో సాయంత్రం ఐదు గంటల సమయానికి 54.27శాతం పోలింగ్‌నమోదయింది. ముఖ్యమంత్రి అతిశిమొర్లేనే పోటీచేస్తున్న కల్కాజీ స్థానంలో 51.81శాతం, మాజీ డిప్యూటి సీఎం మనీశ్‌సిసోడియా పోటీచేస్తున్న జంగ్‌పుర స్థానంలో 55.23 శాతం పోలింగ్ జరిగింది. ఆరోగ్యమంత్రి సౌరభ్‌భరద్వాజ్ పోటీచేస్తున్న గ్రేటర్ కైలాష్‌స్థానంలో 52శాతం పోలింగ్‌జరిగినట్లుతేలింది. ఢిల్లీ మొత్తంగా 1.5 కోట్లమంది ఓటర్లు పోలింగ్‌కు వస్తారని ఆశించినా 57.7శాతం మాత్రమే నమోదయింది. ఎగ్జిట్‌పోల్స్ అన్నీ బిజెపికే అవకాశం అన్న సర్వేలను వెల్లడించడంతో ఆప్‌కు ఈసారి హ్యాట్రిక్‌సాధించడం కష్టమేనన్న వాదన వస్తోంది. అలాగే ఢిల్లీలోచక్రం తిప్పిన ఆనాటి షీలాదీక్షిత్‌ప్రభుత్వమే మళ్లీరావాలంటూ ప్రచారంచేసిన కాంగ్రెస్‌కు ఒకటిరెండుమినహా స్థానాల్లో గెలుపు అవకాశాలు లేవని సర్వేలు చెపుతున్నాయి.

# విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా జోన్


>>రైల్వే జోన్ పరిధిలోకి దాన్ని మార్చేశారు. ఇంతకు ముందు గుంటూరు, గుంతకల్లు, విజయవాడ రైల్వే డివిజన్‌లు సౌత్ ఇంట్రన్ రైల్వే పరిధిలో ఉండేవి.. ఇప్పుడు వీటన్నింటినీ సౌత్ కోస్టల్ రైల్వే పరిధిలోకి తీసుకొస్తూ ఉత్తర్వులు జారీ చేసింది కేంద్రం.

ఇక నెం.12522 ఎన్నాకుళంబరౌని రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 7వ తేది నుంచి చీరాల స్టేషన్‌లో ఆగనుంది. నెం.16004 నాగర్‌సోల్‌డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ మహబూబ్‌నగర్‌లోను, నెం.22101 లోకమాన్య తిలక్ టెర్మినస్-మదురై ఎక్స్‌ప్రెస్ గుత్తిలో, నెం. 11017 లోకమాన్య తిలక్‌కారైక్కాల్ ఎక్స్‌ప్రెస్ గుత్తి, తాడిపత్రి, నెం.22669 ఎర్నాకుళంపాట్నా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఖమ్మం, నెం.12656 డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌అహ్మదాబాద్ నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో ఆగనున్నాయి. నెం.17643 చెంగల్పట్టు కాకినాడ పోర్ట్ సర్కార్ ఎక్స్‌ప్రెస్ మంగళగిరి, న్యూ గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఆగుతాయని దక్షిణ రైల్వే తెలిపింది.

నెం.12655 అహ్మదాబాద్ చెన్నై సెంట్రల్ నవజీవన్ ఎక్స్‌ప్రెస్, నెం.12611 సెంట్రల్‌హజ్రత్ నిజాముద్దీన్ గరీభ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వరంగల్, నెం.12603 చెన్నై సెంట్రల్‌హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ నెం.17643 చెంగల్పట్టుకాకినాడ పోర్ట్ సర్కార్ ఎక్స్‌ప్రెస్ మంగళగిరి, న్యూ గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఆగుతాయని దక్షిణ రైల్వే తెలిపింది. నెం.22624/22623 మదురైతాంబరంమదురై సూపర్ ఫాస్ట్ రైళ్లకు ఈ నెల 6 నుంచి 20వ తేది వరకు అదనంగా రెండు ఏసీ త్రీ టైర్, రెండు జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు అనుసంధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# రిజిస్ట్రేషన్లలో అవధుల్లేని అక్రమాలు

>> స్ట్రార్‌కు క్రమశిక్షణ చర్యల కింద కొద్ది రోజులు ఇదే శాఖలో మరొక విభాగానికి బదిలీ చేసి మరలా కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ గానే పోస్టింగ్ ఇచ్చిన ఘనత అప్పటి రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులది. రాష్ట్ర చరిత్రలోనే ఒక చోట వేటు పడినా ఒక సబ్ రిజిస్ట్రార్‌కు అదే చోట కొద్ది రోజులకే పోస్టింగ్ ఇవ్వడం ఒక రికార్డు. అలాంటి అవినీతి సబ్ రిజిస్ట్రార్ ఉన్నత స్థాయి అవినీతి అధికారుల అండదండలుచూసుకొని మరింతపెట్రేగిపోయారు. చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం సోత్రియం భూముల అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారు. దీనిపై 'వార్త'దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ సబ్ రిజిస్ట్రార్ కే.శ్యామలా దేవిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె స్థానంలో కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జే.సుందరేషన్‌ను నియమించారు. సుందరేషన్ కూడ శ్యామలా దేవికి తానేమి తీసిపోనని అక్రమాలకు పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారు. దీంతో సుందరేషన్ అవినీతిపై ఉన్నత స్థాయిలో ఫిర్యాదులు వెల్లాయి. దీంతో సుందరేషన్‌ను కూడ ఎన్ఓ.జీ/ఎక్స్/310/4.9.2024న సస్పెండ్ చేస్తూ కర్నూలు డీఐజి ఉత్తర్వులు జారీ చేశారు. కే.శ్యామలా దేవి, జె.సుందరేషన్ సస్పెన్షన్ తర్వాత కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అప్పటి అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య పలు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లో జరిగిన అక్రమాలపై విచారణ నిర్వహించారు. విచారణలో అక్రమాలు నిగ్గుతేలాయి. ఈ క్రమంలోనే ఇదే కార్యాలయంలో అక్రమంగా ఆస్తులను రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి చలానా కట్టిన తర్వాత పెండింగ్‌లో పెట్టిన(రిజిస్ట్రేషన్ జరగని డాక్యుమెంట్లు) 163 కార్యాలయం నుంచి మాయమయ్యాయి. మాయమైన డాక్యుమెంట్ల జాడ మాత్రం దొరకలేదు. ఇవన్ని వీరిద్దరికి తెలియకుండా జరగలేదు. దీంతో రాష్ట్ర స్థాయిలో కడప రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో విచారణ ఊపందుకుంది. ఫలితంగా ఈ కార్యాలయంలో 2022, 2023, 2024లో పనిచేసిన కే.శ్యామలాదేవి 62డాక్యుమెంట్లు, జె.సుందరేషన్‌లు పలు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌లో అక్రమాలకు పాల్పడ్డారని నిర్ధారణ అయింది. అందుకే వీరిద్దరిని రిజిస్ట్రేషన్ శాఖలోని 22ఏ,1908 చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నట్లు గత నెల 17న కడప డిఐజి వివిఎస్ఆర్ ప్రసాద్ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నించడంతో వెల్లడించారు. ఈ విధంగా ప్రభుత్వ ఆస్థులు రిజిష్టర్ చేశారు. నిషేధిత భూములను రిజిష్టర్ చేశారు. చనిపోయిన వారి ఆస్థులను రిజిష్టర్ చేశారు. కోర్టులో ఉన్నా కోర్టు



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

PUBLIC SERVICES- Sri B. Sivaram, Deputy Inspector General (R&S), Kadapa, and Sri P.V.N. Babu, District Registrar, Kadapa – Common Disciplinary Proceedings under Rule 24 of the Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 – Issued.

REVENUE (VIGILANCE-II) DEPARTMENT

G.O.MS.No. 277 Dated: 29-11-2024

ORDER:

Whereas, the Government servants specified below are jointly concerned in a disciplinary case.

1. Sri B. Sivaram, Deputy Inspector General (R&S), Kadapa,
2. Sri P.V.N. Babu, District Registrar, Kadapa

2. Now, therefore, in exercise of the powers conferred by sub-rules (1) and (2) of rule 24 of the Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991, the disciplinary authority hereby directs: -

i. That disciplinary action against all the said Government servants shall be taken in a common proceeding.

కడప డిఐజి, జిల్లారిజిస్ట్రార్‌లపై క్రమశిక్షణా చర్యలకు ప్రభుత్వం జారీచేసిన జీవో

ధిక్కారానికి పాల్పడి రిజిష్టర్ చేశారు. ఇంత పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్‌లకు జిల్లా స్థాయిలో సహకరించిన జిల్లా రిజిస్ట్రార్ పివిఎన్ బాబు ఆపై అధికారి అయిన డిఐజి బీ.శివరాంలపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పీ సిసోడియా గత ఏడాది నవంబర్ 29న జిఒ ఎంఎస్ నెంబర్ 277 జారీ చేశారు. కేవలం జిఒ వెలువడింది కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా డీఐజి పి.శివరాంకు కాకినాడ డిఐజిగా కొనసాగారు. అయితే కొద్ది రోజుల క్రితం డిఐజి శివరాం గుండెపోటుతో మరణించారు. ఇక మిగిలిన జిల్లా రిజిస్ట్రార్ పివిఎన్ బాబుపై ఒక్క చర్య కూడ తీసుకున్న పాపాన పోలేదు. అసలు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు జిఒ ఎందుకు జారీ చేశారు. జిఒ జారీ చేసిన తర్వాత చర్యలు ఎందుకు తీసుకోలేదు? అలాంటప్పుడు జిఒ ఎందుకు జారీ చేశారు? ఒక జిఒ బుట్టదాఖలా అయిందంటే అర్థమేంటి? జిఒ వెలువడి రెండు నెలలు దాటినా ఎందుకు అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని అంతా ప్రశ్నిస్తున్నారు.

# డేటా చౌర్యం నిరూపిస్తే 10 కోట్ల బహుమతి

>> చిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్‌కి తెలిపారు. ఈ భేటీకి కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు మరి కొందరు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. ఈ భేటీలో మంత్రి లోకేష్, గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు అంశాలను కూడా ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా మార్చిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను దశలవారీగా ముందుకు తీసుకువెళ్తుందన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులలో చిక్కుకుపోయిందన్నారు. ఇప్పుడు కేంద్రం రాష్ట్రానికి ఆక్సిజన్ అందిస్తోందని లోకేష్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రం సహకారాన్ని అందిస్తున్నందుకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు వివరించారు. ఈ భేటీ అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన సహాయాన్ని ఇస్తామని లోకేష్‌కు హామీ ఇచ్చారు. దేశంలో సాంకేతికరంగం పురుడుపోసుకుంటున్న సమయంలో ఆనాడు హైదరాబాద్‌లో చంద్రబాబు ఐటీని ప్రోత్సహించారని ఇప్పుడు ఏఐ రూపంలో మరో అవకాశం వచ్చిందని లోకేశ్ అన్నారు. రాజేంద్రనాథ్ సింగ్‌తో భేటీలో ఆయనను మంత్రి నారాలోకేష్ ఘనంగా సత్కరించారు. ఆయన శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు. ఇదే విషయం కేంద్రమంత్రికి వివరించినట్లు సమావేశ అనంతరం మీడియాకు తెలిపారు. ఏపీ అన్ని రంగాల్లో ముందుండాలన్నదే చంద్రబాబు ఆశయమన్న లోకేశ్ దీనికి కేంద్ర సహకారం కోరామన్నారు. కేంద్రమంత్రి తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులు ఏపీ తీసుకురావడానికి కల్పించాల్సిన వాతావరణంపైనా కేంద్రమంత్రితో చర్చించినట్లు తెలిపారు. డేటాసిటీల కోసం ప్రపంచవ్యాప్తంగా 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నారని అందులో 100 బిలియన్ డాలర్లు భారత్‌కు వచ్చే వీలుందని లోకేశ్ వెల్లడించారు. అందులో మెజార్టీ వాటా ఏపీకి రావాలన్నదే తమ ఆకాంక్షని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లు, ఇఎంసీ 1, 2, 3ల్లో పారిశ్రామిక వాతావరణాన్ని అభివృద్ధి చేయడంపైనా చర్చించామన్నారు. తన అమెరికా పర్యటనలో ఎదురైన అనుభవాలను సైతం వారికి వివరించినట్లు చెప్పారు. త్వరలోనే అశ్వనీవైష్ణవ్ ఏపీలో పర్యటించి విశాఖ, తిరుపతిల్లో తెలుగుదేశం హయాంలో చేపట్టిన పనులు పరిశీలించనున్నారని లోకేశ్ మీడియాకు వెల్లడించారు. వాట్సప్ గవర్నెన్స్‌లో దేశం ఏపీలో ముందడుగు వేసిందన్నారు. పౌరసేవలను అందు బాటులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. సిఎం చంద్రబాబు ప్రోత్సాహం. సహకారంతో ఇది జరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ డేటా చౌర్యం జరిగినట్లు నిరూపిస్తే రూ.10 కోట్లు బహుమతిగా ఇస్తామని. ప్రకటించారు ఇక మంత్రి నారా లోకేష్ గూగుల్ క్లౌడ్ ఎండీ బిక్రమ్ సింగ్, కంట్రీ డైరెక్టర్ ఆశిష్‌తో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ ఏర్పాటుపై చర్చించేందుకు ఈరోజు ఉదయం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నంలో డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించిన కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రి లోకేష్ ప్రభుత్వంతరపున గూగుల్ క్లౌడ్‌కు అవసరమైన అనుమతులు, భూ కేటాయింపులు, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దీనికోసం ఎపి ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఇప్పటికే చురుగ్గా పనిచేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డేటా సిటీ ఏర్పాటుకు సంబంధించి, కంపెనీ తక్షణమే ప్రాజెక్టును వేగవంతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే విశాఖపట్నం ఐటీ రంగంలో కొత్త దిశలో దూసుకెళ్తుందని, తద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### గడప,గడప కార్యక్రమం

# నిలిపివేత

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రణాళికా విభాగం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రణాళిక విభాగం ముఖ్య కార్యదర్శి పీయూష్ ఉత్తర్వులు ఇచ్చారు. తొలుత పార్టీ తరపు ఈ కార్యక్రమాన్ని వైకాంగ్రెస్ పార్టీ చేపట్టింది. అనంతరం దీన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేసారు. ఎన్నికలకు ముందు జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల అనంతరం ఈ కార్యక్రమాన్ని నిలిపివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసారు.

# కూల్చేయండి: హైకోర్టు


>> కావాలని పేర్కొంది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. భీముని పట్నం బీచ్ వద్ద అక్రమ నిర్మాణాలు కూల్చి వేయాలని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

# కేసు నమోదు

>> వరకు కడప జైల్లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా ఉన్నప్పుడు వివేకా కేసులో వైకాపా నేతలకు మద్దతుగా మాట్లాడాలని డీఎస్పీ నాగరాజు బెదిరించాడు అని అలాగే వివేకా కేసులో నవంబర్ 2023లో కడప సబ్ జైలుకు వచ్చి సిబిఐ ఎస్పి రామసింగ్ కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి బెదిరించాడని సాక్ష్యం చెప్పినందుకు గాను రూ.20 కోట్లు ఇస్తామని చెప్పినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు జైలు సూపరింటెండెంట్ పని చేసిన ప్రకాష్ సబ్ జైలులో వున్నన్ని రోజులు ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గతంలో పిర్యాదు చేసిన ఏటువంటి చర్యలు తీసుకోలేదు అని దస్తగిరి మరొక మారు ఫిబ్రవరి 3వ తేదీన ఫిర్యాదు చేయడంతో పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ కింద కేసు నమోదు చేసినట్టు తెలిసింది.

# డాన్స్ చేస్తూ కుప్పకూలి ఇంటర్ విద్యార్థిని మృతి

**కురవి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** మండలంలోని సీరోలు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో మంగళవారం రాత్రి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో సపావట్ రోజా(16) విద్యార్థిని డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలింది. విషయం తెలుసుకున్న అధ్యాపక బృందం సదరు విద్యార్థిని రోజాను మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థిని మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.



బుధవారం అమెరికానుంచి అమృతసర్ చేరుకున్న అక్రమ వలసదారుల విమానం

## అక్రమ వలసదారులతో అమృత్‌సర్ చేరిన

# అమెరికా విమానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 104 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ- 17 బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది. వీరిలో 30 మంది పంజాబ్, 33 మంది హర్యానా, 33 మంది గుజరాత్ వాసులతో పాటు మహారాష్ట్ర నుంచి ముగ్గురు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముగ్గురు, ఇద్దరు చండీగఢ్ వాసులు ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు ఢిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకారం 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. అక్రమవలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమందిని సైనిక విమానాల్లో గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు పలువురిని తరలించింది. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

# 'మహాకుంభ్'లో ప్రధాని మోడీ

>> వద్ద పుణ్యస్నానం ఆచరించారు. ఆ తర్వాత గంగానదికి హారతి ఇచ్చి పూజలునిర్వహించారు. ప్రయాగరాజ్ విమానాశ్రయంలో దిగినప్రధానిమోడీ అక్కడినుంచి అరైల్‌ఘాట్‌కువెళ్లారు. ఘాట్‌నుంచి బోటులోప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం త్రివేణి సంగంలోప్రధానిపుణ్యస్నానం ఆచరించారు. అంతకుముందు అక్కడి బోటులోప్రయాణించారు. స్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులకు పడవనుంచే అభివాదంచేస్తూ ముందుకు సాగారు. ఆయన వెంట యుపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌కూడా ఉన్నారు. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ మహాకుంభమేళా జనవరి 13న ప్రారంభం కాగా భారత్‌తోపాటు విదేశాలనుంచి భారీ సంఖ్యలో భక్తులువచ్చి త్రివేణి సంగమంలో స్నానమాచరిస్తున్నారు. ఈనెల 26వ తరకూ ఈ వేడుక జరుగుతుంది. బుధవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్‌రిజిజు కూడా పుణ్యస్నానమాచరించారు. మొత్తం ఇప్పటివరకూ 38 కోట్లమంది పుణ్యస్నానాలుచేసారని యుపి సమాచార శాఖప్రకటించింది. ఈచరిత్రాత్మక సమయంలో రాజకీయాలు చేయవద్దని చెప్పారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ మార్గదర్శకాలను పాటించాలన్నారు. మహాకుంభమేళాప్రారంభానికిముందు ప్రధానిమోడీప్రయాగరాజ్‌కువెళ్లారు. రూ.5500 కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టులు, ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలుచేసారు.

# ఎపిఎస్ ఆర్టీసీకి బోర్డు ఏర్పాటు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీకి బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 17 మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చింది. చైర్మన్ కొనకళ్ల నారాయణ సహా ఆరుగురు నామినేటెడ్ సభ్యులు, 11 మంది అధికారులతో ఆర్టీసీ బోర్డును ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆర్టీసీ ఎండీ, ఆర్థిక, రవాణా, సాధారణ పరిపాలన శాఖ, ఇతర శాఖలు, విభాగాల ఉన్నతాధికారులతో బోర్డును ఏర్పాటు చేసింది. బోర్డులో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రాతినిధ్యం వహించేలా అధికారులు ఉండనున్నారు. రెండేళ్ల పాటు ఆర్టీసీ వ్యవహారాలను పర్యవేక్షించేలా బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

## కేంద్రమంత్రి కుమారస్వామితో మంత్రి లోకేశ్ భేటీ

## విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర భారీపరిశ్రమల మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అక్కడే ఉన్న ఆయన తండ్రి, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడను కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనానికి సుమారు రూ.12వేల కోట్ల నిధులు విడుదల చేసినందుకు కుమారస్వామికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎపి ప్రజల సెంటిమెంట్‌తో పాటు వేలాదిమంది కార్మికుల ఆందోళన, మనోభావాలను అర్థం చేసుకుని పెద్దమనసుతో సహకారం అందించారని కొనియాడారు. స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయడం, ఉత్పాదకత పెంపుదలకు చర్యలు చేపట్టడం, కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకోవడంలో మీ చొరవ శ్లాఘనీయమని అన్నారు. అనకాపల్లి వద్ద ప్రైవేటురంగంలో ఏర్పాటుకానున్న ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ ఉక్కు పరిశ్రమ వల్ల ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం తరపున అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

**క్యాన్సర్ బాధితుడికి మంత్రి నారాలోకేష్ సాయం**

క్యాన్సర్ చికిత్సకు సాయం చేయాలంటూ ఓ బాధితుడి కుటుంబం పెట్టిన ట్వీట్‌కు మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పందించారు. అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. అప్పటికప్పుడు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3 లక్షలకు ఎల్వోసీ మంజూరు చేశారు. బాధితుడి కుటుంబంతో తన టీమ్ మాట్లాడి వివరాలు సేకరించిందని చెప్పారు. దీంతో క్యాన్సర్ చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం తరఫున భరించాలని నిర్ణయించామని తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా ధర్మకోటకు చెందిన గార్లపాటి బ్రహ్మయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల్లో ఆయన క్యాన్సర్ బారిన పడినట్లు తేలింది. చికిత్సకు సుమారు రూ.5 లక్షల వరకు అవుతుందని వైద్యులు తెలిపారు. బ్రహ్మయ్య కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో ఆయన కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్ ను సాయం కోరారు. ట్విట్టర్ లో వివరాలు పోస్టు చేస్తూ ఆదుకోవాలంటూ మంత్రి నారా లోకేశ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ ట్వీట్ కు స్పందించిన మంత్రి.. తన టీమ్ ఫోన్ చేస్తుందని చెప్పారు. బాధితుడి వివరాలు తెలుసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఎల్వోసీ జారీ చేశారు. కాగా, అడిగిన వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేశ్ కు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రెన్యువల్ రద్దుకు ట్రంప్ నిర్ణయం

>> అందువల్ల బైడెన్ నిర్ణయాన్ని రద్దుచేయాలని ఆ ఇద్దరు తీర్మానం ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ నిబంధనను 2025 జనవరి 13న డిపార్టుమెంట్ ఆఫ్‌హోమ్‌ల్యాండ్‌సెక్యూరిటీ ఖరారుచేసింది. ఇది వలసదారులు, శరణార్థులు, గ్రీన్‌కార్డుదారులు హెచ్‌వన్‌బి ఎల్‌వన్ వీసాదారుల భార్యలపై ప్రభావంచూపించింది. భారీ సంఖ్యలో వర్క్ వీసాలపై పనిచేస్తున్న భారతీయులు లబ్ధిపొందారు. సెనేటర్లు జాన్‌కెన్నెడీ, రిక్‌స్కాట్‌లు కాంగ్రెస్ రివ్యూయాక్ట్‌కింద గతనెల 31న బైడెన్ నిర్ణయానికి రద్దుతీర్మానంప్రతిపాదించారు. కెన్నడీ మాట్లాడుతూ గత సర్కారునిర్ణయం ప్రమాదకరమైనదన్నారు. బైడెన్ కార్యవర్గం వర్క్ పర్మిట్స్‌ను ఆటోమేటిక్‌గా 540 రోజులు పొడిగించేలా నిబంధన తీసుకొచ్చింది. ఇది ఇమ్మిగ్రేషన్‌చట్టాల అమలును దెబ్బతీస్తుంది. అమెరికా భద్రతకు సైతం ముప్పు తెస్తుందని కెన్నడీ వ్యాఖ్యలుచేసారు. బైడెన్ నిర్ణయాన్ని స్కాట్ ఖండించారు. అక్రకమ వలసదారులు ఏళ్లతరబడి అమెరికాలో ఉద్యోగాలుచేసేందుకు ఇది సహకరిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ నిబంధనలు రద్దుచేయకుండా అక్రమ వలసదారులను గుర్తించడం కష్టమని అభిప్రాయం వ్యక్తంచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 06-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
నవమి రా.10.54
కృత్తిక రా.7.28
వర్జ్యం : ఉ.8.06-9.42
దు.ఉ.10.36-11.12
2) మ.3.10-3.56
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

- **మేషం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగాలలో స్థానమార్పులు.
- **వృషభం:** భూ, గృహ లాభం పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.
- **మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వస్తులాభం ప్రయాణాలలో పరిచయాలు.
- **కర్కాటకం:** దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. సోదరుల కలయిక. కాంట్రాక్టు లభిస్తాయి.
- **సింహం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. పనులలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.
- **కన్య :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి సంఘంలో ఆదరణ పొందుతారు. బంధువుల నుండి సాయం అందిస్తారు.
- **తుల :** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. అనుకోని సమస్యలు ఎదురవుతాయి. వాటిని పరిష్కరించుకుంటారు.
- **వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ధనవ్యయం పెరుగుతుంది.
- **ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఉద్యోగాలలో బదిలీలు వుంటాయి.
- **మకరం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.
- **కుంభం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.
- **మీనం :** కుటుంబ సభ్యుల నుండి వత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. స్వల్పధనలాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

06-02Pg3exHMNWJQEP.qxd:06-02Pg3exHMNWJQEP.qxd 1/1/02 7:04 AM Page 1



# టిటిడిలో అన్యమత ఉద్యోగులపై బదలీవేటు

## చైర్మన్ తొలి హామీపై ఉత్తర్వులు జారీ

## 18 మందిని విధులకు దూరంపెట్టిన పాలకమండలి

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూయేతర ఉద్యోగుల బదిలీ,స్వచ్ఛంద పదవీవిరమణ చేయించి ఇంటికి సాగనంపుతామని టిటిడి పాలకమండలి ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారానికి ముందే చెప్పిన హామీని తాజాగా ఇప్పుడు అమలుచేయించారు. దేవుని కొలువులో ఉంటూ భక్తులు సమర్పించే కానుకలతో గోవిందుని సేవచేయాల్సిన ఉద్యోగులు ఇతర మతాల ఆచారాలు పాటిస్తూ లక్షలాదిరూపాయలు వేతనాలు తీసుకుంటుండటం విశేషం.దీనిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసిన టిటిడి పాలకమండలి రాష్ట్ర దేవాదాయశాఖ చట్టం 1060, 24-10-1989 ప్రకారం హిందుమత సాంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టిటిడిలో ఉద్యోగం పొందిన తరువాత నిబంధనలకు విరుద్ధంగా, దేవుని పవిత్రతను దెబ్బతీస్తున్న కొందరు ఉద్యోగులను గుర్తించిన టిటిడి పాలకమండలి దీనికి సంబంధించి 2024 నవంబర్ 18వతేదీ బోర్డులో తీర్మానం చేశారు. ఆ మేరకు ఇప్పుడు టిటిడిలోని పలు కీలక విభాగాల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 18మంది అన్యమత ఉద్యోగులను ఎట్టకేలకు బదిలీ చేస్తూ టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. అంతేగాక హిందూమతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే టిటిడి నిర్వహించే దేవుని ఉత్సవాల్లోనూ హాజరవుతున్న 18మంది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు వెలువడ్డాయి. వీరిలో డిప్యూటీ ఇఒ స్థాయి అధికారితోబాటు ఇద్దరు కళాశాలల ప్రిన్సిపాళ్ళు కూడా ఉండటం గమనార్హం. ఇప్పుడు బదిలీచేసిన హిందూయేతర ఉద్యోగులను టిటిడి ఆలయాల్లో జరిగే ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని ఆదేశాల్లో స్పష్టం చేశారు.టిటిడి ఆధ్వర్యంలోని టిటిడి పరిపాలన భవనంలోని వెల్ఫేర్‌విభాగంలో డిప్యూటీ ఇఒ ఎ.ఆనందరాజు, పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి.అసుంత, ఎస్వీఆయుర్వేదకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుడిక్సిట్ , ఆయుర్వేదకళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కె.వి. విజయభాస్కర్‌రెడ్డి, వేలంవిభాగంలోని జనరల్ మేనేజర్ వద్ద ఎఇఒగా ఉన్న ఎ.రాజశేఖరబాబు, పద్మావతి మహిళ డిగ్రీ, పిజి కళాశాల అధ్యాపకురాలు కె.సుజాత, గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు కె.ప్రతాప్, ఎస్వీఆర్ట్సు కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుడు కె.మనేక్స వదయాన్, కాంట్రాక్టు హాస్టల్ వర్కర్ ఎస్‌సి భీమన్న, ఉద్యోగుల శిక్షణాకేంద్రం శ్వేతలో ఆఫీసు సబార్డినేట్ విబి కోమలాదేవి, తిరుమలలోని విద్యుత్‌విభాగం డిఇ కార్యాలయంలో ఎలక్ట్రికల్ హెల్పర్ ఎం.శేఖర్, తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో స్టాప్‌నర్సుగా పనిచేస్తున్న ఎ.సౌభాగ్యం, తిరుపతిలోని సిఇ కార్యాలయంలో ఎఇ ఎంఎస్ కన్నిగ,తిరుపతి అక్కారంపల్లిలోని ఎస్వీపూర్ హోమ్‌లో ఎంఎన్‌ఒ టి.నారాయణస్వామి, సిఇ కార్యాలయంలో ఎలక్ట్రికల్ అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ జి.ఆశీర్వాదం, బర్డ్ ఆస్పత్రిలో హెడ్‌నర్సు టి.కల్యాణి, నర్సు ఎస్.రోసి, కేంద్రీయ వైద్యశాల తిరుపతిలో రేడియోగ్రాఫర్ జి.గోపి హిందూయేతర ఉద్యోగులుగా టిటిడిలో ఉండటంతో వీరిని బదిలీ చేశారు. గతంలోనూ పలువురు అధికారులు టిటిడిలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ప్రతి ఆదివారం ఉదయం ఏకంగా టిటిడి వాహనంలోనే ప్రార్థనా మందిరాలకు వెళ్ళిన సందర్భాలు అనేకం ఉన్నాయి.



విశాఖ రైల్వేస్టేషన్ ఇమేజ్ ఫోటో

## విశాఖ రైల్వే జోన్ ఎఫెక్ట్!

### - మరోసారి గుంతకల్లు రైల్వే డివిజన్ కుదింపు
### - రైల్వే కొత్త జోన్‌లు, డివిజన్‌ల ఏర్పాటుతో 332.62 కి.మీలు కోల్పోనున్న గుంతకల్లు రైల్వే డివిజన్

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త** విశాఖ పట్నం ప్రధాన కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సంబంధించి తాజాగా ప్రాజెక్టు సమగ్ర నివేదిక(డిపిఆర్)ను సమర్పించమని,రైల్వే బోర్డు యాజమాన్యం, సంస్కరణల విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్ ఓఎస్‌డిని ఆదేశించారు. కేంద్ర క్యాబినెట్ 2019ఫిబ్రవరి 28న విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను,కొత్తగా రాయగడ రైల్వే డివిజన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పట్లో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విజయవాడ,గుంటూరు,గుంతకల్లు డివిజన్‌లను కలుపుకొని దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. డివిజన్ కేంద్రాన్ని ఎత్తివేసి విశాఖను జోనల్ ప్రధాన కేంద్రం చేయడం పట్ల ప్రజల నుంచి ఆక్షేపణలు రావడంతో తాజాగా పలస-విశాఖపట్నం- దువ్వాడ, కునేరు-విజయనగరం,నౌపాడు-పర్లాకిమిడి,బొబ్బిలి-సాలూరు,సింహాచలం-దువ్వాడ-విశాఖ స్టీల్‌ప్లాంట్-జగ్గయ్య పాలెం సెక్షన్లలోని 410కి. మీలతో విశాఖ రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూ, అదనంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని విజయవాడ,గుంటూరు,గుంతకల్లు డివిజన్‌లను కలుపుకుని దక్షిణ కోస్తా రైల్వేజోన్‌ను ఏర్పాటు చేయాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. ఇందులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో రాయచూరు- వాడి108కి.మీ సెక్షన్‌తో పాటు,గుంటూరు డివిజన్‌లోని విష్ణుపురం-పగిడిపల్లి-జన్ పహాడ్-140కి.మీలను సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేయాలని నిర్ణయించారు. అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లోని కొండపల్లి- మొటుమర్రి 46కి.మీల సెక్షన్‌ను విజయవాడ డివిజన్‌లో బదిలీ చేయాలన్నారు.

# పిచ్చాటూరు ప్రాజెక్టు వద్ద వ్యూటవర్

**శ్రీకాళహస్తిఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తికి సుమారు 35 కిలో మీటర్ల దూరంలోని ఆరణియార్ మీడియం సాగునీటి ప్రాజెక్టు వద్ద తుడా నిధులు రూ.2కోట్లతో వ్యూటవర్,బోటింగ్ జెట్టి పనులను కలెక్టర్ వెంకటేశ్వరన్ ప్రజాప్రతినిధులు,ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పర్యాటకం అభివృద్ధికి ఎన్నో సదుపాయాలున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి ఇరిగేషన్ ఇఇ మదన గోపాల్‌తో కలసి ఆరణియార్ ప్రాజెక్టు వద్ద అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆరణియార్ ప్రాజెక్టు వద్ద మత్స్య శాఖ రూ.14లక్షలు ప్రధాని మత్స్య సంపదయోజన పథకంలో ఏర్పాటు చేసిన పథకంలో చేపలను ప్రాజెక్టులో వదలి పెట్టారు. అలాగే అక్వేరియం చేపల పెంపకం యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా సత్యవేడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నారాయణ వనం మండలం పాలమంగళం గ్రామం నుంచి రెండు ఎలక్కాటూరు,కాశీమిట్ట గ్రామాలకు సుమారు రూ.20లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్డుపనులకు భూమి చేసారు. అలాగే శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం పాఠశాలలో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఇక్కడ అమలు జరుగుతున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై భోజనం సరఫరా మెను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిచ్చాటూరు గ్రామం నుంచి దళిత వాడ వరకు రూ.13.5 లక్షల తో నిర్మించిన నూతన రోడ్డును ఎంఎల్ఏ, కలెక్టర్ కలసి ప్రారంభించారు.



టవర్‌వ్యూను పరిశీలిస్తున్న కలెక్టర్,వివరిస్తున్న ఇఇ

# ప్రభుత్వ విజిలెన్స్ నివేదికలపై టిటిడిలో అంతా గప్‌చుప్!

**తిరుపతి,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో నిబంధనలకు విరుద్ధంగా ఇంజనీరింగ్ పనులకు భారీ మొత్తంలో నిధుల కేటాయింపుపై అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై గత ఏడాది విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం లోతుగా దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగా టిటిడి వార్షిక బడ్జెట్ 5వేల కోట్ల రూపాయలు అంచనా అయితే అందులో గత ఏడాదిలోనే నాలుగునెలల కాలంలోనే 1,500కోట్ల రూపాయలు ఇంజనీరింగ్ విభాగంలో పనులకు గత ప్రభుత్వం నిధులు కేటాయించడం పెద్ద దుమారాన్ని రేపింది. గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి ఆదేశాలతో ఇంజనీరింగ్ పనుల్లో అక్రమాలు జరిగాయని, అవినీతిమయమైందని ఆరోపణలపై గతంలోనే 58మంది ఇంజనీరింగ్ అధికారులతో బాటు ఇద్దరు మాజీ ఛైర్మన్‌లు మాజీ ఇఒలు విశ్రాంత సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, మాజీ విశ్రాంత ఇఒ ఏవి ధర్మారెడ్డిలతో బాటు టిటిడి ఎఫ్ఎసిఎఒ బాలాజీలకు ప్రభుత్వ విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నోటీసులు కూడా జారీచేసిన విషయం విదితమే. ఈ నోటీసులపై ఇంజనీరింగ్ అధికారులు తలలుపట్టుకుని ధర్మకర్తలమండలి, ఉన్నతాధికారుల ఆదేశాలతోనే తామిలా చేయాల్సివచ్చిందని సమాధానాన్ని విజిలెన్స్ అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిసింది. ఇదే అంశంపై గత ఏడాదిలోనే నోటీసులు అందుకున్న మాజీ ఛైర్మన్‌లు ,మాజీ విశ్రాంత ఇఒలు ,ఎఫ్ఎసిఎఒలు విజిలెన్స్ అధికారులకు తగిన సమాధానం లేకపోయిందనేది కొసమెరుపు. గత ఏడాది నవంబర్‌లోనే ఈ వ్యవహారం ఎక్కడకు దారితీస్తుందనేది టిటిడిలో సంచలనంగా మారింది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌లుగా సుబ్బారెడ్డి నాలుగుసంవత్సరాలు, ఛైర్మన్‌గా ఆఖరు ఏడాదిలో భూమన కరుణాకర్‌రెడ్డి వ్యవహరించారు. వీరి పాలనలో టిటిడి ఇఒలుగా విశ్రాంత మాజీ సిఎస్ జవహర్‌రెడ్డి, ధర్మారెడ్డిలు బాధ్యతలు నిర్వర్తించారు. వీరిరువురూ టిటిడిలో సర్వంతామై చక్రం తిప్పారని, దర్శన టిక్కెట్ల నుండి చివరకు ఇంజనీరింగ్ పనులకు భారీ మొత్తంలో నిధులు కేటాయించడం, శ్రీవాణి ట్రస్ట్ పేరుతో విరాళాల రూపంలో నిధులు సేకరణ తదితర వాటిపై తిరుపతికి చెందిన బిజెపి నేత,టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, బిజెపినేత నవీన్‌కుమార్‌రెడ్డి, జనసేననేత కిరణ్‌రాయల్ ప్రభుత్వానికి ఆధారాలతో ఫిర్యాదు కూడా చేశారు. దీంతో కూటమి ప్రభుత్వం గతంలో టిటిడిలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై ప్రభుత్వ విజిలెన్స్‌ను ఆదేశించడం, దాదాపు 20మందివరకు విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు గత ఏడాది తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో సోదాలు చేశారు. ఇంజనీరింగ్ విభాగం, ఆర్జితసేవా టిక్కెట్ల కార్యాలయం, సిఇ కార్యాలయం ,రోడ్లనిర్మాణానికి సంబంధించి కార్యాలయాల్లో కంప్యూటర్లు తనిఖీ చేశారు. రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే వీటన్నిటిపై విజిలెన్స్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికల చర్యలు ఏంటనేది అంతా గప్‌చుప్‌గానే మిగిలిందని టిటిడి ఉద్యోగులు గుసగుసలు.

## కుప్పం నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి

### అధికారులతో సిఎంవో సమీక్ష

**విజయవాడ.ఫిబ్రవరి5.ప్రభాతవార్తప్రతినిధి:** కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. నియోజకవర్గాన్ని రాష్ట్రానికే తలమానికంగా తీర్చిదిద్దుతానని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు సీఎంవో సమీక్షలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా ఆ నియోజకవర్గంలో గ్రీవెన్స్ లోని ఫిర్యాదులతో పాటు భూ వివాదాలు, భూసమస్యల సత్వర పరిష్కారం కోసం చర్యలపై అధికారులతో చర్చిస్తున్నారు. అంతేకాకుండా కుప్పాన్ని అభివృద్ధి పథంలో ముందుంచాలనే సీఎం ఆదేశాల మేరకు సీఎంవో కార్యాచరణ రూపొందించింది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రైతులకు లాభసాటి వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, సాగు, తాగు నీటి ఎద్దడికి పరిష్కారం వంటి అనేకమైన సమస్యలపై అధికారులకు సీఎంవో దిశానిర్దేశం చేస్తోంది.

## వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్న డి సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు.ఆ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారికంగా ప్రకటన విడుదల చేసారు.పవన్ జ్వరంతోపాటు స్పాండిలైటిస్ ఇబ్బంది పడుతున్నారు. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్నారు. వీటి మూలంగా గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కల్యాణ్ గారు హాజరు కాలేకపోవచ్చునని డి సీఎం కార్యాలయం తెలిపింది.

# ఎఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఎపిలో ఏర్పాటు చేయండి

### - కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి లోకేష్ వినతి
### - విశాఖలో త్వరలోనే కొత్త పరిశ్రమల కార్యకలాపాలు

**విజయవాడ,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌ల ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంది నారా లోకేష్ కేంద్ర రైల్వే ఐటీ,ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి అశ్విణీ వైష్ణవ్‌ను కోరారు. కేంద్ర మంత్రిని కలవడానికి ప్రత్యేకంగా ఢిల్లీ వచ్చిన ఆయన మంగళవారం రాత్రి ఇక్కడ రైల్‌భవన్‌లో సుమారు రెండు గంటల పాటు సమావేశమయ్యారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోడానికి ఏపీ సిద్ధంగా ఉందని, ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు. విశాఖలో తాము ఏర్పాటు చేయాలనుకున్న డేటాసిటీకి సహకరించాలన్నారు. భేటీ అనంతరం లోకేష్ విలేకర్లతో మాట్లాడారు. ఏపీలో ఐటీ,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో మేం చేపట్టబోయే కార్యక్రమాలేంటి?కేంద్రం నుండి ఏం ఆశిస్తున్నామో వివరించారు. వై2కే వల్ల ఆనాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించాం. ఇప్పుడు ఏఐ రూపంలో అలాంటి అవకాశం దేశానికి, ముఖ్యంగా విశాఖకు వచ్చిందని కేంద్ర మంత్రికి చెప్పాను. ప్రత్యేక ఆర్థిక మండళ్ళు ,డేటా సిటీల ఏర్పాటుపై కేంద్ర ఆర్థికమంత్రితో మాట్లాడాలని కోరాను.ఏపీ అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని, అందుకు మీరు అన్ని సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి హామీనిచ్చారు. ఆయన సూచనలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని లోకేష్ వివరించారు. అదే మా స్వార్థం' ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులను ఏపీకి తీసుకురావడానికి కల్పించాల్సిన వాతావరణంపై కేంద్ర మంత్రితో చర్చించాం. డేటా సిటీల కోసం ఏటా ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నారు.

## సిఎం కాన్వాయ్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మృతి

### - అమీన్ బాబు మృతిపట్ల విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు కాన్వాయ్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్ బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్ బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు.

# జగన్ 2.0 తథ్యం - ఈసారి కార్యకర్తలకే ప్రాధాన్యం : మాజీ సిఎం



**విజయవాడ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరోసారి జగన్ 2.0ని చూడబోతున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం జగన్ ఎలా పని చేస్తాడో చూపిస్తానన్నారు.తొలివిడతలో ప్రజల కోసం తాపత్రయం పడ్డాను. వారికి మంచి చేసే విషయంలో కార్యకర్తలను ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేకపోయానన్నారు.బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడు చంద్రబాబు మిమ్మల్ని పెడుతున్న కష్టాలు, బాధలను చూశాను. ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి చట్టం ముందు నిలబెడతానన్నారు.అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు చేస్తామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు, దొంగకేసులు పెడతారు. జైల్లో పెట్టినా భయపడాల్సిన పనిలేదు. కార్యకర్తలకు నేను అండగా నిలుస్తా. మళ్లీ అధికారంలోకి వస్తామన్నారు.ఈ సారి గురితప్పదు.మనం . 30 ఏళ్ళ పరిపాలన చేస్తామన్నారు.చంద్రబాబు ఆయన అవినీతిని కప్పిపెట్టుకోవడానికి మనల్ని చాలా మాటలంటున్నారు.అన్ని వింటున్నాను.,చూస్తున్నాను.అన్నింటికి బదులిద్దామన్నారు.ఎవ్వరు వెంట లేనప్పుడే వైకాంగ్రెస్ పార్టీ జనంలోకి వెళ్ళింది.బయటకు వెళ్ళేవారిని ఆపలేమన్నారు.ఎవో కారణాలు చెబుతారు.వాటిని పట్టించుకోనవసం లేదు.మొన్న ఎన్నికల్లో మనకి అధికారం,సీట్లు రాకపోవచ్చును.మేజార్టీ ఓటర్లు మన వెంట ఉన్నారన్నారు. సంపద సృష్టించి పేదలకు పంచుతానని చంద్రబాబు చెప్పారు. కానీ ఈ 9 నెలల్లో సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేయలేదు. చంద్రబాబు హామీలను అమలు చేయలేరని నేను ముందే చెప్పాను. చంద్రబాబును నమ్మటం అంటే చంద్రముఖిని నిద్రలేపటమే. రాష్ట్ర బడ్జెట్, చంద్రబాబు హామీల ఖర్చుల గురించి ప్రజలకు వివరంగా చెప్పాను. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. త్వరలోనే జమిలీ ఎన్నికలు అంటున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అఖండ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ గెలుస్తుంది.

# తిరుమల సమాచారం

## 11 నుండి త్రైమాసిక మెట్లోత్సవం

### - మూడు రోజులు సామూహిక భజనలు

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 11వతేదీ మంగళవారం నుండి 13వతేదీ గురువారం వరకు మూడురోజులు త్రైమాసిక మెట్లోత్సవం జరుగుతుంది. తిరుపతిలో 11,12తేదీల్లో మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 4గంటల వరకు భజనమండళ్ళు సామూహిక భజన కార్యక్రమాలు , నామసంకీర్తన, ధార్మికసందేశాలు, మహనీయులు మానవాళికి ఉపదేశాలు తెలియజేస్తారు. సాయంత్రం సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 13న ఉదయం 8.30గంటలకు సామూహిక నామసంకీర్తన, 9.30గంటల నుండి స్వామీజీల ధార్మిక సందేశాలు ఇవ్వనున్నారు. 12న ఉదయం 4.30గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చే భజన మండళ్ళ సభ్యులతో సాంప్రదాయ భజనలు చేస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారు. గతంలో ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో వేంకటాద్రి పర్వతాన్ని కాలినడకన అధిరోహించి స్వామివారి అనుగ్రహం పొందారు. అలాంటివారి అడుగుజాడల్లో నడిచి ఆ దేవదేవుని కృపకు పాత్రులు కావాలని తలంపుతో దాస సాహిత్య ప్రాజెక్టు మెట్లోత్సవం కార్యక్రమం నిర్వహిస్తోంది.



## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభా తవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ప్రముఖులు దర్శించుకున్నారు. వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఉదయం విఐపి బ్రేక్‌లో భారత మహిళ క్రికెటర్ స్మృతి మంధాన, హిమాచల్‌ప్రదేశ్ మాజీ సిఎం జైరాంఠాగూర్ స్వామివారి ఆశీస్సులందుకున్నారు.



## అందరి సమన్వయం.. సహకారం

### - రథసప్తమిన అశేషభక్తులకు సంతృప్తికర సేవలు
### - వాహనసేవల వీక్షణంతో భక్తులు ఆనందపరవశం

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన మాఘమాసంలో సప్తమితిథిన మంగళవారం రథసప్తమిరోజున ఉదయం నుండి రాత్రి వరకు ఏడుకొండల్లో అంగరంగవైభవంగా ఏడు వాహనసేవలు ఊరేగాయి. ఈ వాహనసేవల వీక్షణకు ముందురోజు రాత్రే 2లక్షలమంది భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి చేరుకున్నా 24గంటలుపాటు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పోలీసు, విజిలెన్స్, శ్రీవారిసేవకులు, ఇతర డిప్యూటేషన్ సిబ్బంది విజయవంతంగా భక్తులకు సేవలందించడం అభినందనీయం. గత పదిరోజులు నుండి పక్కా ప్రణాళికలు....కార్యాచరణతో టిటిడి ఉద్యోగులు, తిరుపతి జిల్లా పోలీసుయంత్రాంగం, టిటిడి నిఘాభద్రత విభాగం సమన్వయంతో పనిచేయడంతో 2లక్షలమంది పైగా భక్తులకు ఏడువాహనసేవలు వీక్షణం ప్రశాంతంగా చేయించారు. సాధారణంగా ఏడుకొండలపై 70వేలమంది భక్తులు పెరిగితేనే అటు స్వామివారి దర్శనం ఇటు వసతి సదుపాయం గగనంగా మారుతుంది. టిటిడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటిది ఒక్కసారిగా 2.50లక్షలమంది భక్తులు కిటకిటలాడినా చిన్నపాటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం టిటిడి పనితీరు అభినందనీయం. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో గంటలుగంటలు నిరీక్షించి వేచివున్న ,ప్రతి భక్తునికి శ్రీవారిసేవకులు, పోలీసులు, టిటిడి నిఘాభద్రత సిబ్బంది, ఉద్యోగులు చక్కటి సేవలందించి అన్నప్రసాదాలు, తాగునీరు, టీ అందించి భక్తుల మన్ననలు అందుకున్నారు. అశేషభక్తులకు నిరంతరాయంగా సకల సదుపాయాలు కల్పించడం వెనుక టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్‌ఒ మణికంఠచందోలు ,విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర తదితరులు తమతమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ స్వయంగా పరిశీలించారు. రథసప్తమిని విజయవంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికారులు,సిబ్బంది, పోలీసు,స్కౌట్స్ గైడ్స్ ,శ్రీవారిసేవకుల సమిష్టి పనితీరును టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ప్రత్యేకంగా మీసేవలు అమూల్యం,అనిర్వచనీయమంటూ అభినందించారు.



## కొండపై అన్యమత వాహనం వివాదం

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమల కొండపై మరోసారి అన్యమతవాహనం వివాదాన్ని రేపింది. తిరుమలలో గోవిందుని నామం, గోవిందుని ఫోటోతప్ప మరెలాంటి నామం ఉచ్ఛరణ చేయకూడదని, అన్యమతస్థులు ఉండరాదని ఆదేశాలు. ఈ నేపథ్యంలో తిరుమలలో బుధవారం ఉదయం ఓ కారు ఏకంగా అన్యమతస్టిక్కర్ ఉండటం పెద్ద దుమారాన్ని రేపింది. కారుకు ఉన్న స్టిక్కర్‌తో అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది పంపేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. సాధారణంగా అలిపిరి తనిఖీల్లో నిషేధత వస్తువులు ఉన్నా, అన్యమత ప్రతిమలు, పేర్లు, రాజకీయపార్టీల గుర్తులతో ఉన్న వాహనాలను అనుమతించరు అలాంటిది బుధవారం ఓ కారును ఎలా తిరుమలకు పంపారనేది ప్రశ్నార్థకం. ఈ కారు బుధవారం ఉదయం స్వేచ్ఛగా తిరుమలలో తిరుగుతుండటంతో భక్తులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమిళనాడు భక్తులు ఈ కారులో దర్శనానికి వచ్చినట్లు కనుగొన్నారు.




## శివయ్య సేవలో హిమాచల్ ప్రదేశ్‌మాజీ సిఎం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం హిమచల్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జయరాం ఠాకూర్ కుటుంబసభ్యులతో వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన ప్రతి సారి జయరాం ఠాకూర్ వాయులింగేశ్వరుని దర్శించుకోవటం జరుగుతుంది. నిత్యశివభక్తుడుగా ఉన్నారు.వారికి దక్షిణగోపురం వద్ద ఆలయ మర్యాదలతో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్ స్వాగతం పలికారు.దేవస్థానం తరఫున ప్రోటోకాల్ మేరకు ఆలయ పిఆర్‌ఓ రవి వేదపండితులతో స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న మాజీ ముఖ్యమంత్రికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి కోలా ఆనంద్‌చే స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.



వార్త

మనిషి ఆకలితో ఉన్నప్పుడు, అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మృత్యు 'దారి' మారాలి..

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసమే అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రహదారుల నిర్మాణానికి ముఖ్యంగా గత రెండు,మూడు దశాబ్దాలుగా అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. లక్షలాది కోట్ల రూపాయలు వ్యయం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ లెక్కల ప్రకారమే దేశంలో రహదారులు అరవైనాలుగు లక్షల కిలోమీటర్లకుపైగా ఉన్నాయి. మరికొన్ని ఇంకా నిర్మాణ దశలో కొనసాగుతున్నాయి. పూర్తయిన రోడ్లలో ఒక లక్షానలభైఆరువేల నూట నలభై ఐదు కిలోమీటర్లు జాతీయ రహదారులు, ఒక లక్షాఎనభై ఆరువేల ఐదువందలకుపైగా రాష్ట్ర రహదారులుంటే 60 లక్షల కిలోమీటర్లకుపైగా ఇతర రోడ్లు ఉన్నాయి. ఇంకా రహదారులు, వంతెనల నిర్మాణం శరవేగంగాచేస్తున్నారు. ఇవన్నీ అభివృద్ధికి ఎంతో బాటవేస్తున్నాయనే మాట వాస్తవం. కానీ మరోవైపు అభివృద్ధికి సోపానాలే మృత్యుమార్గాలు అయితే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రహదారులు రక్తసిక్తం కాని రోజంటూలేదు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీలేదు. అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయనో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్‌లో గత పదేళ్లలో దాదాపు పదిహేడున్నర లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాశారు. ఇక క్షతగాత్రులైన వారి సంఖ్య లెక్కలకే అందకపోవచ్చు. నమోదైన గణాంకాలను పరిశీలిస్తే దేశంలో రోజూ పదమూడువందల అరవైకిపైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దాదాపు నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటుండగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మరణం సంభవిస్తున్నది. 2022లో లక్షాఅరవై ఎనిమిదివేల నాలుగువందల తొంభైకిపైగారోడ్డు ప్రమాదాలు సంభవించగా వాటిలో అరవైఒక్కవేలకుపైగా జాతీయ రహదారులమీదనే చోటు చేసుకున్నాయి. ఇక రాష్ట్ర రహదారులపై నలభైఒక్కవేలకుపైగా ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తే 2023లో పద్దెనిమిదివేల ఆరువందల ప్రమాదాలు జరగగా, ఎనిమిదివేల నూటముప్పైమందికిపైగా దుర్మరణం పాలయ్యారు. తెలంగాణలో 2023లో దాదాపు ఇరవైఒక్క వేల ప్రమాదాలు చోటుచేసుకోగా ఏడువేల మందికిపైగా మృతిచెందారు. ప్రమాదాల్లో గాయపడినవారు కొందరు అంగవైకల్యం పొంది కుటుంబానికే భారమై జీవనం సాగిస్తున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ఈప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడుందనే ప్రశ్నలకు జవాబులు అందరికి తెలిసినా ఆ కోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. అలాని ఏమీ చేయడంలేదనిచెప్పడంలేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన చోదకులకు జరిమానాలు వేస్తున్నారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన కట్టుదిట్టమైన చర్యల గూర్చి ఆదేశాలు జారీ చేస్తున్నారు. రోడ్డు, భద్రతా వారోత్సవాలను క్రమంతప్పకుండా ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఒకపక్క ఈ కార్యక్రమాలు జరుగుతుంటూనే మరొకపక్కప్రమాదాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ రోడ్డుప్రమాదాల కట్టడికి పటిష్టమైనచర్యలు తీసుకోవాలని ఆదేశించి స్వయంగా రంగంలోకి దిగినా ఏమీ చేయలేకపోయారు. స్వయాన ఆయన కార్యదర్శి విజయవాడలో ఒక రోడ్డుప్రమాదంలో మరణించినప్పుడు మొత్తం రాష్ట్ర ప్రభుత్వయంత్రాంగమే అక్కడికి కదలివెళ్లింది. ఎన్టీఆర్‌లో ఆవేశం కట్టలుతెంచుకున్నది. అప్పటికప్పుడు సీనియర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో కొంతలోకొంతైనా మార్పువస్తుందని అందరూ ఆశించారు. మార్పు రాకపోగా ప్రమాదాలు మరింత పెరిగిపోతున్నాయి. ఆతర్వాత వచ్చిన పాలకులు కూడా అటు దేశవ్యాప్తంగా కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ ప్రమాదాలనివారణకు ఉపన్యాసాలుఇస్తూనే ఉన్నారు. చట్టాలుచేస్తూనే ఉన్నారు. అయినా ఇవి తగ్గడం లేదు. అధిక శాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదం వల్లనే జరుగుతున్నాయని నిపుణుల అధ్యయనంలో అనేకసార్లు వెలుగుచూసింది. మరికొందరు డ్రైవర్లుమద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల కూడా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నాయి. మద్యాదాయమే మహాప్రసాదంగా అన్నట్లు పాలకులు జాతీయ రహదారులపై కూడా మద్యం విక్రయకేంద్రాలను అనుమతి ఇవ్వడం, ప్రమాదాలకు మరింత ఊతం ఇస్తున్నది. మద్యం వల్ల ఆదాయం వస్తుండవచ్చు. కానీ అందువల్ల జరుగుతున్న అనర్థాలను ప్రజా సంక్షేమం అని చెప్పుకునే పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఒక్కమాటలో చెప్పాలంటే ఆదాయం పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ, ఆసక్తి ప్రమాదాలను నివారించడంలో చూపించలేకపోతున్నారు. ఫలితంగా నిత్యం రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. చేతికి అందివస్తున్న పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల గర్భశోకం, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలు ఇలా లక్షలాది కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతం. ఇదంతా పాలకులకు తెలియందికాదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రపాలకులు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యల చేపట్టాలి. ఆదాయమే లక్ష్యంకాకుండా మానవతా దృక్పథంతో నడుం కట్టాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు.

తాను చేసిన తప్పుల పట్ల వివేకంతో కూడిన అవగాహన కలిగి ఉండటమే వివేకపు శక్తివంతమైన లక్షణం.




లారోష్ ఫోకాల్డ్

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

# ప్రజావాక్కు



## పేట్రేగిపోతున్న అవినీతి

**తెలంగాణ** రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో అవినీతి పెట్రేగిపోతుంది. ఏ కార్యాలయం వెళ్లిన లంచం ఇవ్వనిదే పని కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఒక్క జనవరి నెల లోనే ఇరవై మంది ఏ.సి.బి కి చిక్కడం సంచలనం సృష్టించింది. ప్రజలతో నేరుగాసంబంధం ఉండే రెవెన్యూ, మున్సిపల్, విద్యా,ఆర్థిక, పశుసంవర్ధక, పోలీస్, పంచాయతీరాజ్‌శాఖల్లో అవినీతి ఎక్కువగాఉన్నట్లు తెలుస్తుంది. కొంత మంది లంచావతారులు చేతికి మట్టి అంటకుండా ప్రైవేట్ వారిని నియమించుకుని లంచాలకు మరిగినారు. ప్రజల్లో అవినీతి మీద అవగాహన పెరిగిన మార్పు రావడం లేదు. సోషల్ మీడియాలో కూడా ఏ.సి.బి కి పలు ఫిర్యాదులు అందుతున్న లంచాలు తగ్గడం లేదు. అవినీతి అధికారులు ఇకనైనా మారండి. ప్రజలకు అవినీతి రహిత సేవలు అందించాలని పౌర సమాజం కోరుతుంది.

-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## దివ్యాంగులకు ప్రత్యేక స్థానం

జాతీయఅవార్డులలో దివ్యాంగులకు ప్రత్యేకస్థానం కల్పించాలి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి జాతీయ స్థాయి అవార్డులలో దివ్యాంగులకు ప్రత్యేకమైన స్థానంకల్పించాలి. వివిధరంగాలలో నైపుణ్యం కలిగిన వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా దివ్యాంగులను చైతన్య పరిచిన వాళ్లం అవుతాం. అవార్డులు ప్రకటించడంద్వారా వారిలో కూడా ఆత్మస్థైర్యం పెరిగి పోటీతత్వం ఏర్పడి అన్ని రంగాలలో వారు రాణించగలరు. గతంలోఉన్న అవార్డులను కూడా కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని వారి వాదన. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని దివ్యాంగులకు జాతీయ అవార్డులలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన స్థానం కల్పించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## వేతన జీవికి ఊరట

**ఇటీవల** ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ వేతన జీవులకు ఊరట కలిగించింది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.7లక్షలనుండి రూ.12లక్షల వరకు పెంచారు, దీంతో మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక ఉపశమనం లభించనుంది. రూ. 12 లక్షలకు మించిన పెట్టుబడులకు అవకాశం ఉంది. ఉపాధి అవకాశాలు కూడా పెరగవచ్చు.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## హత్యల్లో వినూత్న పద్ధతులు

**ఈ మధ్య** హత్యలు వినూత్న పద్ధతులను సంతరించుకుంటున్నాయి. ఒకాయన భార్యను చిత్రహింసలుపెట్టి చంపేసి ముక్కలు ముక్కలు చేసి కుక్కర్లో ఉడక పెట్టేసి, ఆ తరువాత ఆ ముక్కల్ని ఎండ పెట్టి రోట్లో వేసి మొత్తగా దంచేసి ఆ పొడిని ఓ బకెట్లో నింపి ఓ చెరువులో కలిపేసాడట. అయ్య బాబోయ్ అంత ఓపిక అంత కసిని ఏలా పెంచు కున్నాడో. పోలీసులే ఇంతవరకు ఇలాంటి కేసును చూడలేదని అమితాశ్చర్య పోయారట. ఈ హత్యలు దృశ్యం సినిమాను మించిపోయాయి. సెల్ ఫోన్లలో రకరకాల హత్యా పద్ధతులను చూసి ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. నీతి నియమాలు కడగంటి పోతున్నాయి. మానవత్వం రానురాను మృగ్యమైపోతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పనుల వేగం పెరగాలి!

**రాష్ట్ర** రాజధాని అమరావతికి 57 కిలో మీటర్ల రైలు మార్గం నిర్మాణం పూర్తి కావడానికినాలుగు సంవత్సరాలు పడుతుందని రైల్వేశాఖ ప్రకటించింది. 57కిలోమీటర్ల మార్గానికి అంతసుదీర్ఘ కాలం పట్టడం ఆశ్చర్యంగా ఉంది! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ముఖ్యమంత్రి బుల్లెట్ ట్రైన్ అంటూ ప్రకటనలు చేయడం విడ్డూరంగాఉంది! నిజానికి ఈ ప్రతిపాదిత మార్గం ఒక రైలు మార్గం నుంచి మరో మార్గానికి అనుసంధానించడమే, అదీ పూర్తిగా మైదాన ప్రాంతం! ఒక్క కృష్ణానదిపై రైల్వే బ్రిడ్జి తప్పితే మిగిలిన పనులు ఒకటి, రెండు సంవత్సరాల్లో పూర్తి చేయవచ్చు! రైల్వేబ్రిడ్జి కూడా ఇప్పుడు మొదలుపెడితే రెండు సంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు? భూసేకరణ ఇప్పటికే ప్రారంభం అయింది. నిర్మాణ పనులను విభజించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కాలయాపన చేయడం తగ్గించి పనుల్లోవేగం పెంచితే రెండుసంవత్సరాల్లో పూర్తిచేయవచ్చు. ప్రజాప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వం రైల్వేశాఖపై పనులవేగానికి ఒత్తిడి పెంచాలి !

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## వాట్సాప్ పాలన తేవాలి

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దేశంలో మొదటిసారి వాట్సాప్ పాలన తీసుకొచ్చారు. అందుకు అవసరమైన అన్ని రంగాలతో కూటమి ప్రభుత్వం కలగలసి ఆ సేవలను అందిస్తోంది. ఇదిముమ్మాటికీ హర్షణీయం. ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఈరకమైన సేవలద్వారా ప్రజలవిలువైన సమయం,ధనం ఆదా అవుతుంది. కావునా తెలంగాణాలో వాట్సాప్ పాలన తేవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆసియా దేశాలు డబ్ల్యుహెచ్‌ఓను నిలపాలి!

**ఖర్చులు తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా హెడ్ క్వార్టర్స్ లో ఉన్న అనవసరపు ఉద్యోగస్థులను ఇతర దేశాలలో పనిలే కుండా ఉన్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ బ్రాంచిలను తీసివేసే కార్యక్రమం కూడా చేయకతప్పదు. నాలుగు సంవత్సరాల తర్వాత ట్రంప్ శకం అంతరిస్తుంది. మళ్లీ ఎప్పటి మాదిరే రాబోయే అధ్యక్షుడి సానుకూల నిర్ణయంతో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్థితిగతుల దశ తిరిగి పూర్వస్థాయికి వచ్చే అవకాశాన్ని కూడా కాదనలేం. ప్రపంచ ఆరోగ్య స్థితిగతులు, సహకారం ఏ ఒక్క దేశం మీదనో ఆధారపడకూడదు. ఆసియా, ఆఫ్రికా దేశాలు ముందుచూపుతో పరిస్థితులను చక్కదిద్ది ఈ వ్యవస్థను నిలుపుకోక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న తెలుగు సామెతను అమెరికా లాంటి భాగ్య దేశాలు అపహాస్యం చేస్తున్నాయా ఆరోగ్యాన్ని అన్న సందేహం యు.ఎస్.ఏ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుహెచ్‌ఓ) వ్యవస్థనుంచి తప్పుకోటాన్ని చూస్తే అనిపిస్తుంది. ట్రంప్ అధ్యక్షుడు అయిన తర్వాత ఎన్నో దురుసు నిర్ణయాలు తీసుకున్నారు. అందులో డబ్ల్యుహెచ్‌ఓ నుంచి అమెరికా తప్పుకుంటున్నదని ప్రకటించడం ప్రముఖమైన నిర్ణయంగా చెప్పుకోవచ్చు! అంతకు పూర్వం కూడా ఆయన మొదటి టర్మ్‌లో కోవిడ్ సమయంలో అలాంటి నిర్ణయమే తీసుకోవటం చాలామంది మర్చిపోలేదు. కారణాలు ఏమి చెప్పినా ధనం దేశానికి అయినా వ్యక్తికయినా అహం వీసమెత్తయినా కలిగేట్లు చేస్తుంది. ఇప్పుడున్న పరిస్థితులలో అమెరికా దేశంలోని భాగ్యం తరిగిపోతున్నదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అందుకోసమే ట్రంప్ రాగానే ఆ పరిస్థితినుంచి దేశాన్ని రక్షించుకోటానికి ఎగ్జిక్యూటివ్ నిర్ణయాల పేరిటసమూలంగా కొన్ని వ్యవస్థలను కదిలించే ప్రయత్నం చేశారు. వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్‌లోకి అమెరికా ట్రంప్‌పదవినుంచి దిగిపోయి బైడెన్‌రాగానే మళ్లీచేరటం అప్పట్లో ప్రపంచ ఆరోగ్యసంస్థలకు శుభసూచకంగా భావించారు. కానీ ట్రంప్ పదవిలోకి రాగానే తన ప్రతాపం ప్రపంచానికి మరొక్కసారి చూపించారు. అసలు కారణం అమెరికా ఆర్థిక పరిస్థితి అని కొందరు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మూ లాల్లోకి వెళ్తే ఈ సంస్థ ఆర్థిక స్థితిగతులు గురించి చెప్పుకోక తప్పదు. రెండు విధాలుగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నడప టానికి డబ్బు సమకూర్చటం జరుగుతున్నది. మొదటిది నిర్ణీత విరాళాలు దీనినే ఎసెస్డ్ కంట్రిబ్యూషన్ అని కూడా అంటారు. ప్రతి సభ్య దేశం యేడాదికొకసారి మెంబర్‌షిప్ ఫీజ్ ఈ ఆర్గనైజేషన్‌కు చెల్లించాలి. ఈ మధ్యకాలంలో అమెరికాను ఇబ్బందిపెట్టున్నా సమస్య ఇదే. ఇతర దేశాలతో పోల్చుకుంటే అమెరికా ఇచ్చే డబ్బు (ఫీజ్ రూపంలో) చాలా ఎక్కువ అని ఆ దేశం భావిస్తున్నది. ప్రస్తుతం ఉన్న ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ఇంత పెద్ద మొత్తంలోవరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు ఎసెస్డ్ కంట్రిబ్యూషన్ ఇవ్వడం కుదరదు అన్నట్లుగా ట్రంప్ భావిస్తున్నారు. దీనినే ముఖ్యకారణంగా ట్రంప్ విత్ డ్రాయల్ సమయంలో ప్రకటించారు కూడా. అయితే దేశాలు యేడాదికొకసారి కచ్చితంగా ఫీజ్ రూపంలో వచ్చే డబ్బు వల్ల ఉద్యోగస్థుల జీతాలు సంస్థను నడపడానికి అవసరమైన ఖర్చులను భరించే వీలు కుదురుతుంది. మరొక విధానం వల్ల కూడా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు డబ్బు సమకూరుతుంది. అది వలంటరీ కంట్రిబ్యూషన్ వల్ల! మొదటి విధానాన్ని ఎ.సి అని (ఎసెస్డ్ కంట్రిబ్యూషన్) రెండవ దానికి వి.సి అని (వాలంటరీ కంట్రిబ్యూషన్) షార్ట్‌ఫామ్‌లో, డబ్బు పొందే విధానాన్ని వర్ణించటం జరుగుతుంది. ఆర్థికంగా పెద్దస్థాయిలో ఉన్న డోనర్స్, మెంబర్స్‌గా ఉన్న దేశాలు కూడా ఇష్టపూర్వకంగా, పనితీరును మరింత మెరుగుపర్చడానికి సమకూర్చే ఫండ్స్‌ను వి.సిగా పిలుస్తారు. అయితే ఈ డబ్బు నిర్ణీత కార్యక్రమాలకోసం టైంతో నిమిత్తం లేకుండా అప్పుడప్పుడూ మనకూరే డబ్బు అవటంవల్ల విధాయకంగా వస్తుందని అనుకోవటంకుదరదు. ఉదాహరణకు పోలియో నివారణ నిమిత్తం, వ్యాధిగ్రస్తుల రక్షణకోసం, ప్రాథమిక ఆరోగ్యభద్రత కోసం విరాళాలరూపంలో దేశాలు, డోనర్లు సమకూర్చే డబ్బుకావడం వల్ల విధాయకంగా జరిగే హెల్త్ కార్యక్రమాలను డబ్ల్యుహెచ్‌ఓ దీని మీద ఆధారపడి ఆర్థిక వనరుల వెసులు బాటును పరిగణనలోకి తీసుకోదు. అయితే అమెరికా ఈ వ్యవస్థ నుంచి తొలగిపోయే నిర్ణయం తీసుకోవటంతో వి.సి విధానం కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. చాలా మంది అమెరికాకు సంబంధించిన డోనర్ల సహాయం తరిగిపోవచ్చు. అసలు రాకుండానుపోవచ్చు. ఉదాహరణకు ఎప్పుడూ ఉండే యుయస్ ఎయిడ్ కూడా డోలాయమాన పరిస్థితిలో సహాయం సమకూర్చలేకపోవచ్చు. యు.యస్.ఏ విత్ డ్రాయల్ వల్ల ఆర్థికంగా వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్‌కు సంకట పరిస్థితులు ఏర్పడే ప్రమాదం హెచ్చుగాఉంది. ఇలాంటి పరిస్థితులలో ఆసియా దేశాలు యూరప్‌దేశాలు ముఖ్యంగాఇండియా, బ్రెజిల్, దక్షిణ ఆఫ్రికా, థాయ్‌లాండ్, ఈజిప్ట్ లాంటి దేశాలు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కు అక్కరకు రావాలి. పూర్తి సహకారం అందివ్వాలి. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ కూడా ముందుకు వచ్చి దేశాలకు మార్గదర్శకంగా ఆర్థిక వనరులు సమకూర్చే విధంగా ఉండకతప్పదు. ఆసియా, ఆఫ్రికా దేశాలలో ఆరోగ్యసమస్యలు హెచ్చుస్థాయిలో ఉన్నాయి. ఇప్పటి వరకూ డబ్ల్యుహెచ్‌ఓ ఇలాంటి సమస్యలను తొలగించే విధానంతో పనిచేయడం వల్ల ఈ దేశాలు డబ్బుతక్కువగా సమకూరుస్తున్నప్పటికీ కావల్సిన సహాయ సహకారాలు లభించడం జరుగుతున్నది. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఆరోగ్యపరంగా ఎదుర్కోవాల్సిన ఇబ్బందులతోపాటు అందుతున్న సహాయం కుంటుపడే ప్రమాదం కూడా ఉంది. ఖర్చులు తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న అనవసరపు ఉద్యోగస్థులను ఇతర దేశాలలో పనిలేకుండా ఉన్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ బ్రాంచిలను తీసివేసే కార్యక్రమం కూడా చేయకతప్పదు. నాలుగు సంవత్సరాల తర్వాత ట్రంప్ శకం అంతరిస్తుంది. మళ్లీ ఎప్పటి మాదిరే రాబోయే అధ్యక్షుడి సానుకూల నిర్ణయంతో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్థితిగతుల దశ తిరిగి పూర్వస్థాయికి వచ్చే అవకాశాన్ని కూడా కాదనలేం. ప్రపంచ ఆరోగ్య స్థితిగతులు, సహకారం ఏ ఒక్క దేశం మీదనో ఆధారపడకూడదు. ఆసియా, ఆఫ్రికా దేశాలు ముందు చూపుతో పరిస్థితులను చక్కదిద్ది ఈ వ్యవస్థను నిలుపుకోక తప్పదు. ●



# మరణశిక్ష ఎంతవరకు సబబు!

కిరణ్ ఫిషర్

ప్రాచీన కాలం నుండి రాచరిక వ్యవస్థ వరకు, మధ్య యుగం నుండి నేటి ఆధునిక కాలం వరకు రాజ్యంలో న్యాయ వ్యవస్థలో వివిధ రకాలుగా ఆ రోజుల్లో నేరస్తులను ఆయా కాలాలకు అనుగుణంగా తీర్పులు ఇచ్చి శిక్షలు విధించే న్యాయపాలన నడుస్తోంది. నేటి ఆధునిక కాలంలోకూడా మరణ శిక్ష భారత దేశంలో అవసరమేనా అనే విషయంపై చర్చ కొనసాగుతున్నదే. దేశ న్యాయ వ్యవస్థలో తప్పు చేస్తే దండించడానికి ప్రభుత్వమే చట్టాలకు రూపకల్పన చేసింది. భారత దేశంలో బ్రిటిష్ వాళ్లు పాలిస్తున్న రోజుల్లో వారు కొన్ని క్రిమినల్ చట్టాలు చేశారు. అందులో ఇండియన్ పీనల్ కోడ్ 1860 ( భారతీయ న్యాయ సంహిత 2023) ప్రకారం ఎవరైనా తప్పు చేస్తే కేసులు నమోదు చేసి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం 1973 (భారతీయ నాగరిక్ సురక్ష్ సంహిత 2023) ఆయా తప్పులకు శిక్షలు విధిస్తుంటారు. అయితే ఇందులో కూడా కొన్ని కేసులకు మాత్రమే మరణ శిక్ష విధించే అవకాశం ఉంటుంది. అందులో చూస్తే సెక్షన్స్, 120బి,121, 132, 194, 302, 303, 305, 354ఎ, 376ఎ, అలాగే 31ఏ నార్కోటిక్స్ డ్రగ్స్ వంటి చట్టాల్లో కూడా శిక్షలు విధించే అవకాశం ఉంది. వాస్తవానికి మరణ శిక్ష అనేది కేవలం కొన్ని నేరాలకు మాత్రమే ఉంది. మరణ శిక్ష విధింపు వల్ల నిందితునిల్లో పరివర్తన కలిగి కొన్ని నేరాలు తగ్గుతాయనే న్యాయ వ్యవస్థ, ప్రజలు నమ్ముతారు. అయితే గతంలో మనం చూశాం ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో వాళ్లకు శిక్ష ఖరారు చేసిన వెంటనే మరో పక్క తెలంగాణలో దిశ అనే రేప్ కేసు నమోదై అతి కిరాతకంగా చంపారు. వాళ్లను పోలీసులు ఎన్కౌంటర్‌లో చంపే విషయం మనకు తెలిసిందే. అయితే ఇటీవల కాలంలో కూడా బెంగాల్‌లో మెడికల్ విద్యార్థి పైన కూడా రేప్ చేసి మరీ చంపిన ఘటన మనం చూసాం, ఇలా చెప్పుకుంటూ పోతే దేశవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అయితే మరణ శిక్ష విధించిన మాత్రాన నేరస్తుల్లో ఎంతవరకు పరివర్తన కలుగుతుందో చెప్పలేం. అలాంటి తీవ్రమైన కేసులో మరణ శిక్ష కంటే యావజ్జీవ కారాగార శిక్ష విధించే విధానం చేయాలి. దేశంలో ఎంతోమంది న్యాయ నిపుణులు, మేధావులుసైతం మరణ శిక్షను విభేదించారు. గతంలోచూస్తే 262వ లా కమిషను రిపోర్ట్ 2015లో కూడా స్పష్టంగా చెప్పింది. మరణ శిక్ష కేవలం టెర్రరిజం వంటి కేసులలో మాత్రమే విధించాలని సూచించింది. అదేవిధంగా ప్రభుత్వాలు కూడా కొన్ని సంస్కరణలు చేయాలి అని తెలిపింది. అందులో పోలీస్ సంస్కరణలు, సాక్షులను రక్షించే చర్యలు, బాధితులకు నష్ట పరిహారం వంటివి తేవాలని సూచించింది. అయితే సుప్రీం కోర్టు కూడా అతికొద్ది కేసులకు మాత్రమే శిక్షను ఖరారు చేయాలని చెప్పింది. అయితే కమిషను సైతం మరణశిక్ష రద్దుపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి అని గతంలో తెలిపింది. ఇది జీవించే హక్కుకు విరుద్ధం అని తెలిపింది. ప్రపంచ దేశాలలో చూస్తే 1960 దశకంలో"ఇంటర్నేషనల్ కోవెనేంట్ సివిల్ పొలిటికల్ రైట్స్" వంటి సంస్థ మరణ శిక్ష రద్దు గురించి గ్లోబల్ లెవెల్‌లో ప్రయత్నాలు చేస్తూనే ఉంది. యునైటెడ్ జనరల్ అసెంబ్లీ ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల రక్షణ కొరకు 2007 నుండి 2018 వరకు రిజల్యూషన్ తీసుకుంటూనే ఉంది. అయితే 2007లో యూఎన్‌లోకూడా భారత్ మిగతా కొన్ని దేశాలు ఇంకా రద్దు చేయలేదు. ఇందులో అమెరికా కూడా ఉంది. అంటే దాదాపు ప్రపంచవ్యాప్తంగా చూస్తే 70 శాతం మేర మరణ శిక్షను రద్దుచేసింది. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2020 ప్రకారం 108దేశాలు మరణ శిక్షను రద్దు చేసినట్లు వెల్లడించింది. గత పదేళ్లుగా 28 దేశాలు వాస్తవానికి రద్దు చేశాయి. కానీ ఇంకా అవిఅమలుకు నోచుకోలేదు. ఇంకా 55 దేశాలు తేలికపాటి కేసులకు సైతం మరణ శిక్ష విధిస్తోంది. అయితే మరణ శిక్ష విధిస్తున్న దేశాలలో ఇండియా, చైనా, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఇండోనేషియా, సౌదీఅరేబియా, సౌత్ కొరియా, ఇరాన్, జపాన్, శ్రీలంక, తైవాన్, అమెరికా, ఇథియోపియా, నైజీరియా, వంటి దేశాలున్నాయి. నిజానికి మరణ శిక్ష అంతిమ శిక్షకాదు, అయితే నేరంచేసిన వ్యక్తులకు జీవితాంతం కఠిన కారాగారశిక్ష విధించి ఎలాంటి "పెరోల్" అవకాశం లేకుండాచేయాలి. అతడు సహజ మరణంపొందే వరకు అక్కడే ఉంచాలి. అయితే అదేవిధంగా నేరస్థులను మార్చే ప్రయత్నంచేయాలి. నేరస్తులను వారివారి వృత్తులరీత్యా వాడుకొని వాళ్ల సత్ప్రవర్తకులుగా మారే అవకాశాలు కల్పించాలి. శిక్షను పొడిగిస్తూ ఉండాలి. కొన్నిఏళ్ల నుండి వస్తున్న మరణశిక్షకు బదులు యావజ్జీవ శిక్షను చేర్చాలి. టెర్రరిజం వంటి కేసుల్లో మరణశిక్షను విధించే విధంగా చేయాలి. కొన్ని కేసుల్లో మాత్రమే మరణ శిక్షను విధించాలి. మిగతా వాటికి వేరే ప్రత్యామ్నాయం వెతకాలి. దీనిపై ప్రభుత్వం, మేధావులు, న్యాయనిపుణులు, ప్రజలందరూ చర్చించాలి. మరణ శిక్షకు బదులు యావజ్జీవ కారాగారశిక్షను విధించడమే మేలు. ●

# ఆదివాసీ సంపద దోపిడి ఆగేదెప్పుడు?

పి.అప్పలనర్స

జమ్ముకాశ్మీర్ 370 ఆర్టికల్‌ను ఎలా తొలగించారో అలానే 18 రాష్ట్రాల్లో వున్న 5,6వ షెడ్యూల్డ్‌లను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం వ్యూహాన్ని ఖరారు చేసింది. అభివృద్ధి పేరిట షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వున్న ప్రత్యేక రాజ్యాంగ హక్కులను, చట్టాలను బలహీనపర్చే చర్యలకు ఉపక్రమించింది. ఆధునిక సమర్థవంతమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, విదేశీ మూలధనం కోసం కొత్త రంగాలను ప్రారంభివడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వరల్డ్ బ్యాంక్ నిర్వహించిన డూయింగ్‌లో పేర్కొన్నది. 2022 నాటికి తయారీ రంగంలో 25 శాతానికి జీడిపి చేరుకుంటుందని అంచనా వేసినప్పటికీ 2023-2024లో 15.9 మించి పెరగకపోవడంతో ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను వేగవంతంగా అమలు చేస్తూ దేశ సహజ సంపదను కార్పొరేట్లకు అప్పణంగా అప్పగించింది. పరిశ్రమలు ప్రైవేట్‌పరం చేయడం, ఎన్ఐ పేరుతో భూములు అప్పగించడం, ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో ఔషధ పరిశ్రమలకు సముద్రపరివాహక ప్రాంతాలను అప్పగించారు. ఇక మిగిలింది అటవీ ప్రాంతాలే. భారతదేశంలో 15 శాతం భూభాగంలో 5 శాతం మంది అదివాసీ ప్రజలు 8, 6వ షెడ్యూల్డ్ ఏరియాలల్లో 705 తెగల వారు నివసిస్తున్నారు. గణనీయమైన ఎస్టీ జనాభా కలిగిన ఒరిస్సా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలల్లో 70 శాతం బొగ్గు, 50 శాతం ఇనుము, 60 శాతం బాక్సైట్, 100శాతం గ్రానైట్ మొదలగు ఇతర ఖనిజాలున్నాయి. సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ కేంద్రం లెక్కల ప్రకారం ఖనిజాలను ఎక్కువ ఉత్పత్తి చేసే జిల్లాలలో సగం గిరిజన జిల్లాలే. ఈజ్ ఆఫ్ డూయిండ్ బిజినెస్‌కు ఆదివాసీల హక్కులు, చట్టాలు అడ్డంగా వున్నందున వాటిని బలహీనపర్చాలనే ఆలోచనతో కేంద్ర సర్కార్ సిద్ధమైంది. వీటికోసం కొన్ని రాష్ట్రాలను ప్రత్యేకంగా కేంద్రీకరించి జమ్ముకాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు, మణిపూర్లో కుకీలు, మైతీలు మధ్య చిచ్చు, తెలుగు రాష్ట్రాల్లో జి.ఓ నెం.3ని (నూరుశాతం ఉద్యోగ రిజర్వేషన్) ను సుప్రీంకోర్టు ద్వారా రద్దు చేయించడం, ఆదివాస్ తెగల మధ్య మతచిచ్చు, తెగల అస్తిత్వాన్ని, సంస్కృతిని దెబ్బతీసే సనాతన ధర్మం ప్రచారం, బలహీనవర్గాల ఆత్మాభిమానాన్ని, మనోభావాలను దెబ్బతీయడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను తీవ్రంగా అవమానించడం మొదలగు ప్రయత్నాలన్నీ కార్పొరేట్లకు అడవిని సులభంగా అప్పజెప్పేందుకే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అడుగుల్లో మడుగులొత్తుతూ ఈజ్ ఆఫ్ డూయిండ్ బిజినెస్‌ను వేగవంతంగా అమలుచేసి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబులు 2047 విజన్‌ను ప్రకటించారు. దీనికోసం ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగు వాళ్లు పి 4 (పబ్లిక్ (ప్రైవేట్ ప్రజలు పార్టిస్పేషన్) విధానంలో భాగస్వాములను కావాలని చంద్రబాబుగారు పిలుపు ఇవ్వడంతో జనవరి27న విశాఖపట్నంలో ప్రపంచ ప్రాంతీయ పెట్టుబడుల సదస్సును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి ఏజెన్సీప్రాంతంలోటూరిజం అభివృద్ధి, పర్యాటకులకు మౌలిక సదుపాయాలు కల్పించుటకు 1/70 చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం శోచనీయమైనది. రాజ్యాంగ విరుద్ధమైనది. స్పీకర్‌వ్యాఖ్యలపై నేటికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో ఆదివాసీలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చిత్తశుద్ధి వుంటే ఐటిడిఏ ద్వారా చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసిఉపాధి, నూరుశాతం రిజర్వే షన్ను పునరుద్ధరించి ఉద్యోగవకాశాలు కల్పించాలి. 200 సంవత్సరాలకు పైబడి ఆదివాసీల భూరక్షణ, ఆదివాసీ స్వయంపాలిత కోసం రక్తంచిందించిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగంలోని 10వ భాగంలో పేర్కొన్న షెడ్యూల్డ్ ఆదివాసీప్రాంతాలను ఆర్టికల్ 244, 244 (ఎ) ప్రకారం 5,6వ షెడ్యూల్డ్ 1950 రాజ్యాంగంలో నిర్మాణమైంది. 5వ షెడ్యూల్డ్ పేరా 1లో చాలా స్పష్టంగా షెడ్యూల్డ్ ఏరియాలో ఉద్యోగాలు, అభివృద్ధి, రాజ్యాధికారం మొదలగు అంశాలపై ఆదివాసీలకు స్వతంత్రాలు దాఖలైంది. అమలు కాని తెలుగు రాష్ట్రాల్లో శ్రీకాకుళం ఆదివాసీ రైతాంగపోరాట ఫలితంగా ఆంధ్రప్రదేశ్ భూబదలాయింపు నిషేధిత, నియంత్రణ 1970 చట్టం అమలులోకి వచ్చింది, క్లాజ్ 3 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనేతరులకు స్థిర నివాసం, స్థిరా స్తులు కలిగివుండటం రాజ్యాంగ విరుద్ధం. అయినప్పటికీ వారికే ఉద్యోగాలు కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం రాజ్యాంగ ధిక్కరణ కాదా? 5వ షెడ్యూల్డ్ ప్రాంతం ఆర్టికల్ 244 క్లాజ్ 1, క్లాజ్ 2 ప్రకారం స్వయం పాలన అమలులో వున్న ప్రాంతాల్లో బయట వాళ్లకు పాలించే అధికారంవుందని న్యాయ స్థానాలు, పాలకులు ఎలా అంటారు.? 1996 సమత వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తీర్పు ద్వారా షెడ్యూల్డ్ ఏరియాలో రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ తవ్వకాలకు అను మతి లేదని సుప్రీంకోర్టు పేర్కొన్నది. "ఆదివాసీలదే ఈ దేశం' అనే ప్రస్తావనతో కైలాస్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో జస్టిస్ మార్కండేయ ఖట్జూ, జ్ఞానసుధా మిశ్రాల తీర్పు కానీ, సర్వాధికారాలు పెసా గ్రామ సభలదే అన్నా ఒరిస్సా తీర్పు వంటివి అనేకం వునప్పటికీ వాటిని పరిగణించకుండా టూరిజం అభివృద్ధి పేరుతో ప్రైవేట్ కంపెనీలకు భూమి అప్పగించడమే అవుతుంది తప్ప ఇది ఆదివాసీ అభివృద్ధి ఎలా అవుతుంది. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో వలసలు వచ్చిన గిరిజనేతరుల సమాజాన్ని పావుగావాడి ఆదివాసీ ప్రాంతాల ధ్వంస రచనకు వ్యూహంగా కనిపిస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో లాడ్జిలు,రిసార్ట్లు, భవనాలు, హోటల్స్, భూములన్నింటిలోనూ అమాయక ఆదివాసీలను, రాజకీయ నిరుద్యోగులను బినామీలుగా మార్చి ఏజెన్సీప్రాంతంలో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తుంది. ఎస్‌డిసి వ్యవస్థను నిర్వీర్యం చేయడం,టూరిజం, పోలవరం, ఆయుధ కర్మాగారం, జాతీయ పారజాతీయ రహదారురులు, హైడ్రోపవర్‌ప్రాజెక్టు పేరుతో 1/70 చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘిస్తుంది. నాగిరెడ్డి వన్మెన్ కమీషన్ ఉత్తర్వులు ప్రకారం ఏజెన్సీ పంచాయితీల ఇవ్వవలసిన25శాతం నిధులు కూడా టూరిజంశాఖ చెల్లించడంలేదు, చట్టాలను అమలు చేయవలసిన అధికారులే రిసార్టు, లాడ్జిలు నిర్మిస్తున్నారు. గిరిజన హక్కులు, చట్టాలు రక్షణకై గిరి జన సంఘం అగ్రభాగన వుంది. సరళీకరణ ఆర్థిక విధానా లు అమలైనప్పటి నుంచి అటవీ సంపదపై కార్పొరేట్ల కన్నుపడింది. బాక్సైట్ తవ్వకాల కోసం 1/70 చట్టాన్ని సవరించాలని గిరిజన సలహా మండలి (టిఏసీ)లో 2002 సంవత్సరంలో తీర్మానం పెట్టగా నాటి సిపిఎం పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే మాత్రమే తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించగా ప్రభుత్వం వెనుకడుగేసింది. 1/70 చట్టం న్యాయ సమీక్షకు అతీతంగా భారత రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పొందుపర్చబడింది. అయినప్పటికీ చట్టాన్ని సవరించాలని నేటిఅసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం వెనకాల అనకాపల్లి జిల్లా కాల్సైట్ మైనింగ్ వుంది. ఇదివరకుపాలకవర్గాలు బినామీ పేర్లతో దోచుకుంటున్నారు. నేడు టూరిజం అభివృద్ధి పేరుతో 1/70చట్టాన్ని సవరించాలనే కుట్రవెనుకాల ఆదివాసీ సంపదను కొల్లగొట్టడమే. కుట్రలను ఛేదించడానికి హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు,దళిత వర్గాల ప్రజానీకం ఆదివాసీ పక్షాననిలవాలి. ఆదివాసీ మేధావులు ఐక్యఉద్యమాన్ని ప్రోత్సహించాలి. పోరాటమే ఆదివాసీలకు రక్షణ కవచం. ●



6-2Pg5exHV.qxd:6-2Pg5exHV.qxd 1/1/02 6:48 AM Page 1



# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హామాస్ ఎంట్రీ!

## అప్రమత్తం అయిన భారత్ నిఘా సంస్థలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఇజ్రాయెల్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్న పాలస్థానీ మిలిటెంట్ సంస్థ హమాస్ ఇపుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రవేశిస్తోందన్న ప్రచారంపెరిగింది. దీనితో భారత నిఘావర్గాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పిఒకేలో ఆల్ అక్సా ఫ్లడ్స్ పేరిట ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో హమాస్‌కు చెందిన సీనియర్‌నేత ప్రసంగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటుచేసారు. ఉగ్ర సంస్థలు లష్కరే తాయిబా,జైషేమహ్మద్, సీనియర్ నాయకులు ఈ సభలో పాల్గొంటారని ప్రచారంచేసారు. హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దొమి ప్రసంగిస్తారని కరపత్రాలు ఇతర మార్గాల్లో ప్రచారం చేస్తున్నారు. ఆతడు కాశ్మీర్‌లోపోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడవచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు చెపుతున్నాయి. జీహాదీసంస్థలు తమ వాదనకు బలం చేకూరేలా వాదనలు సృష్టించేందుకు దీన్ని వాడుకోవచ్చున్న అంచనాలున్నాయి. మసూద్ అజర్‌సోదరుడు తల్హాసైఫ్, అస్గర్‌ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు ఈ సభకు వస్తున్నట్లుప్రచారంచేస్తున్నారు. ఆ సమయంలో భారత హోంమంత్రి అమిత్‌షా జమ్ముకాశ్మీర్‌పై ఉన్నతస్థాయి సమావేశంనిర్వహించారు. అక్కడి భద్రతా పరిస్థితులు కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌నున బలోపేతంచేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం వంటిఅంశాలపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు.

కాశ్మీర్‌లో వాహన తనిఖీలనుకూడా తీవ్రతరం చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులో హమాస్‌నేతలతో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. ఖతార్ రాజధాని దోహా వేదికగా ఈ భేటీ జరిగింది. 2018లో సైఫుల్లాను అమెరికా ఉగ్రజాబితాలోచేర్చింది. లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్‌సయీద్‌కు ఆతడు అత్యంత సన్నిహితుడని కూడా అమెరికా ప్రకటించింది.



# గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటాం

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** ఇజ్రాయెల్ దాడులతో అతలాకుతలం అయిన గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో భేటీ అనంతరం ఆయన ఈ ప్రకటన జారీచేసారు. ఇజ్రాయెల్ గాజా యుద్ధం నేపథ్యంలో తాజా పరిస్థితిపై నెతన్యాహుతో ట్రంప్ చర్చలుజరిపారు. గాజాను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తాం. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధిచేస్తే అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించవచ్చు. ఇళ్లు నిర్మించవచ్చని ట్రంప్ అన్నారు. ట్రంప్‌ప్రకటన చరిత్రను మారుస్తుందని నెతన్యాహూ అన్నారు. గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్‌దేశాలు ఆశ్రయం కల్పించాలని ట్రంప్‌ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఈప్రతిపాదనను ఆదేశాలు ఖండించాయి. అలాచేస్తే తమ ప్రాంత అస్థిత్వం, స్థిరత్వం దెబ్బతింటుందని ఈజిప్టు, జోర్డాన్, సౌదీ అరేబియా, యుఎఇ, ఖతార్, పాలస్తీనా అతారిటీ,అరబ్‌లీగ్‌లు సంయుక్తప్రకటన చేసాయి. ఈ క్రమంలోనే గాజాను స్వాధీనం చేసుకుని అభివృద్ధిచేస్తామని ట్రంప్‌ప్రకటించారు. అయితే ట్రంప్‌ప్రకటనపై హమాస్ తీవ్రంగా ఖండించింది.

ఆయన గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మిలిటెంట్ సంస్థకు చెందిన ఒక సీనియర్ అధికారి అన్నారు. ఈ ప్రాంతంలో గందరగోళం ఉద్రిక్తతలు సృష్టించడానికే ట్రంప్ ఈప్రకటనచేసారు. మా ప్రజలు ఎంతమాత్రం ఆమోదించరని వారి భూమినుంచి వారిని తరలించడమే కాకుండా ఈ దురాక్రమణను అడ్డుకోవాల్సి ఉందని హమాస్ నేత సమీ అబు జుహ్రీప్రకటించారు.



# బావిలో పడిన భర్తను ప్రాణాలకు తెగించి కాపాడిన భార్య..

## కేరళలో చోటు చేసుకున్న ఘటన!

**తిరువనంతపురం, ఫిబ్రవరి 5:** భర్త తన కళ్ల ముందే ప్రమాదానికి గురైతే ఆ భార్య కన్నీళ్లు పెట్టుకుంటూ కూర్చోలేదు. ప్రాణాలకు తెగించి ఆ భర్తను కాపాడుకుంది. బావిలో పడిపోయిన అతడిని గట్టిగా ఒడిసిపట్టి పునర్జన్మ ప్రసాదించింది. కేరళలోని పిరవమ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థాని మీడియా వివరాల ప్రకారం.. పిరవమ్ ప్రాంతంలో రమేశన్, పద్మ అనే దంపతులు నివసిస్తున్నారు. బుధవారం ఉదయం తమ నివాసంలోని మిరియాల చెట్టుపైకి ఎక్కి రమేశ్ (64) మిరియాలు తీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు విరగడంతో పక్కనే ఉన్న 40 అడుగుల లోతులో ఉన్న బావిలో పడిపోయాడు. వెంటనే స్పందించిన అతడి భార్య పద్మ (56) సమయస్ఫూర్తితో వ్యవహరించి తాడు సహాయంతో బావిలోకి దిగింది.

అయితే అప్పటికే స్పృహకోల్పోయే స్థితిలో ఉన్న భర్తను ఒడిసిపట్టుకుని దాదాపు 20 నిమిషాల పాటు అలాగే నీటిలో ఉంది. ఆమె కేకలు విని వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. వల సహా యంతో వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. తన భర్త ప్రాణాలను కాపాడు కోవడం కోసం పద్మ చూపిన తెగువను అధికారులు, స్థానికులు ప్రశంసించారు.

# బ్యాంకులకు మొత్తంచెల్లించాం, స్టేట్‌మెంట్లు ఇవ్వాలి

## కర్ణాటక హైకోర్టులో మాల్యా పిటిషన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** బ్యాంకులకు వేల కోట్ల రుణాలను చెల్లించకుండా దేశం వదిలిపారిపోయిన విజయ్‌మాల్యా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తానుతీసుకున్న రుణాలకు అనేక రెట్లు బ్యాంకులు తననుంచి వసూలుచేసాయని అందుకు సంబంధించిన అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. తనతోపాటు ప్రస్తుతం లిక్విడేషన్‌లో ఉన్న యుబిహెచ్ఎల్ ఇతర సంస్థలనుంచి వసూలు చేసిన మొత్తాల వివరాలను అందించాలని కోరారు. తాజాగా న్యాయస్థానం ఈ పిటిషన్‌పై విచారణచేసింది. ఈ సందర్భంగా మాల్యాతరపు న్యాయవాది తన వాదనలు వినిపించారు. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ సుమారు రూ.6200 కోట్లరుణాన్ని తీసుకోగా ఇందుకు సంబంధించి 14 వేల కోట్లురికవరీచేసారని తెలిపారు. లోక్‌సభలో ఆర్థికమంత్రి స్వయంగా చెప్పారని మాల్యాకు చెందిన రూ.14,131 కోట్లవిలువైన ఆస్తులను బ్యాంకులు రికవరీచేసాయని ఆమె చెప్పారని ఆయన తీసుకున్న రుణంలో సుమారు రూ.10,200 కోట్లు చెల్లించినట్లు రికవరీ అధికారి కూడా తెలిపారు. పూర్తిరుణం చెల్లించినప్పటికీ ఇంకా రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. మాల్యాకు సంబంధించిన రికవరీ చర్యలపై స్టే విధించాలని కోర్టును కోరుతున్నాను. దీనికి సంబంధించి అన్ని బ్యాంకుల అకౌంట్ స్టేట్‌మెంట్లను అందించాలని న్యాయవాది అభ్యర్థించారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ అంశంపై స్పందించాలంటూ ఎస్‌బిఐ, పంజాబ్‌నేషనల్‌బ్యాంకుసహా 10 బ్యాంకులకు ఆదేశాలు జారీచేసింది. ఈనెల 13వ తేదీలోగా స్పందన ఇవ్వాలని గడువు విధించింది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ రుణాలపరంగామోసం చేసారనివిజయ్‌మాల్యా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దేశం విడిచి వెళ్లిపోయిన ఆయన మార్చి 2016 నుంచి బ్రిటన్‌లో నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు రప్పించడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఆయన హైకోర్టును ఆశ్రయించగా బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చింది.

# ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ కన్నుమూత!



ప్రణబ్ నుంచి పద్మవిభూషణ్ అందుకుంటున్న ఆగాఖాన్ (ఫైల్)

**లండన్, ఫిబ్రవరి 5:** అత్యంత సంపన్నుడు పద్మవిభూషణ్ గ్రహీత ప్రపంచ ఇస్మాయిలీ ముస్లిం అధ్యాత్మిక గురువు ఆగాఖాన్ 88వ ఏట కన్నుమూసారు. ఆగాఖాన్‌ఫౌండేషన్ అధికారికంగా ప్రకటించింది. ఆగాఖాన్ కుటుంబానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇస్మాయిలీ కమ్యూనిటీకి సంతాపం తెలియజేస్తున్నామని, వ్యక్తులంతా మతపరమైన భేదాలు లేకుండా ఆయన కోరుకున్నట్లుగా ప్రజల జీవితాన్ని మెరుగు పరిచేందుకు భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నట్లు ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ప్రకటన విడుదలచేసింది. ఆయన మరణవార్త కింగ్‌ఛార్లెస్3కి మనస్తాపం కలిగించింది. ఆయనకు కింగ్ ఛార్లెస్-3, ఆయన తల్లి దివంగత క్వీన్ ఎలిజెబెత్-2కు మంచి సంబంధాలున్నాయి. ఆగాఖాన్ స్విట్జరాండ్‌లో జన్మించారు. 20 ఏళ్ల వయసు 1957లోనే ఇస్మాయిలీ ముస్లింల 49వ వంశపారంపర్య ఇమామ్‌గా నియమితులయ్యారు. వారసత్వంగా వస్తున్న గుర్రాల పెంపకంతోపాటు ఇతర వ్యాపారాల్లోను రాణించారు.

యునైటెడ్‌కింగ్‌డమ్,ఫ్రాన్స్, ఐర్లాండ్ వంటి దేశాల్లో ప్రముఖంగా నిర్వహించే రేసు గుర్రాల్లోను ఆయన పాల్గొంటుండేవారు. 1967లో ఆగాఖన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ స్థాపించారు. ప్రపంచంలోనే వందలాది ఆసుపత్రులు, విద్యా సాంస్కృతిక సంస్థలను అభివృద్ధిచేసింది. ఆయన సేవలకుగాను 2015లో కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించింది.

# అరె చుప్..తేరేబాప్ మేరే సాథీహై

## మాజీ ప్రధాని కుమారుడు, ఎంపిపై ఖర్గే అసహనం





**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే రాజ్యసభలోనోరుపారేసుకున్నారు. తన ప్రసంగానికి అడ్డుతగులుతున్న అధికారపక్ష సభ్యుడిని నోరుమూసుకుని కూర్చో అంటూ అసహనం వ్యక్తంచేసారు. రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతుండగా భారత మాజీ ప్రధాని చంద్రశేఖర్ తనయుడు బిజెపి ఎంపి నీరజ్‌శేఖర్ అడ్డుతగలడంతో ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేసారు. అమెరికా డాలర్‌తోరూపాయి మారకం విలువభారీగా పతనం అవుతోందని కేంద్ర ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని ఖర్గే ఆరోపిస్తుండగా బిజెపి ఎంపి నీరజ్‌శేఖర్ అడ్డుతగిలారు. దాంతో సహనం కోల్పోయిన ఖర్గే 'తేరా బాప్‌కాభీ మెయిన్ ఐసా సాథీథా తూక్యాబాత్‌కర్తాహై? తుజ్‌కో లేకర్ గుమా చుప్‌చుప్ చుప్ బైట్ అంటూ అసహనం ప్రదర్శించారు. నేను నీ అయ్యకు సహచరుడిని ఏం మాట్లాడుతున్నావ్ నీ సంగతి చెప్పా నోర్ముయ్, నోరుమూసుకుని కూర్చో అంటూ చిరాకు ప్రదర్శించారు. ఖర్గే వ్యాఖ్యలు సభలో తీవ్ర దుమారంరేపాయి. దాంతో ఛైర్మన్ జగదీప్‌ధన్‌కడ్ కలుగచేసుకని అధికార ప్రతిపక్ష ఎంపిలను శాంతింపచేసారు. చంద్రశేఖర్ దేశంలోని గొప్ప నాయకుల్లో ఒకరు. ఆయనకున్న గౌరవం అమూల్యమైనదని ఆయన గురించి అగౌరవంగా మాట్లాడినందున ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి అని ఖర్గేను కోరారు. చంద్రశేఖర్ తాను కలిసి అరెస్టు అయ్యామని అందుకే ఆయన తన సమకాలికుడని చెప్పానని ఖర్గే బదులిచ్చారు. ఛైర్మన్ స్పందిస్తూ కానీ మీరు నీ అయ్య అనే పదం వాడారు. అలా మాట్లాడొచ్చా సాటి గౌరవ సభ్యుడితో మీరు నీ అయ్య అని వ్యాఖ్యానించారు. చంద్రశేఖర్‌గారిని మనం గౌరవించాలి. కాబట్టి మీ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోండి అని ఛైర్మన్ ధన్‌ఖడ్ మరోసారి ఖర్గేనుకోరారు. కానీ ఖర్గే అందుకు ఒప్పుకోలేదు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గురించి బిజెపి సభ్యులు అమర్యాదగా మాట్లాడిన సందర్భాలను గుర్తుచేసారు. మన్మోహన్‌సింగ్ స్నానం చేసేటపుడు కూడా రెయిన్‌కోట్ వేసుకుంటారని ఒకరు కించపరిచారు. ఒకరు ఆయన మాట్లాడనే మాట్లాడడని హేళనచేసారు. కొందరు ఆయనకు ప్రభుత్వం నడపడం చేతకాదనికించపరిచారు. ఇంత అవమానించినా ఆయన సహించారు. అందుకు కూడా ఆయన్ను మౌనిబాబా అంటూ అగౌరవ పరిచారు. ఇలా సాటివ్యక్తులను అగౌరవపరిచే తత్వం వాళ్లదే. మేం అవమానాలను సహించేవాళ్లమని చంద్రశేఖర్‌ను అవమానించే ఉద్దేశ్యంతోనేను ఆ మాట అనలేదని ఛైర్మన్ ధన్‌ఖడ్‌కు ఖర్గే జవాబిచ్చారు.

# సహజీనం జంటలు కూడా నమోదు చేసుకోవాల్సిందే

## ఉత్తరాఖండ్ యుసిసితో జంటల నిరుత్సాహం



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 5:** ఉత్తరాఖండ్‌లోఉమ్మడి పౌరస్మృతి గతనెల 27నుంచి అమలులోకి వచ్చేసింది. ఈచట్టంతో అన్ని మతాల్లోని వ్యక్తులకు వివాహం, ఆస్తిహక్కులు తదితర అంశాల్లో ఒకే రకమైన నిబంధనలు అమలుచేస్తున్నారు. ఏ మతంలోనూ బహుభార్యాత్వాన్నియుసిసి అనుమతించదు. వీటికితోడు యూసిసికింద సహజీవనంచేసే జంటలుసైతం రిజిస్టర్‌చేసుకోవాలి. ఎవరైనా పెళ్లిచేసుకోకుండా కలిసి ఉండే జంటలు దరఖాస్తుచేసుకుని తమ సహజీవనాన్ని నమోదు చేసుకోవాలి. అయితే సహజీవనాల నమోదుకు ఇప్పటివరకూ ఐదే ఐదు దరఖాస్తులురాగా కేవలం ఒక సహజీవనం మాత్రమే రిజిస్టరు అయింది.

ఈ సహజీవనం జంటల రిజిస్ట్రేషన్‌ను కొందరు వ్యతిరేకిస్తున్నారు. చట్టంపై ప్రజల్లో అవగాహన రావడానికి సమయం పడుతుందని సహజీవనాల నమోదుకు చాలామంది ఇష్టపడటం లేదన్న వాదనకూడా ఉంది. అయితే సహజీవనం నమోదుచేసుకోకపోతే యుసిసికింద జరిమానాతోపాటు ఆరునెలల జైలు శిక్షను ఎదుర్కొనాలి. సహజీవనాల నమోదును చాలా మంది వ్యతిరేకించినప్పటికీ ఉత్తరాఖండ్‌లోని పుష్కరసింగ్ ధామి ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. శ్రద్ధావాకర్ తరహా ఘటనలు పునరావృతం కావద్దంటే సహజీవనాల నమోదు తప్పనిసరి అన్న నిబంధనను అమలుకు తెచ్చింది.



# హైదరాబాద్-తిరుపతి విమానంలో సాంకేతిక లోపం

## విమానం రద్దు, ప్రయాణికుల ఆందోళన

**శంషాబాద్. ఫిబ్రవరి 5. ప్రభాతవార్త:** హైదరాబాద్ నుండి తిరుపతి వెళ్లాల్సిన విమాన సర్వీసు సాంకేతిక కారణల వల్ల రద్దు అయ్యింది. దీనితో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున ఐదు గంటల 30 నిమిషాలకు బయల్దేరాల్సిన విమానంలో సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో విమాన సర్వీసును రద్దు చేశారు. చివరి నిమిషంలో ప్రయాణికులకు సమాచారం అందించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 4 గంటల పాటు ప్రయాణికులు ఎయిర్‌పోర్టులో పడిగాపులు పడ్డారు.

విమాన సర్వీసు టికెట్లతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోవడానికి ముందుగానే ప్లాన్ చేసుకుని టికెట్లు బుక్ చేసుకున్నట్లు వారు తెలిపారు. చివరి నిమిషంలో విమానం రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఎయిర్‌వేస్ తీరుపై తిరుమల వెళ్లే ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వెంకన్న దర్శన భాగ్యాన్ని దూరం చేయడం పట్ల వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# అమెరికా అక్రమ వలసదారులను నేరస్తులుగా పంపడమా?

## కాంగ్రెస్ నేత పవర్ ఖేడా!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ భారతీయుల చేతికి సంకెళ్లు వేసి వారిని నేరస్తులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవర్‌ఖేరా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని భోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

2013లో న్యూయార్క్‌లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్నికలవడానికి అప్పటి యుపిఎ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు. యుఎస్ ఎంబసీకి ఇచ్చిన అనేక ప్రోత్సాహకాలను భారత్ ఉపసంహరంచుకుందని పేర్కొన్నారు. కాగా అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులను తీసుకువస్తున్న ఈ విమానం మొదటిది కాదని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ అన్నారు. వాస్తవాలు బయటకు రాకుండా బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా 1100 మంది భారత అక్రమ వలసదారులను అమెరికా నుంచి బహిష్కరించారని కానీ వారి వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. 2022 నాటికి యుఎస్‌లో 725,000 మంది భారతీయ అక్రమ వలసదారులు ఉన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయని చెప్పారు. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడ అక్రమంగా ఉంటున్న విదేశీ వలసదారులను స్వదేశాలకు పంపుతున్నారు.

# యాచనచేస్తూ అత్త రెక్కీ రాత్రివేళల్లో అల్లుడు దొంగతనాలు!

**పాట్నా, ఫిబ్రవరి 5:** యాచకవృత్తిలో ఉన్న ఒక బిచ్చగత్తె ఇంటిపై పోలీసులు దాడిచేసి అక్కడ లభించిన వస్తువులను చూసి అవాక్కయ్యారు. ఖరీదైన సెల్‌ఫోన్లు, బైక్, విదేశీ నాణేలు ఇతర విలువైనవస్తువులు లభించాయి. అడుక్కునే నెపంతో ఆమహిళ రెక్కీనిర్వహించగా ఆమె అల్లుడు చోరీలకు ప్పాడుతున్నట్లుపోలీసులు గుర్తించారు. ఆ బిచ్చగత్తెను అరెస్ట్‌చేసారు. పరారీలో ఉన్న ఆమె అల్లుడికోసం వెతుకుతున్నారు.

బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. నీలందేవి అనే మహిళ పలు ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి అడుక్కునేది. కొన్నిసార్లు దోమతెరలు అమ్మేది. ఆప్రాంతాల్లో పలు చోరీలు జరగడంపై పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీనితో దర్యాప్తుచేపట్టి సిసిటివి ఫుటేజ్‌లను పరిశీలించారు. బిచ్చగత్తె నీలందేవిని అన ౦మానించి ఆమె ఇంటిపై దాడిచేసారు. విలువైన బైక్, ఖరీదయిన 12 మొబైల్‌ఫోన్లు, నేపాల్ ఆఫ్ఘనిస్తాన్, కువైట్ వంటి పలుదేశాలకు చెందిన వెండి నాణేలు, బ్రిటిష్‌కాలంనాటి నాణేలు, బంగారు గొలుసు ఇతర విలువైన ఆభరణాలు ఆ మహిళ ఇంట్లో లభించాయి.

నీలందేవిని విచారించగా బిచ్చం ఎత్తుకునే నెపంతో రెక్కీ నిర్వహించి తాళాలు వేసి ఉన్న ఇతర ఇళ్లను ఆమె గుర్తించేదని తెలుసుకున్నారు. ఆమె అల్లుడు చుతుక్‌లాల్ తన అనుచరులతో కలిసి ఆయ ఇళ్లల్లో చోరీలకు పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. బిచ్చగత్తె నీలందేవిని అరెస్టుచేసినట్లు చెప్పారు. పరారీలో ఉన్న ఆమె అల్లుడికోసం గాలిస్తున్నా మన్నారు. ఆతడి అరెస్ట్ తర్వాత మిగతా నిందితులు కూడా అదుపులోకి వస్తారని ఆయన అన్నారు.

# అసంఘటిత కార్మికులను ఇశ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలి

## - కోటి 50 లక్షల మందిని చేర్చాలని లక్ష్యం, ఇప్పటికే 81 లక్షలు నమోదు

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయవాడ,ఫి బ్రవరి5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంసఘటిత రంగంలో పనిచేసే కార్మికులందరినీ ఇశ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు.ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఇశ్రమ్ పోర్టల్ కు సంబంధించి రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోటి 50 లక్షల మందిని ఇశ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ చేయించాలని లక్ష్యం కాగా ఇప్పటికే 81 లక్షల 52 వేల మందిని రిజిష్టర్ చేశారని మిగతా వారిని కూడా వేగవంతంగా రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దేశంలో ఇశ్రమ్ పోర్టల్ ఇంటిగ్రేషన్ చేసిన రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇశ్రమ్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ కు జిల్లాల వారీగా,శాఖల వారీగా లక్ష్యాలు నిర్ధేశించాలని,జిల్లా కలక్టర్ నేతృత్వంలోని జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీల సమావేశాలు నిర్వహించి త్వరితగతిని రిజిష్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతేగాక ఇ శ్రమ్ పోర్టల్లో రిజిష్టర్ కావడం వల్ల కలిగే ప్రయోజనాలపై అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కార్మిక తదితర శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. దేశంలో అధిక శాతం మంది భవన నిర్మాణం వంటి అసంఘటిత రంగాల్లో పని చేస్తున్నారని వీరికి పిఎఫ్,ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ఉండవని అంతేగాక వృద్ధాప్యంలో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధికగమించేందుకు అలాంటి శ్రమ జీవుల భవిష్యత్ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే ఇశ్రమ్ పోర్టల్ అని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. కేవలం ఇన్స్యూరెన్స్ మాత్రమే కాకుండా వారి పిల్లలకు ఉచిత సైకిళ్లు,పనిముట్లు,కుట్టు మిషన్లు వంటి ఇతర ఆర్థిక సహాయాలు ఈ పథకం కింద అందుకోవచ్చని తెలిపారు.కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 59 ఏళ్ల వయస్సున్న వ్యక్తులు అర్హులేనని చెప్పారు.ఇశ్రమ్ పోర్టల్లో చేరిన కార్మికులు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల వరకు బీమా ప్రయోజనం పొందుతారని బీమా కోసం ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.కార్మికుడు ప్రమాదంలో మరణిస్తే 2లక్షల రూ.ల బీమా లభిస్తుందని లేదా పూర్తిగా అంగవైకల్యం చెందితే పాక్షిక వైకల్యానికి రూ.1 లక్ష బీమా లభిస్తుందని సిఎస్ విజయానంద్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇశ్రమ్ పోర్టల్ గురుంచి వివరిస్తూ అసంఘటిత రంగంలో పని చేసే అనగా వలస కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు,చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు తదితరులంతా ఈపోర్టల్ రో రిజిష్టర్ కావచ్చని అన్నారు.

## సైబర్ మోసగాళ్ల వలలోపడి రూ.17లక్షలు పోగొట్టుకున్న మహిళ

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని ధనలక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్న కె.సుజాత అనే గృహిణి అన్‌లైన్ మోసానికి బలై రూ.17లక్షల రుపాయాలు కోల్పోయినట్లు తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ సి.ఐ చిన్నగోవిందుడు తెలిపారు. ఫిర్యాదుదారు సుజాత సెల్ నెంబర్‌కు అజ్ఞాత నెంబర్ నుండి వచ్చిన వాట్సప్ సందేశానికి స్పందించిన అన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసే అవకాశంగా భావించారు. ఆమెను టెలిగ్రామ్ గ్రూపులో చేర్చి, ఆమెకు కొన్ని లింక్‌లు పంపించి స్టార్ హోటల్స్‌కు రేటింగ్ ఇచ్చే టాస్క్‌ల పేరుతో మోసగాళ్లు నమ్మబలికారు. ప్రథమదశలో కొంత డబ్బు పంపించి, లాభాలు చూపించి, మరింత మొత్తాన్ని డిపాజిట్ చేయాలని ప్రేరేపించారు. ఈప్రక్రియలో సుజాత అప్పులు చేసి, బంగారం తాకట్టు పెట్టి మొత్తం రూ.17లక్షలు మోసగాళ్ల బ్యాంక్ ఖాతాలో ట్రాన్స్‌ఫర్ చేసారు. ఆ తర్వాత ఏక కాలంలో మోసగాళ్ల అన్ని అకౌంట్స్ బంద్ కావడంతో మోసపోయామని గ్రహించి, ఆమె తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించి,

ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మొబైల్‌కు అనవసరంగా వచ్చిన వాట్సప్, టెలిగ్రామ్ సందేశాలను నమ్మరాదు. అపరిచిత లింక్స్ క్లిక్ చేయడం వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఇవ్వడం మానుకోండి. అన్‌లైన్ పనుల పేరిట ముందుగా డబ్బు పంపాలని కోరితే అవి మోసమే అని గుర్తించుకోండి.

## బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ !

### ఆందోళనకు దిగిన తల్లితండ్రులు - చర్యలకు రంగం సిద్ధంచేసిన పోలీసులు



విచారణ జరుపుతున్న ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది

**నారాయణవనం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యా బుద్దులను నేర్పించాల్సిన ఓ ప్రభుత్వ టీచర్, తన వక్రబుద్ధిని ప్రదర్శించాడు. నలుగురు విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని అందించి వారి ఉన్నతకి తోడ్పాల్సిన అయ్యోరు విద్యార్థులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి ఉపాధ్యాయ వృత్తికే కలకం తెచ్చాడు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలం మిట్టనైనారుకండ్రిగ యుపి పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పిచ్చాటూరు మండలం కీళపూడి దళితవాడకు చెందిన కుప్పయ్య కుమారుడు టి. వెంకటరమణ (40) నైనారుకండ్రిగ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నాడు. మంగళవారం నుంచి మిట్టనైనారుకండ్రిగ యుపి పాఠశాలలో పనిచేసే టీచర్ ట్రనింగ్ కోసం రెండు రోజులు పాటు సెలవు పెట్టింది. ఆ స్థానంలో నైనారుకండ్రిగ పాఠశాల టీచర్‌గా పనిచేస్తున్న వెంకటరమణకు ఎంఇఓ ప్రభాకర్‌రాజు డిప్యూటేషన్ ఇచ్చారు. ఆ మేరకు మంగళవారం విధులకు వచ్చిన వెంకటరమణ మధ్యాహ్నం భోజనం తర్వాత నలుగురు బాలికలను ఓ గదిలోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడని సమాచారం. దీంతో ఆ నలుగురు బాలికలు స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత మంగళవారం రాత్రి జరిగిన విషయాన్ని తల్లితండ్రులకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థునుల తల్లితండ్రులు బుధవారం ఉదయం పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. వెంటనే సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ కె.రాజశేఖర్ తన సిబ ందితో వెళ్లి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కారణమైన టీచర్‌ని చాకచక్యంగా పోలీసులు వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు. ఫోక్సో క్రింద కేసు నమోదు చేయడానికి పోలీసులు సన్నధమవుతున్నారు. నలుగురు విద్యార్థునుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్ వెంకటరమణ భాగోతాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం అందించడం జరిగిందని పుత్తూరు డిప్యూటీ డిఇఓ ప్రభాకర్‌రాజు ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. ఉన్నత అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే చర్యలు తప్పక వుంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో జరగకుండా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# రాష్ట్రంలో భవన నిర్మాణాలకు 24 గంటల్లో అనుమతులు

విజయవాడ,ఫి బ్రవరి5,ప్రభాతవార్త ప్రతినిధి: భవన నిర్మాణాలకు అనుమతుల్లో జాప్యాన్ని నిరోధిస్తూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పథకం అమలుకు సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంగళవారం మార్గదర్శకాలు జారీ చేసింది. 18 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో గ్రౌండుతో పాటు మరో నాలుగు అంతస్తుల భవన నిర్మాణాలకు వాటి యజమానుల స్వీయ ధ్రువీకరణతో కార్పొరేషన్, మున్సిపాలిటీ, నగర పంచాయతీల నుంచి ఆన్‌లైన్‌లో అనుమతులు పొందవచ్చు ప్రభుత్వ తాజా ఉత్తర్వులతో భవన నిర్మాణ అనుమతుల కోసం అనుమతులున్న లే అవుట్స్ లో నిర్మించే భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు. 2008, 2020 ఎల్ఆర్ఎస లో అనుమతులు పొందిన లే అవుట్లలో నిర్మించే భవనాలకు వెసులుబాటు కల్పించారు. ప్లింత్ లెవల్ ఇన స్పెక్షన్ నివేదికను లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంకు సమర్పించాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కోస్టల్ రెగ్యులేటరీ జోన్ లో నిర్మించే భవనాలకు ఈ స్వయం ధ్రువీకరణ వెసులుబాటు లేదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్లో నిర్మించే భవనాలకు ఈ వెసులుబాటు లేదని వెల్లడించారు. ఆన్ లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు.ఇకపై కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేదు. ఇక అధికారులు అకారణంగా కొర్రీలు పెట్టి ఇబ్బంది పెడతారన్న భయం అంతకంటే లేదు. దరఖాస్తు పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన గంటల వ్యవధిలోనే అనుమతులు పొంది పనులు ప్రారంభించుకోవచ్చు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కూడా పొందవచ్చు. నిర్మాణాల అనుమతులు సులభతరం చేస్తూ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్వీయ ధ్రువీకరణ పథకం ప్రత్యేకతగా ఉంది. ఈ పత్రాల కోసం లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్ ద్వారా దరఖాస్తులు, అనుబంధ పత్రాలతోపాటు వాటిని ధ్రువీకరిస్తున్నట్లుగా అంగీకార పత్రాన్ని ఆన్‌లైన్ భవన నిర్మాణ అనుమతి వ్యవస్థ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. అర్జీతోపాటు అనుబంధ పత్రాలను పోర్టల్ ద్వారా పరిశీలించి అనుమతులిచ్చేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. 24 గంటల్లోగా అనుమతులు వచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఆ వెంటనే యజమానులు భవన నిర్మాణ పనులు ప్రారంభించవచ్చు. నిర్మాణం పూర్తయ్యాక మళ్లీ ఆన్‌లైన్ పోర్టల్‌లోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకున్నాక పనుల నిర్వహణపై పట్టణ ప్రణాళిక అధికారులు ఇప్పటివరకు చేపట్టిన పోస్ట్ వెరిఫికేషన్ పద్ధతిని ప్రభుత్వం తొలగించింది. అధికారులు కొందరు భవన నిర్మాణ యజమానులను డబ్బు కోసం ఇబ్బంది పెడుతున్నారనే ఫిర్యాదులతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆమోదిత లేఅవుట్లలోని ప్లాట్లలోనే నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాలి. వాటిపై యాజమాన్య హక్కులు కలిగి ఉండాలి. కొత్తగా ప్రవేశపెట్టిన స్వీయ ధ్రువీకరణ పథకంతో ఏటా 30,000ల భవన నిర్మాణాలకు ఇక సులువుగా అనుమతులు లభించనున్నాయి.

# విజన్ 2047 కోసం మరింత ప్రక్షాళన

### - నిర్ణయాల అమలు దిశగా కార్యాచరణ - 11న సిఎం చంద్రబాబుతో టిటిడి అధికారులు సమావేశం

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ద హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి తీసుకునే మంచి నిర్ణయాలే అమలుచేయాలని, బోర్డునే సుప్రీమ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించిన విషయం విదితమే. గత ఐదేళ్ళ టిటిడిలో పలు రకాల వివాదాలు, నిర్ణయాలు భక్తులకు ఇబ్బందికలిగించడమోగాక నిధులు పక్కదారిపట్టాయనేది తెలిసిందే. అనేక వివాదాలు, ఆరోపణల నడుమ గత నాలుగునెలల టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు పాలనలో పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం, భక్తులకు సౌకర్యవంతమైన సేవలందించడం, త్వరితగతిన శ్రీవారి దర్శనం, అన్నప్రసాదాల నాణ్యత, తిరుమల విజన్ 2047 వంటి అంశాలు ఇప్పుడు టిటిడి కార్యాచరణ ప్రణాళికలో చేరాయి. ఇవన్నీ అమలుచేసే దిశగా ప్రస్తుత టిటిడి పాలకమండలి,, టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేసేలా చూడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సమావేశమవుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ళలో జరిగిపోయిన నష్టాన్ని, తప్పిదాలపై ప్రక్షాళన చేసేదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. ఇప్పటికే పాలకమండలి, టిటిడి అధికారుల మధ్య సమన్వయం కుదిర్చిన సిఎం ఈనెల 11వతేదీ మరింత కొన్ని కీలక అంశాలపై వీరితో చర్చించి నిర్దేశం చేయనున్నారు. టిటిడి పాలనలో ప్రక్షాళన చేయ ల్సిన దిశగా ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో ఇకనుండి వాట్సాప్ ద్వారా సమాచారంఅందించాలని కూడా నిర్ణయించారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంక టేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశవిదేశాల నుండి రోజువారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులకు తిరుమలలో దర్శనం సమయం, గదుల లభ్యత తదితర వివరాలు మరింత త్వరగా,నాణ్యమైన సేవలందించేందుకు టిటిడి సాంకేతికతను వినియోగించుకునే అంశంపై చర్చించనున్నారు. ఇందుకు వాట్సాప్ యాజ మాన్యంతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పం దంపై కూడా కీలకంగా చర్చించనున్నారు. పాలనాపరమైన సంస్కరణలు చేపట్టి కొండపై అనూహ్యంగా భక్తుల రద్దీ పెరిగినా రద్దీ నియంత్రణ మరింత మెరుగ్గా ఉండేలా చూడనున్నారు. భక్తులు, పేదప్రజల సౌకర్యార్థం విద్య వైద్య రంగాల్లోకూడా విశేషసేవలందిస్తున్న టిటిడికి పలు రకాలుగా విరాళాలిచ్చే దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్‌చేయించాలని బోర్డులో నిర్ణ యించారు. అర్హులైన దాతలకు అందించే సేవలు, మధ్యవర్తులు,దళారులను పూర్తిగా అరికట్టేలా చూడనున్నారు. పారదర్శకంగా సేవలందించేలా ,మానవజోక్యాన్ని తగ్గించి ఏఐతో భక్తులకు త్వరితగతిన తిరుమలేశుని దర్శనం, వసతి సౌకర్యం కల్పించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం సిఫార్సు లేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు కూడా ఆన్‌లైన్‌ద్వారా అందించేందుకు ఆ విఐపిలకరు ఒక కోడ్‌నంబర్ ఇవ్వాలని దానిద్వారా వెసలుబాటును బట్టి బ్రేక్ దర్శనాలు బుక్‌చేసుకునే సౌలభ్యం కల్పించేలా సిఎంతో చర్చించనున్నారు. తిరుమల విజన్ 2047 అమలుపై కీలకంగా చర్చించే అవకాశం ఉంది. టిటిడి ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జ్‌లు అమలుచేయడం, తిరుమల పవిత్రత, ఆధ్యాత్మికత మరింత ఉట్టిపడేలా కొన్ని సూచనలు రానున్నాయి.



దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో ఆర్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బేటీ దృశ్యం

# దేవాదాయ మంత్రి ఆనంతో ఆలయాల అభివృద్ధిపై మంత్రుల చర్చలు

**విజయవాడ.ఫి బ్రవరి5,ప్రభాతవార్త ప్రతినిధి:** బనగానపల్లె నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి గురించి ఎండోమెంట్స్‌శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో ఆయనతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భేటీ కావడం జరిగింది.. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా పాల్గొన్నారు. మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సొంత నియోజకవర్గం బనగానపల్లెలోని పలు దేవాలయాల అభివృద్ధి, ఆయా ఆలయ ప్రాంగణాల అభివృద్ధి, మరమ్మతులు, సౌకర్యాల పెంపు తదితర అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు మంత్రులు ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. బనగానపల్లెలోని ప్రముఖ దేవాలయమైన శ్రీ కొట్నాల లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కు దిబినీ నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి కోరడం జరిగింది.ప్రస్తుతం బనగానపల్లె నియోజకవర్గంలో పలు ప్రాచీన దేవాలయాలను మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు, ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రణాళికలు, వాటి పురోగతి గురించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మంత్రి అడిగి తెలుసుకోవడం జరిగింది. దేవాదాయ శాఖ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టనున్న ఆయా అభివృద్ధి పనులను త్వరితగతిన అమలు చేయాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరడం జరిగింది.రాష్ట్రంలో ప్రసిద్ధ దేవాలయాలన్నింటికి భక్తుల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకుని రావాలని మంత్రి మండిపల్లిను మంత్రి ఆనం కోరారు.

# దుర్గమ్మ ఆలయంలో ఉద్యోగులపై కొరడా!

### - ఆలయ ప్రక్షాళన చేస్తున్న ఇఓ కె రామచంద్రమోహన్



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి దుర్గమ్మ జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో పలువురు ఉద్యోగులపై వేటు పడింది. గత కొంతకాలంగా అనధికార దర్శనాలు చేయిస్తున్నట్లు వచ్చిన ఆలయాధికారుల ఫిర్యాదుల మేరకు పట్టుబడ్డ వ్యక్తితో పాటు అయిదుగురు సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ మేరకు ఇద్దరు శాశ్వత ఉద్యోగులయిన స్కానింగ్‌పాయింట్ వద్ద పనిచేసే అటెండర్ పుల్లారావు, మైక్ ఆపరేటర్ నాగేశ్వరరావు లను ఆలయ ఇఓ కె రామచంద్రమోహన్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. సెక్యూరిటీ గార్డు కోటేశ్వరరావు, డ్రైవర్ నాగరాజు, హోంగార్డు భాస్కరరావు లను శాశ్వతంగా విధులునుండి తొలగించారు.

- **దుర్గమ్మ ఆలయ ప్రక్షాళనకు ఇఓ చర్యలు:** దుర్గమ్మ ఆలయ ప్రక్షాళనకు ఇఓ కె రామచంద్రమోహన్ నడుం బిగించారు. గత కొంతకాలంగా ఆలయ శానిటేషన్‌పై శ్రద్ధ పెట్టిన ఇఓ తదుపరి భక్తులకు మంచినీటి సదుపాయం పెంచుతూ ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లు, ప్రసాద కౌంటర్లు వద్ద మినరల్ వాటర్ ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా ఆలయంలో జరుగుతున్న అనధికార దర్శనాలపై తనదైనశైలిలో చర్యలు తీసుకున్నారు.
- **దుర్గమ్మవారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి:** దుర్గమ్మవారిని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయానంద దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కె రామచంద్రమోహన్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.
- **మాఘమాసంలో లోకకళ్యాణార్థం సూర్యోపాసన సేవ:** దుర్గమ్మ ఆలయంలో లోకకళ్యాణార్థం మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా నిర్వహించే సూర్యోపాసన సేవలో పాల్గొనాలని ఇఓ తెలిపారు. ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్దశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారన్నారు.

## వర్షాకాలంలోగా ఎన్‌బిడి రోడ్ల పనులు పూర్తి చేయాలి

### - ఆర్ అండ్ బి మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** న్యూ డెవలప్‌మెంట్ బా ్యంక్(ఎన్‌డీబీ) రుణంతో చేపట్టిన రహదారుల విస్తరణ పనులను వర్షాకాలం మొదలయ్యే లోపు పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి ఆదేశించారు. ఆయన ఈఎన్‌సీ నయిముల్లాతో కలిసి సచివాలయంలో ఎన్‌డిపి కాంట్రాక్టర్లుతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తేదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, త్వరగా పనులు చేస్తే వెంటనే వెంటనే బిల్లులు చెల్లించేలా చూస్తామన్నారు. ఈ రోడ్ల పనుల కాలపరిమితి వచ్చే ఏడాది వరకు పొడిగించాలని,కోవిడ్ కాలంలో ఇచ్చిన మినమాయంపు ఈ మార్చితో ముగుస్తున్నందున దాన్ని పొడిగించాలని గుత్తేదారులు కోరారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ నిచ్చారు. ఎన్‌డీబీ ప్రాజెక్ట్ రూ.6,500 కోట్లతో మంజూరు కాడగా,దీనిని రెండు దశలుగా విభజించారు. ప్రస్తుతం మొదటి దశ అమలు చేస్తున్నారు. రెండో దశ ఇంకా కొనాగించకూడదని, మొదటి దశలో కూడ ఇప్పటికీ విస్తరణ మెదులకాని రోడ్ల పనులు పూర్తిగా ఆపేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనిపై ప్రభుత్వం నుండి తగిన స్పష్టత వచ్చాక ఆర్ అండ్ బీ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# రాష్ట్రంలో ఉన్నత విద్య అభివృద్ధికి సాయం అందించాలి

### - కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి



ధర్మేంద్ర ప్రధాన్‌తో మంత్రి నారా లోకేష్

విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనంను ఏపీలో ఏర్పాటు చేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాంక్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఏపీలో విద్యావ్యవస్థ కుంటుపడిందన్నారు. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయని తెలిపారు. కేజీబీవీలు, నైపుణ్య విద్య, ఐసీటీ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు పెంచాలని కోరారు. ఏపీలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం అవుతాయని, 202526 బడ్జెట్ లో ఏపీకి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరామన్నారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయని తెలిపారు. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోందన్నారు. పీఎం శ్రీ ఫేజ్ 1, 2 లలో కలిపి ఏపీలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయని తెలిపారు. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ - 3 పీఎం శ్రీలో మంజూరు చేయండి. ఏపీలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్ద ఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ. 555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు ఏర్పాటు చేయాలి.

## ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ శైలజానాథ్ వైఎస్సార్సీలోకి..

**అనంతపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ వైసీపీ గూటిలోకి చేరేందుకు రంగం సిద్ధమైందని సమాచారం. ఈ నెల 7వ తేదిన విజయవాడలోని వైసీపీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలోకి డాక్టర్ శైలజానాథ్ చేరే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డా.శైలజానాథ్ వైసిపిలో చేరితో శింగనమల వైసిపి రాజకీయం రసవత్తరం కానుంది. వైసిపిలో కీలకంగా పని చేసిన రాష్ట్ర విద్యాశాఖ మాజీ సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, సతీమణి జొన్నలగడ్డ పద్మావతి గత ప్రభుత్వంలో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా కొనసాగింది. గత ప్రభుత్వంలో ఆలూరు సాంబశివారెడ్డికూడా రాష్ట్రస్థాయిలో వైఎస్.జగన్‌కు సన్నిహితంగా మెలిగారు. అయితే 2024 శాసనసభ ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికే టికెట్ ఇవ్వాలని వైసిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించడంతో ఆలూరు సాంబశివారెడ్డి, తనకు సన్నిహితుడుకి టికెట్ ఇప్పించినప్పటికీ టిడిపి గాలిలో ఓటమి పాలు కావడం, బండారు శ్రావణి టిడిపి తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లోనే డాక్టర్ శైలజానాథ్ వైసిపిలోకి వచ్చి శింగనమల నుంచి వైసిపి తరపున బరిలో దిగాలని ఆశించారు. అయితే ఆయన ప్రయత్నాలు నెరవేరలేదు. డా.సాకే శైలజానాథ్ 1964 మార్చి 28వ తేదిన ధర్మవరంలో జన్మించారు. డా.శైలజానాథ్ ఎంబిబిఎస్ కూడా పూర్తి చేశారు. అనంతపురంజిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి ఐదు సార్లు కాంగ్రెస్ తరపున పోటీ చేసి రెండు సార్లు గెలుపొందారు.

## శ్రీశైల దేవస్థానంలో పదోన్నతుల ఉత్తర్వులు నిలిపివేసిన హైకోర్టు

**విజయవాడ.ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైల దేవస్థానంలో పదోన్నతులకు సంబంధించి దేవాదాయ.ధర్మాశాఖ కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు ఏపీ హైకోర్టు నిలిపివేసింది.ఈ ఏడాది జనవరి 16న ఇచ్చిన పదోన్నతుల్లో అనర్హులకు లబ్దిపొందారని పలువురు అర్చకులు అభియోగాలు వ్యక్తం చేసారు.ఈ నేపథ్యంలో పదోన్నతులను సవాల్ చేస్తూ పలువురు అర్చకులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారించిన హైకోర్టు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మ శాఖ కమిషనర్ ఇచ్చిన పదన్నోతుల ఉత్తర్వులను నిలిపివేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను ఆదేశించింది.

## మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు పొడిగింపు: ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్

**విజయవాడ, ఫిబ్రవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం దుకాణాల కోసం దరఖాస్తులగడువును పొడిగించినట్లు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు.ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ మచిలీపట్నం, వుయ్యూరు ఎక్సైజ్ స్టేషన్లను సందర్శించి అప్లికేషన్ ప్రక్రియను పరిశీలించారు.జ ఎక్సైజ్ నేరాలు తదితర అంశాలపై సమీక్షించారు. పర్యటన సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఐడి లిక్కర్‌ను ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని, అక్రమ మద్యం వ్యాపారులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చట్టాన్ని కచ్చితంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అధికారులు ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో సక్రమ చర్యలు తీసుకోవాలని ఆదేశించా మన్నారు. నవోదయం 2.0 ని కఠినంగా అమలు చేయాలని, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనులు నిర్వహించాలన్నారు. అప్లికేషన్ దాఖలుకు మరింత సమయం కల్పించేందుకు గడువును ఫిబ్రవరి 8 సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. వుయ్యూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్లికెంట్లతో నిశాంత్ కుమార్ మాట్లాడి, ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా అని విచారించారు. అప్లికెంట్లు సులభమైన అప్లికేషన్ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎక్సైజ్ శాఖ కార్యశైలిని అభినందించారు.మరోవైపు, "బైండ్ ఓవర్" విధించిన వ్యక్తుల విషయంలో కఠిన ఆదేశాలు జారీ చేశారు.



# సింహాద్రినాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:**

దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సింహాచల శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామిని బుధవారం దర్శించుకున్నారు. వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతుల కు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భాలయం లో ప్రత్యేక పూజ నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నీటి సంఘాల నేతల ఆత్మీయ కలయిక

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పీకర్ అయిన పాత్రుడు



**నర్సీపట్నం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:**

నాతవరం మండలం తాండవ ప్రాజెక్టు వద్ద 27 నీటి సంఘాలు, 324 మంది డైరెక్టర్లు, 27 మంది ప్రెసిడెంట్లు ఐదుగురు డిసి నెంబర్లతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ముందుగా నల్గొండ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఏకైక పెద్ద ప్రాజెక్ట్ తాండవ ప్రాజెక్ట్ అని తెలిపారు. తాండవ ప్రాజెక్టును అభివృద్ధి చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు, వర్షాకాలానికి ముందే తాండవ మరమ్మత్తుల పనులు పూర్తిచేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. తాండవ ప్రాజెక్టును టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుని మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, జనసేన నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర, తాండవ వైస్ చైర్మన్ మేడప రెడ్డి జోగు బాబు, పారిశ్రామికవేత్త, టిడిపి యువనేత వెలగా వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు పచ్చ జెండా..





**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంతో వాల్తేరు రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూ, విశాఖపట్నం రైల్వే డివిజన్ గా పునర్విభజన చేయాలని రైల్వే బోర్డు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను సాకారం చేయడమే కాకుండా, రైల్వే ఉద్యోగుల్లో నెలకొన్న అనిశ్చితిని కూడా తొలగించింది. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన సౌత్ కోస్టల్ రైల్వే జోన్

⏭ తరువాయి 8లో..

- విశాఖపట్నం డివిజన్ గా రూపాంతరం చెందిన వాల్తేరు డివిజన్
- ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్న ఎంపీ భరత్
- ఇది కూటమి ప్రభుత్వం మరో విజయం
- విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముందడుగు
- విశాఖపట్నం రైల్వే అభివృద్ధికి సరికొత్త దిశ రానుంది - ఎంపీ శ్రీభరత్

## వి.ఎస్.ఈ.జెడ్ ఎగుమతుల్లో

# మెరుగైన వృద్ధి

## జోనల్ డెవలప్మెంట్ కమిషనర్ శ్రీనివాస్ వెల్లడి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



వి.ఎస్.ఈ.జెడ్ ఎగుమతుల్లో మూడు శాతం వృద్ధి సాధించినట్లు ప్రత్యేక ఆర్థిక మండలి జోనల్ డెవలప్మెంట్ కమిషనర్ ముప్పాల శ్రీనివాస్ తెలియజేశారు. 2024 అక్టోబర్-డిసెంబర్ 3వ త్రైమాసికంలో రూ.69,733 కోట్లు, అదే త్రైమాసికంతో పోలిస్తే 20% వృద్ధిని

వివరాలు 8లో..



# సడలని 'ఉక్కు' సంకల్పం..

## తగ్గని స్టీల్ విక్రయం - సగటున 1,450 కోట్ల అమ్మకాలు

## ప్లాంట్ ను కాపాడుకునే లక్ష్యంగా పనిచేస్తున్న కార్మికులు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వం ఒకపక్క కృషి చేస్తోంది. దేశంలోనే అత్యుత్తమ స్టీల్ ని ఉత్పత్తి చేసే విశాఖ ఉక్కు కర్మాగారం ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ, దానికి జవసత్వాలు అందించి తిరిగి లాభాల బాటలో తీసుకు వెళ్లేందుకు కేంద్రం కార్యాచరణ రూపొందించిన సంగతి తెలిసిందే. ప్లాంట్ ను పరిరక్షించడానికి కార్మికులు కూడా కేంద్రంతో చేయి చేయి కలిపి అందుకు అనుగుణంగా స్టీల్ ఉత్పత్తిని రాబడుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ 2021-22 సంవత్సరాలలో 57 లక్షల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేసింది. 2021 మార్చిలో అత్యధికంగా 5.79 లక్షల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించింది. ప్లాంట్ ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ ఈ ఏడాది జనవరిలో 4.18 లక్షల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి సాధించింది అంటే ఇక్కడి కార్మికుల పట్టుదల, పనితనం, ప్లాంట్ కు ఉన్న ఉజ్వల భవిష్యత్తు కు అద్దం పడుతున్నాయి. ఇదిలా ఉండగా విశాఖ స్టీల్ పై దేశవ్యాప్తంగా నమ్మకం సడల లేదని మరోసారి నిరూపించుకుంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో స్టీల్ ప్లాంట్ దేశవ్యాప్తంగా

⏭ తరువాయి 8లో..



## ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్

# విశాఖ కేంద్రంగా రైల్వే జోన్

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**



విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కావాలన్నది ఉత్తరాంధ్ర ప్రజలకు సెంటిమెంట్ అని, దానిని అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం రైల్వే జోన్ కేటాయించడం పట్ల దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. దీనివలన ఈ ప్రాంత ప్రజల కలలు నెరవేరాయని ఆయన తెలియజేశారు. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధి నిర్ణయించి కేంద్రం విశాఖ ప్రజలకు శుభవార్త చెప్పిందని ఆయన అన్నారు వాల్తేర్ డివిజన్?ను విశాఖపట్నం డివిజన్?గా పేరు మార్చడం పట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ప్రజలు మీరే పరంగా చిరకాలంగా ఏ అభివృద్ధిని కోరుకుంటున్నారో కూటమి ప్రభుత్వం పరిగణనలో కి తీసుకొని ఈ ప్రకటన చేయడం పట్ల వంశీకృష్ణ కృతజ్ఞతలు

⏭ తరువాయి 8లో..



# భీమిలిలో వైసీపీకి ఎదురు దెబ్బ

## గంటా సమక్షంలో టీడీపీలో చేరిన శ్రీకాంత్ రాజు

8 లో..



# కేజీహెచ్‌లో పటిష్ఠ భద్రతా చర్యలు

ఆక్సిజన్ ప్లాంట్లు పైపుల కొసివేత ఘటనతో అప్రమత్తం
పోలీస్ పహారాతో పాటు, సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు
కేజీహెచ్ సూపరిండింటెంట్ డాక్టర్ పి.శివానంద

- వార్త 8లో..



# ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో సమావేశం

⏭ వివరాలు 8లో..

# జాలారిపేట వాసులకు కేన్సర్‌పై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

స్థానిక పెదజాలారి పేట వాసులకు కేన్సర్ వ్యాధిపై జిమ్‌సర్ ఆసుపత్రి వైద్యులు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యపానం, ధూమపానం వల్ల కేన్సర్ బారిన పడటం వల్ల కలిగే అనర్థాలు, ముందుగా పరీక్షలు చేయించుకోవడం వల్ల చికిత్స ప్రారంభించడం గూర్చి వివరించారు. పట్టణ ప్రాంతాలలోని సంపన్న కుటుంబాలలో పురుషులు ఈ-సిగరెట్లు, హుక్కాలకు అలవాటు పడుతుండటం, గ్రామీణ ప్రాంతాలలో పొగాకు సంబంధ ఉత్పత్తులను వాడటం ఎక్కువగా ఉండగా కేన్సర్‌కు కారణం

⏭ తరువాయి 8లో..

# జనసంద్రం మధ్య వంశీకృష్ణ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

- శుభాకాంక్షలతో ముంచెత్తిన కూటమి శ్రేణులు, నేతలు కార్యకర్తలు, అభిమానులు
- ప్రజాభిమానానికి వంశీకృష్ణ భావోద్వేగం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు సముద్రపు హోరును తలపించింది. జనసంద్రం ఉప్పొంగి శివాజీపాలాన్ని ముంచెత్తింది. అభిమానుల అభిమానం ఆకాశాన్ని తాకింది. 15 ఏళ్లుగా ఎందరో కుట్రలో కుతంత్రాలను ఎదిరించి ప్రజా ప్రతినిధిగా నిలబడి ఎమ్మెల్యేగా తొలి పుట్టిన రోజు జరుపుకొన్న వంశీకృష్ణకు అభిమానులు జేజేలు పలికారు. బుధవారం వంశీకృష్ణ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన క్యాంప్ కార్యాలయం పరిసరాలన్నీ టీటీపీ, జనసేన శ్రేణులు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి. పండుగలలో









ఆలయాలకు వచ్చినట్టు తండోపతండాలుగా ప్రజలు వంశీకృష్ణ నివాసానికి చేరుకున్నారు.డప్పుల మోతలు, కోలాటాలు, ఇసుక వేస్తే రాలని జనంతో జాతరలా మారిపోయింది. ప్రత్యక్షంగా వంశీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు విశాఖ నగర , రూరల్ ప్రాంతాల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయన నివాసానికి చేరుకున్న వేలాదిమంది అభిమానులకు ఎలాంటి లోటు లేకుండా అన్ని సదుపాయాలు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికి అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. ముందుగా వంశీకృష్ణ శ్రీనివాస్ సతీ సమేతంగా కనకమహాలక్ష్మి అమ్మవారు సన్నిధిలో పూజలు నిర్వహించే అమ్మవారి ఆశీర్వాదం పొందారు. సింహాచలం వరహాల లక్ష్మి నరసింహా స్వామికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తొ పాటు పూర్ణ మార్కెట్ వద్ద గల దుర్గమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం శివాజీపాలెం లోని క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల ఎమ్మెల్యే, పెద్దలు విష్ణు కుమార్

⏭ తరువాయి 8లో..

# భీమిలిలో వైసీపీకి ఎదురు దెబ్బ

## గంటా సమక్షంలో టీడీపీలో చేరిన శ్రీకాంత్ రాజు

భీమిలి, ఫిబ్రవరి 5: ప్రభాతవార్త :

భీమిలి నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆనందపురం మండలం రామవరం పంచాయతీకి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు, భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకరపూడి వరహాలరాజు, ఆయన కుమారుడు, వైసీపీ పాడేరు ఎన్నికల ఇంచార్జ్ శ్రీకాంత్ రాజు తమ అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం శొంఠ్యాంలో జరిగిన సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ 2014-19 మధ్యలో మంత్రిగా గంటా శ్రీనివాసరావు పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే 2024 లో ప్రజలు ఆయనకు 92 వేలకు పైగా భారీ మెజారిటీ ఇచ్చారని చెప్పారు. తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరామన్నారు. గంటా ఏ బాధ్యతలు అప్పజెప్పినా వాటిని నిర్వర్తించి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. కణమాం ఎంపీటీసీ గొలగాని కృష్ణ, మాజీ సర్పంచ్ సీతారామరాజు, శొంఠ్యాం సొసైటీ మాజీ డైరెక్టర్ ఎం.సత్తిబాబు సహా 200 మంది గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, టీడీపీ నాయకులు డి.ఎ.ఎన్.రాజు, తాత్రాజు అప్పారావు, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై

# నోడల్ అధికారులతో సమావేశం

అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పోలీసు మరియు నోడల్ అధికారులతో పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 27వ తేదీన నిర్వహించే ఎన్నికల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో 24 పోలింగు స్టేషన్లు ఏర్పాటుచేయడం జరిగిందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందించాలని, అవసరమైనన్ని వాహనాలు సేకరించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం, తిరిగి తీసుకొనుటకు రిషప్షను కేంద్రాలను ఏర్పాటుచేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది సేకరణ, శిక్షణ, సామగ్రి సేకరణ, అనుమతులు మంజూరు, మీడియాకు సంబంధించి ఏర్పాటుచేసిన కమిటీల నోడల్ అధికారులు వారికి అప్పగించిన విధులు ఖచ్చితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జనవరి 29వ తేదీనుండి అమలు లోనికి వచ్చిన ఎన్నికలప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయుటకు నియమించిన 27 బృందాలు, 24 ఫ్లయింగ్ స్క్వాడ్స్ కు చెందిన సిబ్బంది ఎక్కడా ఉల్లంఘనలు జరుగకుండా పర్యవేక్షించాలని, హోర్డింగులు, ఫ్లెక్సీలు లేకుండా తొలగించాలని ఆదేశించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రతి నిబంధనపై ఎన్నికల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. సందేహాలుంటే ఉన్నతాధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. పోలీసు సూపరింటెండెంటు తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసు శాఖ కు సంబంధించి ఎన్నికల నిర్వహణకు కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలప్రవర్తనా నియమావళి అమలు చేయుటకు నియమించిన బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షణ చాలా అవసరమని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే వెంటనే కంట్రోల్ రూం కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ముఖ్యప్రణాళిక అదికారి జి. రామారావు, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, జిల్లా రవాణా అధికారి మనోహర్, జిల్లా ప్రజా రవాణా కె. పద్మావతి, డి.పి.ఆర్.సి. జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.ఇంద్రావతి, జిల్లా సర్వే అధికారి ఎస్. గోపాల రాజా, కలెక్టరేట సూపరింటెండెంట్ లు డి. రాజేశ్వరి, పి.వి.రత్నం, ఎస్.వి.ఎస్.ఎస్.నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో పటిష్ఠ భద్రతా చర్యలు

### ఆక్సిజన్ ప్లాంట్లు పైపుల కొసివేత ఘటనతో అప్రమత్తం

### పోలీస్ పహారాతో పాటు, సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు

### కేజీహెచ్ సూపరిండింటెంట్ డాక్టర్ పి.శివానంద

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: రోగులకు సేవలందిస్తున్న కింగ్ జార్జి ఆసుపత్రిలో ఓ రౌడీషీటర్ మద్యం డబ్బుల కోసం ఆక్సిజన్ ప్లాంట్ వద్ద ఉన్న పైపులను కోతకు గురిచేసి ఘటన నేపథ్యంలో ఆసుపత్రి వైద్యవర్గాలు అప్రమత్తమైయ్యారు. ఈ సందర్భంగానే బుధవారం ఆసుపత్రి సూపరిండింటెంట్ డాక్టర్ పి.శివానంద ఆధ్వర్యంలో డీసీఎస్ ఆర్ఎంవో డాక్టర్ మెహర్, డిప్యూటీ సూపరిండింటెంట్ డాక్టర్ వాసవీలత సీఎ స్ఆర్ బ్లాక్ వద్ద ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ పరిసరాలను తనిఖీ చేశారు. అక్కడ బయట వ్యక్తులు లోపలికి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు, ప్లాంట్ వాల్వు వద్ద కూడా పూర్తిస్థాయిలో భద్రతా చర్యలు తీసుకునే విధంగా యాక్షన్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆక్సిజన్ ప్లాంట్ల వద్ద ఆసుపత్రికి సంబంధించిన సెక్యూరిటీని పటిష్టం చేస్తున్నామన్నారు. అలాగే ఆక్సిజన్ ప్లాంట్ వద్ద వాలు భవిష్యత్తులో కోతకు గురి కాకుండా ప్రత్యేకంగా బాక్స్ ఏర్పాటు చేయడంతో పాటు పైపులైన్ల సంరక్షణ కూడా ప్రతిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రస్తుతం క్యాజువాల్టీ వద్ద ఉన్న అవుటిపోస్టుతో పాటు, మరో ఆవుటో పోస్టు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్కు లేఖరాశామని, వారి సిబ్బందిని అందించిన వెంటనే మరింత భద్రతా ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో రాత్రి సమయాల్లో మరింత మంది సెక్యూరిటీ గార్డులను సైతం అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోగులు. వారి సహాయకులు కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉండే రోగులకు అందించే ఆక్సిజన్ ప్లాంట్ పైపులు కొతకు గురిచేసే విషయంలో ఆలోచన చేయాలని, మందుబాబులు బెడద నివారణపై కూడా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

# వి.ఎస్.ఈ.జెడ్ ఎగుమతుల్లో మెరుగైన వృద్ధి

### జోనల్ డెవలప్మెంట్ కమిషనర్ శ్రీనివాస్ వెల్లడి

(7వ పేజీ తరువాయి)

నమోదు చేసింది. గత సంవత్సరం ఈ సేవ ఎగుమతులు రూ. 40,996 కోట్లు, వస్తువుల ఎగుమతులు రూ.28,737 కోట్లు జరిగాయని ఆయన పేర్కొన్నారు. 2024 ఏప్రిల్-డిసెంబర్ కాలంలో, వి.ఎస్.ఈ. జెడ్ రూ.1,99,396 కోట్ల ఎగుమతులను నమోదు చేసిందని, గత సంవత్సరం ఇదే కాలానికి 22% వృద్ధిని నమోదు చేసిందని ఆయన తెలియజేశారు. ఇందులో సేవల ఎగుమతులు రూ.1,19,786 కోట్లు,వస్తువుల ఎగుమతులు రూ.79,610 కోట్లు అని తెలియజేశారు. వి.ఎస్.ఈ.జెడ్ విషయానికి వస్తే, దువ్వాడ వి.ఎస్.ఈ.జెడ్ 2024 అక్టోబర్-డిసెంబర్ కాలంలో ఈ జోన్ రూ.1,695 కోట్ల ఎగుమతులను చేసి 28% వృద్ధిని నమోదు చేసింది. 2024 ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో, ఈ జోన్ రూ. 1,000 కోట్ల విలువైన ఎగుమతులను చేసింది. 7,092 కోట్లు, 24% వృద్ధిని నమోదు చేసింది. ఇందులో, వస్తువుల ఎగుమతులు రూ.7,069 కోట్లు, సేవా ఎగుమతులు రూ.23 కోట్లు సాధించిందని శ్రీనివాస్ తెలియజేశారు. అక్టోబర్-డిసెంబర్ 2024 మధ్య కాలంలో, 5 కొత్త వి.ఎస్.ఈ.జెడ్ యూనిట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసామని చెప్పారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ లో ఒకటి, తెలంగాణ లో నాలుగు, 4 కొత్త ఈ ఓ యుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆమోదించినట్లు తెలిపారు. 2024 మార్చి31 నాటికి వి.ఎస్.ఈ.జెడ్ రూ.1,12,276 కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని, అదేవిధంగా 6,18,551 మందికి ఉపాధిని కల్పించిందని శ్రీనివాస్ వెల్లడించారు. 2024 అక్టోబర్-డిసెంబర్ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 4 కొత్త ఎస్.ఈ.జెడ్ యూనిట్ ప్రతిపాదనలు, 4 కొత్త ఈ ఓ యు ప్రతిపాదనలు, ఆంధ్రప్రదేశ్‌లో 1 కొత్త ఎస్.ఈ. జెడ్ యూనిట్ నిట్ ప్రతిపాదన ఆమోదం పొందాయని ఆయన తెలియజేశారు. కొత్తగా ఆమోదించబడిన ఎస్.ఈ.జెడ్ యూనిట్లు ఈ ఓ యు. యూనిట్లు పెట్టుబడి 616.26 కోట్లు, 2207 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట నూనెల ప్రాసెసింగ్, తయారీ కోసం మెస్సర్స్ సూపర్ రానిలాకు ఒక కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదన ఆమోదం లభించింది శ్రీనివాస్ తెలియజేశారు.

# సడలని 'ఉక్కు' సంకల్పం..

(7వ పేజీ తరువాయి)

27 లక్షల మెట్రిక్ టన్నుల స్టీల్ను కేవలం పది నెలల వ్యవధిలోనే విక్రయించి 14,500 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకుంది. పూర్తిస్థాయిలో బ్లాస్ట్ ఫర్నేస్ లు అందుబాటులో లేకపోయినా, సొంత గనులు లేకున్నా, 31 లక్షల మెట్రిక్ టన్నుల హాట్ మెటల్ ను ఉత్పత్తి చేసింది అంటే విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఉన్న సామర్థ్యం ఏమిటన్నది అర్థమవుతుంది. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి చేసిన స్టీల్ అమ్మకాలను పరిశీలిస్తే.. 2024 ఏప్రిల్ లో రూ.1,681 కోట్లు, మే నెలలో 1,088 కోట్లు, జూన్లో 1,632 కోట్లు, జూలైలో 1,607 కోట్లు, ఆగస్టులో 1,644 కోట్లు, సెప్టెంబర్ లో 1,065 కోట్లు, అక్టోబర్లో 1,158 కోట్లు, నవంబర్లో 1,010 కోట్లు, డిసెంబర్లో 1,675 కోట్లు, జనవరిలో 1,973 కోట్లు విక్రయాలను సాధించి ఉక్కు కర్మాగారం పట్ల కార్మికులు తమ నిబద్ధతను చాటుకున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సగటున రూ.1,450కోట్ల రూపాయల విక్రయాలు సాగించి ప్లాంట్ సామర్థ్యాన్ని బాహ్య ప్రపంచానికి తెలియచెప్పారు ఉక్కు కార్మికులు.

## విశాఖ కేంద్రంగా

# సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు పచ్చ జెండా

(7వ పేజీ తరువాయి)

పరిధిని 410కి.మీ గా రైల్వే శాఖ నిర్ణయించింది. వాల్తేరులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రైల్వే సెక్షన్లను విశాఖకు బదిలీ చేసింది. కొండపల్లి-మోటుమర్రి సెక్షన్‌ను విజయవాడ డివిజన్‌కు, విష్ణుపురం-పగిడిపల్లి, విష్ణుపురం-జాన్‌పాడ్ రూట్లను సికింద్రాబాద్‌కు మార్చింది. విశాఖ డివిజన్ పరిధిని కూడా మార్చింది. విశాఖ డివిజన్ పరిధిలో ఏయే మార్గాలను చేరుస్తున్నారనే విషయాన్ని కూడా కేంద్రం వెల్లడించింది. ఈ జోన్ పరిధిలోకి విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు వస్తాయి.విశాఖ కేంద్రంగా విశాఖ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం ఉత్తర్వులు ఇచ్చింది.

**విశాఖపట్నం డివిజన్ గా మారిన వాల్తేరు డివిజన్**

132 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తూ, దానిని 'విశాఖపట్నం డివిజన్' గా పునర్నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. విశాఖ ప్రజల ఆకాంక్షలకు గౌరవిస్తూ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం నగర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుంది.

**రాయగడ డివిజన్లోకి కే.కే లైన్**

రైల్వే శాఖకు అత్యంత ఆదాయాన్ని తీసుకొచ్చి కొత్తవలస- కిరండల్ లైను రాయగడ డివిజన్లోకి వెళ్లడం గమనార్హం కాగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ - నాలుగు ప్రధాన డివిజన్లు విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయనున్నాయి. వీటిలో విశాఖపట్నం డివిజన్, విజయవాడ డివిజన్, గుంటూరు డివిజన్, గుంతకల్ డివిజన్ లు ఉన్నాయి ఈ నాలుగు డివిజన్లతో విశాఖపట్నం రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవ్వడంతో పాటు, మెరుగైన మౌలిక వసతులు, సులభతర రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ శ్రీభరత్ వివరించారు.

**విశాఖపట్నం రైల్వే అభివృద్ధికి కొత్త దిశ**

విశాఖపట్నం డివిజన్ ఏర్పాటుతో రైల్వే మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందనున్నాయి. కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరింత మద్దతు లభించే అవకాశం ఉండడంతో విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు హబ్‌గా మారనుంది. రైల్వే ప్రాజెక్టులు వేగవంతం కాలున్నాయి. కొత్త రైళ్లను తెచ్చుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది., ఆధునీకీకరణ ప్రణాళికలు, మెరుగైన ప్రయాణ అనుభవానికి ఇదొక కీలక పరిణామం అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, సిఎం నారా చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..ఇదిలా ఉండగా విశాఖపట్నం డివిజన్ కు మేనేజర్ ను త్వరితగతిన నియమించాల్సిన అవసరం ఉంది. అలాగే, రాయగడ, విశాఖపట్నం డివిజన్లో పని చేస్తున్న ఉద్యోగులు చాలాకాలంగా బదిలీల కోసం వేచి చూస్తున్నారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను కూడా పూర్తి చేయాలని రైల్వే యూనియన్ నాయకులు కోరుతున్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్ విశాఖ కేంద్రంగా రైల్వే జోన్

(7వ పేజీ తరువాయి)

తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి పెద్దలు పదేపదే కేంద్రం వద్ద ఈ రైల్వే జోన్ అంశాన్ని ప్రస్తావించటం, అనేక సందర్భాల్లో నేరుగా ప్రధానిని, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి విజ్ఞప్తి చేయడంతో రైల్వే జోన్ సాధ్యపడిందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖ డివిజన్ పరిధి మార్చుతూ తాజా ఉత్తర్వులు ఇచ్చారని, సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు వచ్చాయని అని చెప్పారు. విశాఖపట్నం డివిజన్? పరిధి 410 కి.మీ లకు విస్తరించిందని వంశీకృష్ణ తెలియజేశారు. కొండపల్లి-మోటుమర్రి సెక్షన్?ను సికింద్రబాద్ నుంచి విజయవాడ డివిజన్?కు మార్చడం వలన ఈ జోన్ కు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు.

# జాలారిపేట వాసులకు కేన్సర్‌పై అవగాహన సదస్సు

(7వ పేజీ తరువాయి)

అవుతోందన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని సూచించారు. కేన్సర్ చికిత్సలో రోగిపై వత్తిడిలేని విధంగా అధునాతన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. చుట్టుప్రక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధారాణి, డాక్టర్ గీతాకుమారి, డాక్టర్ బి.కమలసాహితి, డాక్టర్ కె.ఎస్.కె.దివ్య, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రం మధ్య వంశీకృష్ణ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

(7వ పేజీ తరువాయి)

రాజు గారు, వివిధ నియోజకవర్గాల ఇన్చార్జి లు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ లు, కార్పొరేటర్లు, రాష్ట్ర నాయకులు, జనసేన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దక్షిణ, తూర్పు, ఉత్తర, పశ్చిమ, భీమిలి, గాజువాక, పెందుర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి వంశీకృష్ణ శ్రీనివాస్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా దక్షిణ నియోజకవర్గం ప్రజలు భారీగా తరలివచ్చి తమ అభిమాన ఎమ్మెల్యే వంశీని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆనందంలో మునిగితేలారు. శాలువాలతో సన్మానం చేసి, పూల బొకేలు అందించి, దేవుని చిత్రపటాలు బహుకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా ప్రతినిధిగా వంశీకృష్ణ తొలి పుట్టినరోజును అత్యంత వైభవంగా, వేడుకగా పండుగలా అభిమానులు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆప్యాయంగా పలకరిస్తూ వారి మనస్ఫూర్తిగా అందించిన శుభాకాంక్షలను గుండెలను హత్తుకుని తీసుకున్నారు. ఉప్పొంగని కెరటంలా తాగిన అభిమానుల అభిమానానికి వంశీకృష్ణ భావోద్వేగం చెందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అందరి అభిమానం మరువలేనిది.. మీ అందరి ఆప్యాయత వెలకట్ట లేనిది.. నా జన్మదినోత్సవం రోజున పండుగల నన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞుడుగా ఉంటానన్నారు. ముఖ్యంగా దక్షిణ నియోజకవర్గ ప్రజలకు శిరస్సువంచి పాదాభివందనం చేస్తున్నా.. దక్షిణం నుంచి నుంచి అత్యధిక ఓటింగ్ శాతంతో నన్ను గెలిపించారు. మళ్లీ జన్మ ఉంటే.. దక్షిణ నియోజకవర్గం ముద్దుబిడ్డగా పుట్టి మీ రుణం తీర్చుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు , వివిధ నియోజకవర్గ ఇన్చార్జి లు, పెద్దలు, రాష్ట్ర నాయకులు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు..

# భీమిలిలో వైసీపీకి ఎదురు దెబ్బ

## గంటా సమక్షంలో టీడీపీలో చేరిన శ్రీకాంత్ రాజు

ఆనందపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గంలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆనందపురం మండలం రామవరం పంచాయతీకి చెందిన సీనియర్ వైసీపీ నాయకుడు, భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాకర్లపూడి వరహాలరాజు, ఆయన కుమారుడు, వైసీపీ పాడేరు ఎన్నికల ఇంచార్జ్ శ్రీకాంత్ రాజు తమ అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. బుధవారం రామవరంలో జరిగిన సభలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ 2014-19 మధ్యలో మంత్రిగా గంటా శ్రీనివాసరావు పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే 2024 లో ప్రజలు ఆయనకు 92 వేలకు పైగా భారీ మెజారిటీ ఇచ్చారని చెప్పారు. తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలనే సంకల్పంతో గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరామన్నారు. గంటా ఏ బాధ్యతలు అప్పజెప్పినా వాటిని నిర్వర్తించి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. కణమాం ఎంపీటీసీ గొలగాని కృష్ణ, మాజీ సర్పంచ్ సీతారామరాజు, శొంఠ్యాం సొసైటీ మాజీ డైరెక్టర్ ఎం.సత్తిబాబు సహా 200 మంది గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, టీడీపీ నాయకులు డి.ఎ.ఎన్.రాజు, తాత్రాజు అప్పారావు, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.



# బోనిలో ఉచిత వైద్య శిబిరం

ఆనందపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వ ర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలోని బోనిలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగు నాయుడు పాల్గొని 90 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 41 మందికి రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ పి ఎస్. గోవిందరావు మాట్లాడుతూ హెచ్ఐవి, సుఖ వ్యాధులు, టీబీ వ్యాధుల పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి స్థితిని తెలుసుకోవడానికి రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జాశ్వంత్, హెచ్ ఏ. బాజియా, ఆశారత్నం, జానకి, జ్యోతి పాల్గొన్నారు.

# ఎన్ఏడి ప్రాంతాలలో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార :ఫిబ్రవరి 05 ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో గల 11 కేవి ఎన్ఏడి ఫీడర్ పరిదిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో ఎన్ఏడి, సాకేతపురం, రెల్లి వీధి, వినోద్ నగర్, విమాన్ నగర్, కాకాని నగర్, దుర్గపురం, జ్యోతి నగర్, లక్ష్మి నగర్, మదవధార ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# పలు రకాల సర్వేలు, అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ.

పద్మనాభం, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:



మండలంలో ఇరవై రెండు గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పలు రకాల సర్వేలు, అభివృద్ధి పనులపై బుధవారం పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎం.విజయకుమార్ సమీక్షసమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పి.ఎ.సి.ఎస్.,హౌసింగ్,తదితర శాఖలపై జరుగుతున్న సర్వేలను పకడ్బందీగా పూర్తి చేయాలని, అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో రోడ్లును పూర్తి చేయించాలని ఆయన కోరారు. అలాగే ఉపాధి పనులను ప్రతి ఒక్కరికి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ.ఆర్.డి.మీనాకుమారి పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



విశాఖపట్నం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి వార్షిక జాతరోత్సవ వేడుకలకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పి. శ్రీలేఖ చెప్పారు.బుధవారం దేవస్థానంలో జరిగిన కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆర్డీఓ మాట్లాడుతూ ఈనెల 25 నుండి మూడు రోజులు పాటు శ్రీ అమ్మవారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఇందుకు సంబంధించి అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పని చేస్తాయని తెలియజేశారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా దేవాదాయ శాఖ, పోలీస్, జీవీఎంసీ సిబ్బంది తగు సహకారం అందివ్వాలని ఆదేశించారు. ప్రతిరోజు పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచాలని,త్రాగునీటి సరఫరా చేయాలని జీవీఎంసీ అధికారులను సూచించారు.భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు మాట్లాడుతూ ఈనెల 25న శ్రీ దుర్గా అమ్మవారి తొలేళ్ళ ఉత్సవాన్ని, 26న మహాశివరాత్రి పర్వదిన వేడుకలను, 27న శ్రీ అమ్మవారి జాతర ఉత్సవాన్ని నేత్ర పరంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా శూలాల పండుగ, అగ్నిగుండాలు తోక్కుట, సాంస్కృతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు,జీవీఎంసీ,పోలీస్ విద్యుత్,ఇతర ప్రభుత్వ రంగ శాఖలు,స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.దేవాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ అన్నపూర్ణ మాట్లాడుతూ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఉత్సవాలను ఎటువంటి లోటు పాట్లు లేకుండా నిర్వహిస్తామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు .ఈ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ మల్లు నాయుడు, డీఈఈ ఏ.వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐలు డి. విశ్వనాథం, కె. శ్రీలక్ష్మి,లాండ్ అండ్ ఆర్డర్ ఎస్ఐలు కే.శ్రీనివాసరావు, ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి


### -స్టీల్ ప్లాంట్ అఖిల పక్ష కార్మిక సంఘాల డిమాండ్

గాజువాక,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :




కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేసాయి. బుధవారం ఉక్కు ఎల్ అండ్ డిసి వద్ద కార్మిక సంఘాలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నిరసన ప్రదర్శన నుద్దేశించి ఏ. ఐ టి యూ సి జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్పొరేట్ల కు అనుకూలంగా, కార్మికులకు నష్టదాయకంగా తీసుకొస్తుందని విమర్శించారు.మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను ఏప్రిల్ నుంచి అమలు చేయాలని కుట్రలు పన్ను తున్నదని , ఈ కోడ్ లు అమలైతే కార్మికుల పని గంటలు పెరగడం తో పాటు కార్మికుల హక్కులు కోల్పోతారని అన్నారు .ఇంకా ఈ నిరసన ప్రదర్శనలో కార్మిక నేతలు మంత్రి రాజ శేఖర్, వై.టి దాస్ , యూ రామ స్వామి, గణపతి రెడ్డి , మ సే న్ రావు, దొమ్మే టి అప్పారావు ,డి. శ్రీనివాస్ , సురేష్ బాబు, మోహన్ , విల్లా రామ్మోహన్ కుమార్,పాల్గొన్నారు.

# శ్రీ సాయి దుర్గా గణపతి ఆలయ వార్షికోత్సవం



జగదాంబ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై స్వర్గీయ కారుకొండ అప్పారావు నరసయ్యమ్మ దంపతులు నిర్మించిన శ్రీ సాయి దుర్గ గణపతి ఆలయం 12వ వార్షికోత్సవం మంగళ ధ్వని వేదమంత్రాలతో ఘనంగా జరిగింది ఆలయ అర్చకులు ఎం గణేష్ శాస్త్రి సాంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . భక్తులచే సామూహికంగా శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ శ్రీ లలితా సహస్రనామ పారాయణ సంకీర్తన జరిగింది . మధ్యాహ్నం 2500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు . ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకి ఉత్సవం, తిరువీధి మహోత్సవాన్ని నిర్వహించారు . వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు బి సుజాత, ఏ సీతాదేవి, వి పద్మావతి, బి విమల, కే వరలక్ష్మి, స్థానికులు పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

# జేఏసీ నిరాహార దీక్షలు విరమణ

### సింహాచల దేవస్థాన అధికారుల మాయాజాలం

### పాత గుత్తేదారునికి ఫిబ్రవరి నెల ఒక్కంటికి వివాహాల కాంట్రాక్ట్

### అతి తక్కువ ధరకు అప్పగించిన వైనం

సింహాచలం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ....



సింహాచలం దేవస్థానం పెళ్లిళ్ల కాంట్రాక్ట్ అవకతవకలపై నిర్వహించిన ఆహార దీక్షలు దేవస్థానం ఏఈఓ ఆనంద్ కుమార్ నిమ్మరసం అందజేసి విరవింపజేశారు. అనంతరం పూదిపెద్ది శర్మ మాట్లాడుతూ నేనిచ్చిన డిమాండ్లకు సానుకూలంగా స్పందించారని ఇందుమూలంగా దీక్ష వివరింపు చేస్తున్నామని తెలిపారు. సింహాచలం దేవస్థానంలో కొన్ని రోజుల క్రితం వివాహాల కాంట్రాక్ట్ టెండర్ల విషయంలో అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని మరి కొంతమంది టెండర్దారులు అదేవిధంగా సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి జేఏసీ డిమాండ్లు పాఠకులకు విధితమే. సింహాచలం దేవస్థానం అధికారులు టెండర్లు క్యాన్సిల్ చేసిన తదుపరి ఎటువంటి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా అదేవిధంగా గత నెల 22వ తారీఖున నిర్వహించిన టెండర్ లో పాల్గొన్న టెండర్దారులకు తెలియజేయకుండా లోపాయి కారిగా కొంతమంది అధికారులు చక్రం తిప్పి పాత గుత్తేదారునికి సుమారు నాలుగు లక్షల 36 వేల రూపాయలకు కట్టబెట్టినట్టు వార్తలు వినవస్తున్నాయి. అయితే గతంలో ఫిబ్రవరి నెలలో నెల పాటలు జరిగినప్పుడు సుమారు పది లక్షల నుండి 12 లక్షల వరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. అలాకాకుండా వారి అధికార చాతుర్యంతో కాసులకు కక్కుర్తి పడి పాత గుత్తేదారునికి నెల రోజులకు గాను టెండర్ కట్టబడినట్టు తెలియ వస్తున్నది. అదేవిధంగా కోర్ట్ ఆశ్రయించిన గుత్తేదారునికి ఏ విధంగా కాంట్రాక్టు కట్టబెడతారని పాత నిర్వహకులు ప్రశ్నిస్తున్నారు. పై చికెన్ ఒకరోజు ఒకటి ఒక రోజు దీనిపై సింహాచలం ఉన్నతాధికారులు పత్రికల ద్వారా వివరణ ఇవ్వాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు

## అసంఘటిత రంగ కార్మికులకు

# సామాజిక, ఆర్థిక భద్రతను కల్పించాలి

### కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:

జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. లక్ష్యాలకు అనుగుణంగా వారి వివరాలను సంబంధిత పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన పలు అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. 11,55,022 మందిని చేర్పించాలని లక్ష్యం కాగా ఇప్పటికే 5,88,055 మందిని రిజిస్టర్ చేశామని సమావేశంలో భాగంగా కార్మిక శాఖ ఉప కమిషనర్ సునీత వివరించారు. మిగిలిన 5,66,967 మంది వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

## తుమ్మపాల సుగర్స్‌ను అమ్మకానికి పెట్టడం సరికాదు



అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రైతులు షేర్ క్యాపిటల్తో నిర్మించిన తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టడం సరైన పద్ధతి కాదని ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ కన్వీనర్ విల్లూరి పైడారావు అన్నారు. బుధవారం ఉదయం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పైడారావు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తాము అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీని ఆధునీకరిస్తామని ఈ ప్రాంత రైతాంగానికి హామీ ఇచ్చి ఇప్పుడు ఆధునీకరించలేమని చేతులెత్తేయడం అన్యాయం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నాయకుడు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఫ్యాక్టరీని అమ్మాలని చూస్తున్న వ్యక్తికే ఈ ఫ్యాక్టరీని ఎండీగా నియమించడం అన్యాయమన్నారు. తక్షణమే వ్యక్తిని ఎండీగా ఉన్న స్థానం నుంచి తొలగించి అతనిపై విచారణ జరిపించాలని, ఫ్యాక్టరీలో ఇప్పటికే పలు దొంగతనాలు జరిగినా ఎండీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఫ్యాక్టరీ షేర్ హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌర్నీ మెంబర్ మాటూరి మాజీ రాజ్యసభ సభ్యులు వీవీ రమణ ఏ ఆశయాలతో ఫ్యాక్టరీని స్థాపించారో ఆ ఆశయాలను కొనసాగించే విధంగా ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణలు కృషి చేసి రైతులను, కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు నాయకులు పీలా సీతారాం, కోరిబిల్లి శంకరరావు, కళ్ల తేలయ్యబాబు, గండి నాయినిబాబు, పెంటకోట జగన్నాధరావు, బుద్ధ రంగారావు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి శత జయంతి ఉత్సవాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి మగిసిపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా బుధవారం శ్రీ జనార్ధన స్వామి సామూహిక లక్ష తులసి నామ అర్చన, అష్టోత్తర శత శ్రాస్త నమార్చన, కార్పొరేటర్లు మందపాటి సునీత జానకిరామరాజు, జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఖ కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్లపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి, వి,యుఎస్,మాణిక్యం,ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## ఈ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తాం : జడ్పీ సీఈవో నారాయణమూర్తి

గొలుగొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి అన్నారు. మండలంలో సీఈవో నారాయణ మూర్తి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న సిడబ్ల్యూసి తాగునీటి పథకాల నిర్వహణకు ఏడాదికి ఐదు కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. వీటి నిర్వహణలో భాగంగా 45 పథకాలకు విద్యుత్ చార్జీలు 10 కోట్లు బకాయిలు ఉన్నాయని ఆయన అన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఈ పథకాలకు నిర్వహణ ఖర్చు జిల్లా పరిషత్ నుండే మంజూరు అవుతుందని తెలియజేశారు. కృష్ణాదేవిపేట నుండి సి డబ్ల్యూ సి స్కీం ద్వారా జరుగుతున్న తాగునీరు నాలుగు గ్రామాలకు సరఫరా నిలిచిందని సాంకేతిక లోపం పరిశీలించి వాటికి కూడా నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశం చామన్నారు. ఇందుకు తగిన ఖర్చు కూడా జిల్లా పరిషత్ నుండి మంజూరు చేస్తామని వెల్లడించారు. గొలుగొండ మండలంలో లింగంపేట, ఏటి గైరంపేట నుండి మండలం మొత్తం నీటి సరఫరా జరుగుతుందని వీటి పనితీరును పరిశీలించామన్నారు. అనంతరం మండల పరిషత్ లో అధికారులతో సమీక్ష జరిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రస్తుతం అందుతున్న సేవలు సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. విద్యాశాఖలో అంసంపూర్తిగా మిగిలిపోయిన భవనాలను పూర్తి చేసే విధంగా తగిన ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంఈఓ 2 మూర్తికి సూచించారు. గత ఏడాది జిల్లా పరిషత్ నిధులు, 15 ఫైనాన్స్ ద్వారా మంజూరైన నిధులు ఖర్చు వివరాలను రికార్డులను పరిశీలించారు. ప్రతి ఏడాది జరిగే తనిఖీల్లో భాగమేనని అన్నారు. మండల పరిషత్ లో సిబ్బంది కొరతపై సీఈఓ దృష్టికి తీసుకెళ్లగా ఎన్నికలు కూడా అమలులో ఉందని కోడ్ ముగిసిన అనంతరం పూర్తిస్థాయి సిబ్బంది నియమిస్తామన్నారు. అల్లూరి పార్కును సందర్శించిన సీఈవో అల్లూరి గంటల వరకు నివాలర్చిలారి పార్కు ను పరిశీలించారు. పర్యాటకులకు అర్పో స్పాంట్ ఏర్పాటుపై పరిశీలించి ఏర్పాటుకు ఆదేశాలు ఇస్తామన్నారు. ఎంపీడీవో మేరీ రోజ్, ఏవో సత్యనారాయణమూర్తి, ఈఓపిఆర్డి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏవో సుధారాణి, వెటర్నరీ డాక్టర్ ఎల్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహన, ఆచరణతోనే ప్రమాదాల నియంత్రణ సాధ్యం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



రహదారి భద్రత ప్రమాణాలు పట్ల అవగాహన, ఆచరణతోనే జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించవచ్చునని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియా సమావేశం లో తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పించి, భద్రత చర్యలు చేపట్టాలని, ప్రజలకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా రహదారి ప్రమాదాలను నియంత్రించుటకు రహదారి భద్రత పట్ల ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా చూడాలని, హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలను, ప్రమాదాలు జరిగినపుడు స్వల్పగాయాలతో ఎలా ప్రాణాలతో సురక్షితంగా భయటపడవచ్చునో ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. హెల్మెట్, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో గాలి, దుమ్ము నుండి రక్షించడంతోపాటు, సురక్షిత ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. ఊహించని ప్రమాదాల నుండి ప్రాణాల రక్షణకు హెల్మెట్ ధారణ అనివార్యం అన్నారు. కావున, ప్రతీ వాహనదారుడు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో నాణ్యత కలిగిన హెల్మెట్ లను ధరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలను నియంత్రించుటలోభాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కఠినంగా వ్యవహరించి, కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలకు రహదారి ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూనే, మరో వైపు ఎం.వి. నిబంధలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. 2024వ సం.,లో హెల్మెట్స్ ధరించని వారిపై 67,054, డ్రంక్ అండ్ డ్రైవ్ 4,388, ఓపెన్ డ్రింకింగ్ 12,318 మందిపై ఎం.వి.చలానాలను విధించామని జిల్లా ఎస్పీ అన్నారు.

## బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి: సిపిఎం



నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మందులు పరిశ్రమలో విష వాయు లీకై అస్వస్థత గురైన 12 మంది ఉద్యోగులను ఆదుకోవాలని వారికి మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. నక్కపల్లి మండలం ఎన్. నర్సాపురం వద్ద నున్న మందులు పరిశ్రమలో మంగళవారం రాత్రి జరిగిన విషవాయువు లీకైన విషయం తెలిసినదే.! ఈ మేరకు బాధితులను పరామర్శిం చి తొమ్మిది మంది ఉద్యోగులతో పాటు మిగతా ముగ్గురు విశాఖపట్నం కేర్ హాస్పిటల్ నందు వైద్యం పొందుతున్నారు. వారికి మైరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సంఘటనపై సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. భధ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నిరంతరం పర్యవేక్షణ చెయ్యాలని, కార్మికులు ఉద్యోగులు ప్రాణాలు కాపాడాలని, పూర్తి స్థాయి భధ్రతా ప్రమాణాలు తీసుకొనే విధముగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నక్కపల్లి డిప్యూటీ తహసీల్దార్ అన్నాజీరావుకి సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. రాజేష్, లోవరాజు, త్రినాథ్,వరహాలు, ప్రసాద్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిద్దాం: వైద్యులు

నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



సమాజంలో క్యాన్సర్ విస్తరించ కుండా తీసుకోవ లసిన జాగ్రత్త చర్యలు పైన ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని వైద్యులు ఏ.జయలక్ష్మి కోరారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జరిగిన కార్యక్రమంలో క్యాన్సర్ వ్యాధిని విస్తరించకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలని దానిపై పలు సూచనలు చేశారు. నక్కపల్లి మండలంలో వెలుగు ఆఫీసు నందు విఓఏలకు,ఈ సి సభ్యులుకి క్యాన్సర్‌పై అవగాహన ఏ విధంగా కల్పించవచ్చు అనేదానిపై పలు వివరాలు తెలియజేశారు. ఐసిటిసి కౌన్సిలర్ రవణమ్మ చెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్(నోటి క్యాన్సర్) పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ ఏ విధంగా వాటి లక్షణాలు ఉంటాయి చెప్పారు. ఏపీఎం శ్రీనివాసరావు ఏఎన్ఎంలు ఉన్నారు.

## పార్లమెంట్‌లో విశాఖ ఉక్కు సమస్యలపై స్పందించిన ఎంపి సి.ఎం. రమేష్..

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (విశాఖ ఉక్కు) భవిష్యత్తు, ఆర్థిక సమస్యలు, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ఆర్థిక పునరుద్ధరణ ప్రణాళికపై లోక్‌సభలో ప్రశ్నించిన అనకాపల్లి ఎంపి డా.సి.ఎం. రమేష్‌కు, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్మికులు, అధికారుల తరపున బిజెపి స్టేట్ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఒక ప్రకటన ద్వారా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అస్టార్డ్ ప్రశ్న నెం. 433 ద్వారా, ఆర్ ఐ ఎన్ ఎల్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, అలాగే కంపెనీ భవిష్యత్తు కోసం తీసుకుంటున్న చర్యలపై ఎంపి రమేష్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర వివరణ ఇచ్చిందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఉక్కు మంత్రిత్వ శాఖను ఉద్దేశించి అడిగిన ఈ కీలకమైన ప్రశ్నల ద్వారా, ఉక్కు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో డా. సి.ఎం. రమేష్ కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు.. ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించి, వాటికి పరిష్కార మార్గాలను సూచించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. భారత ప్రభుత్వం ఆర్ఐఎన్ఎల్ పునరుద్ధరణ కోసం రూ.11,500 కోట్ల ప్రణాళిక ఆమోదించిందని, ఇందులో 10,300 కోట్లు ఈక్విటీ మూలధనంగా, 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాన్ని నాన్-క్యుమలేటివ్ ప్రిఫరెన్స్ షేర్ క్యాపిటల్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుందని వివరించారు. అయితే ఈ నిధుల కేటాయింపులో ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపుపై స్పష్టత లేదని, వాటి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. గత మూడు నెలలుగా (సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ 2024) వేతనాలు పూర్తిగా చెల్లించలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని పేర్కొన్నారు. ఆర్ఐఎన్ఎల్ పునరుద్ధరణకు పార్లమెంటరీ సాక్షిగా మద్దతుగా నిలిచిన ఎంపి డా. సి.ఎం. రమేష్‌కు, అలాగే సంస్థ భవిష్యత్తును రక్షించేందుకు కృషి చేస్తున్న సభ్యులకు వెన్నా శ్రీరామమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

## 503 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా పోలీసులు

అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త




తొమ్మిదవ విడతలో భాగంగా సుమారు కోటి రూపాయల విలువైన 503 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందచేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొబైల్ రికవరీ మేళా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం సుమారు 4,500 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 9 విడతల్లో 2,711 మొబైల్ ఫోన్లను (సుమారు విలువ రూ.4 కోట్ల, 07 లక్షల రూపాయలు) పోగోట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. 2022లో 314 మొబైల్ ఫోన్స్, 2023లో 1309, 2024లో 585, ఈరోజు 503 మొబైల్ ఫోన్స్ బాధితులకు అందజేశామన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్ 93469 12007కు హాయ్ అని టైప్ చేయడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, సి.సి.ఎస్ పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని, జిల్లా ఎస్పీకి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ ఫోన్లు పొందిన బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా ఈ మొబైల్ రికవరీలో విశేష కృషిచేసిన సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ కళ్యాణి, ఐటి కోర్ ఎస్సై సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది బి.గోవిందరావు, పి.కృష్ణవేణి, జి.సాయికుమారి దేవి, యమ్.దేవకీ, సిహెచ్.సునీత, డి.వి.రెడ్డి బాబు, సి.సి.ఎస్ సిబ్బంది ఎ.పరమేశ్వరరావు, యమ్.లక్ష్మీపతి రావులకు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఎస్.బి ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, టీ.లక్ష్మి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల మద్యం దుకాణాలు దరఖాస్తు ఈనెల 8 తారీకు వరకు పొడిగింపు

ఎలమంచిలి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



కల్లుగీత కార్మికులకు ఎలమంచిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు మద్యం షాపులు కేటాయించుగా వాటిలో ఒకటి రాంబిల్లి మండలం శెట్టి బలిజలకు సామాజిక వర్గానికి, ఎలమంచిలి మండలంలో గౌడ సామాజిక వర్గానికి ఒకటే కేటాయించారని, ఈ దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు అనకాపల్లి జిల్లా చెందినవారై ఉండి నేటివిటీ సర్టిఫికేట్ క్యాస్ట్ సర్టిఫికేట్ జతపరుస్తూ రెండు లక్షల రూపాయలు నగదుచెల్లించాలని, ఈ దరఖాస్తు సేకరణ ఐదో తారీకు నుండి ఎనిమిదో తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు పొడిగించిందని ఆసక్తి గల అభ్యర్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ తేజో వెంకట కుమార్ తెలియజేశారు.

## ఫార్మా బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు గెడ్డం బుజ్జి

నక్కపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం హెట్రో ఫార్మా పరిశ్రమంలో మంగళవారం రాత్రి వాయువు లీకై 12 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే పాయకరావుపేట నియోజక వర్గం ఇంచార్జ్ గెడ్డం బుజ్జి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అస్వస్థతకు గురైన వారిని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు, ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి జనసేన మండల అధ్యక్షులు వెలగా సుధాకర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్లల రత్నజీ నాయకులు జగ్గన్నదొర, సతీష్, ఉమా మహశ్వరరావు,శివ ఉన్నారు.

## నాణ్యమైన కాఫీకి అధిక ధరలు చెల్లించండి ..జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్


పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త



నాణ్యమైన కాఫీని సరఫరా చేసిన రైతులకు అధిక ధరలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎఇఓలు, హార్టీకల్చర్ కన్సల్టెంట్లు, ఫీల్డు కన్సల్టెంట్లులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి, జి.కె. వీధి మండలాల్లో ఆర్గానిక్ కాఫీ పండిస్తున్న కాఫీ రైతుల వద్ద ఉన్న కాఫీ నిల్వలను గుర్తించి సేకరణ చేయాలని ఆదేశించారు. జి.సి.సి, మాక్స్ సంస్థలు గిరిజన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధరలను చెల్లించాలని సూచించారు. కాఫీ సిబ్బంది, జిసిసి, ఉద్యానవన శాఖ సిబ్బంది సంయుక్తంగా గిరిజన రైతులు పండిస్తున్న పసుపు, మిరియాలు మంచి గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాలని స్పష్టం చేసారు. రైతులతో రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేసి గిరిజన ఉత్పత్తులు సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాల నుండి జిసిసి, మాక్స్ కొనుగోలు చేయాలని అన్నారు. రానున్న ఐదేళ్లలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు, 75 వేల ఎకరాల్లో పాత కాఫీ తోటలు పునరుద్ధరణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మాక్స్ సంస్థను బలోపేతం చేయాలన్నారు. ఈ ఏడాది నిర్దేశించిన కాఫీ సేకరణ జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాస పన అధికారి ఎ రమేష్ కుమార్ రావు, కాఫీ సహాయ సంచాలకులు అప్పలనాయుడు, కాఫీ బోర్డు ఎస్ఎల్ఓ రమేష్, ఎఇఓలు, హార్టీకల్చర్ కన్సల్టెంట్లు, ఫీల్డు కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్సులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త




ప్రముఖ సినీనటుడు సోనూసూద్‌కు చెందిన సోనూసూద్ ఫౌండేషన్ వితరణ చేసిన రెండు అంబులెన్సులను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ బుధవారం కలెక్టర్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోనూసూద్ ఫౌండేషన్ రూ.26 లక్షల విలువైన రెండు అంబులెన్సులను అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించారని అయన చెప్పారు. పాడేరు డివిజన్ పరిధిలోని రూడ కోట, రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించాలని అధికారులకు సూచించారు. నిరంతరం అంబులెన్సులు అందుబాటులో ఉండాలని చెప్పారు. అత్యవసర సమయంలో రోగులకు వైద్య సేవలు అందించడానికి వినియోగించాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ బాషా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెంట్ డా.విశ్వమిత్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పాడేరు సబ్ కలెక్టర్

హుకుంపేట ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లా లో ప్రసిద్ధి చెందిన, ప్రముఖ శైవ క్షేత్రం స్వయంబు మత్స్య గుండం మత్స్య లింగేశ్వర స్వామి వారిని బుధవారం పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత్స్య గుండం వద్ద మత్స్య దేవతలను చూసి అచ్చర్య చకితులయ్యారు.ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయతీ సిబ్బంది సబ్ కలెక్టర్‌కు శాలువాతో సన్మానించి, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, పంచాయతీ అధికారులతో మహా శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం దర్శనం, క్యూలైన్‌లు, వానాలు పార్కింగ్ స్థలాలు, రెవిన్యూ, వైద్య, పోలీస్, అగ్నిమాపాక, ఆర్టిసి సిబ్బంది విధుల్లో వుండే స్థలాలను పరిశీలించారు.ఏవైనా సమస్యలు ఉంటే ఉత్సవ కమిటీ సభ్యు లు నేరుగా తన వద్దకు సమస్య తీసుకురావచ్చని సూచించారు. హుకుంపేట సిఐ స్వామి నాయుడు, హుకుంపేట ఆర్ఐ సీతమ్మ, ఆలయ కమిటీ సభ్యులు టి.అప్పారావు, ఉత్సవ కమిటి అధ్య క్షులు ఏం.గోపాల పాత్రుడు, ప్రధాన కార్యదర్శి పి.మత్స్యకొండబాబు, కార్యదర్శి ఏ.ఆనంద్,ఏ బాలయ్య, కోశాది కారి సిహెచ్ హరినాథ్,ప్రోటోకాల్ ఇంచార్జి ఏం సింహచలం నాయుడు, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, వీఆర్ఓ విజయవేణి, సచివాలయం సిబ్బంది సత్యవతి, హరీష్, మోహిని పాల్గొన్నారు.

## బాధితులకు చెక్కుల పంపిణీ



డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

డివిజన్ అటవీశాఖ అధికారి వెంకట్ సంధిప్ రెడ్డి, చెక్కులను పంపిణీ చేశారు. పాడేరులోని అట వీశాఖ కార్యాలయంలో బాధితులకు చెక్కులను అందజేశారు. గతేడాది అక్టోబర్ 17న కిల్లో లక్ష్మి, కిల్లో కేశ్వర రావు, వలజంగి సీత కాఫీ సాగు పనులకు తోటకు వెళ్లారు. ఆకస్మత్తుగా ఎలుగు బంటి వారిపై దాడి చేసింది. ఎలుగు దాడిలో గాయాలపాలై ఆసుపత్రిలో చికత్సల పొందారు. దీనిపై అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ప్రభుత్వం బాధితులకు ఆదుకోవాలనే సంకల్పంతో కిల్లో లక్ష్మి రూ.2లక్షలు, కిల్లో కేశ్వరరావుకు రూ.2 లక్షల పరిహారం చెల్లించగా, వలజంగి సీత రూ.20వేల నగదు చెక్కును పింపిణీ చేశారు. గుంటసీమ పారెస్ట్ సెక్సన్ అధికారి అప్పన్న, సూపరెంట్ విజయ్కుమార్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు సమిష్టి కృషితో పని చేద్దాం..

రంపచోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



రంపచోడవరం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ అధ్యక్షతన ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఈ రంపచోడవరం నియోజకవర్గం విస్తీర్ణంలో అతి పెద్దదని అన్నారు. అటువంటి ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లను నమోదు చేయడంలో కీలక పాత్ర పోషిం చిన కూటమి పార్టీల శ్రేణుల కృషికి కృతజ్ఞతలు తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఓటర్లు సుమారు 4660 ఓట్లుఉన్నాయని ఆమె అన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి ఆధ్వర్యంలో 11 మండ లాల్లో ఉన్న ఎన్డీయే కూటమి పార్టీల నాయకుల సహకారంతో కలిసి తిరిగి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని మీ అమూల్యమైన ఓటును వరుస సంఖ్య ఒకటిపై వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, పట్టభద్రులు ఎన్నికల్లో నాలుగు ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తు చేసి ఈ ఎన్నికల్లో కూడా అందరూ సమిష్టిగా కష్టపడి రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని ఆమె అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు బత్తుల రాజశేఖరం మాట్లాడుతూ అందరూ నా గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల పరిశీలకులు దాడి రత్నాకర్, నియోజకవర్గ పరిశీలకులు చెల్లిబోయిన శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు వంతల రాజేశ్వరి, చిన్నం బాబు రమేష్,శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జిసిసి డైరెక్టర్ గొర్లె సునీత, రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, బిజెపి నాయకులు బుల్లి కొండలు దొర, భారతి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్, ఎన్డీయే కూటమి పార్టీల 11 మండలాల అధ్యక్షులు, కార్యదర్శులలు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలలు, మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త



శాసన మండలి ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. ఉపాధ్యాయ ఎంఎల్సి, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్ని కల ఏర్పాట్లపై అధికారులతో బుధవారం జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుండి ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్నం, విజయనగ రం, శ్రీకాకుళం ఉపాధ్యాయ ఎంఎల్‌సి, గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరుగుతోందన్నారు. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ జరుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.బ్యాలెట్ బ్యాక్సులను విశాఖపట్నం, ఏలూరుకు తరలించి భద్రపరుస్తామని చెప్పారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేస్తారని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. పోస్టర్లు, బ్యానర్లు, ఫెక్సీలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించడానికి 14 మంది నోడల్ అధికారు లను నియమించామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎన్నికల అధికారులు సిబ్బందికి రవాణాకు అవసరమైన రూట్ మ్యాప్, వాహనాలు సమకూర్చాలని సర్వే సహాయ సంచాలకులకు, జిల్లా ట్రాన్స్పోర్టు అధికారులను ఆదేశించారు. పాడేరు డివిజన్ పరిధిలో 5 బోన్లు, రంపచోడవరం డివిజన్లో 7 జోన్లు ఏర్పాటు చేసామన్నారు. ఎన్నికల సిబ్బందికి అధికారులకు ఎన్నికల ప్రక్రియపై శిక్షణ అందించాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్తు, ర్యాంపులు తదితర వసతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎటుటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఏఎస్పీ ధీరజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, డి.ఆర్.ఓ. కెపద్మలత, ప్రత్యేక ఉప కలెక్టర్లు అంబేద్కర్, లోకేష్, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మజీరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నందు సిపిఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, 22 మండలాల తాహశీల్దారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## సెలవుపై వెళ్లిన చోడవరం సబ్ సెక్రటరీ అధికారి

చోడవరం, జనవరి 5, ప్రభాతవార్త

గత కొన్ని రోజులుగా చోడవరం సబ్ ట్రెజరీ అధికారి, సిబ్బంది చేతివాటం ఉండడంతో తీరు మారని సబ్ ట్రెజరీ తీరు అనే శీర్షిక వార్తల్లో ప్రచురితమైనదే జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పెన్షనర్లు ఉద్యోగులు గుసగుసలాడు కుంటున్న తీరు అందరికీ తెలిసినదే ఇదే తరుణంలో సబ్ ట్రెజరీ అధికారి దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడం చర్చనీయాంశం అయ్యింది చర్యలు తీసుకోవలసిన అధికారే సెలవు మంజూరు చేయడం ఇన్చార్జి ఎస్టిఓ ను నియమించకపోవడంతో పెన్షనర్లు ఉద్యోగులు అగమ్య గోచరంలో పడ్డారు. ఇకనైనా అధికారులు తీరు మారకపోతే రాష్ట్రస్థాయి అధికారులకు పెన్షనర్లు ఉద్యోగులు కంప్లైంట్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చినది

## చింతూరులో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



చింతూరు, జనవరి 5, ప్రభాతవార్త

చింతూరులో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. భద్రాచలం లోని నేతాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని డాక్టర్ హేమంత్ కాకర్ల,డాక్టర్ వై.రాజశేఖర్ రెడ్డిలు ప్రారంభిం చారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి లో వైద్యాన్ని అందుబాటులో తేవడమే లక్ష్యంగా తమ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, ఆర్థోపెడిక్ లాప్రేస్కోపిక్ సిస్టం ఏర్పాటు చేశామని, తక్కువ ఖర్చు, తక్కువ కోత, రోగి త్వరగా కోలుకునేలా తమ ఆసుపత్రిలో సేవలు అందించడం జరుగుతుందని వారు మీడియాతో తెలిపారు. సంతలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతం పట్ల వైద్యుల బృందం హర్షం వ్యక్తం చేసింది.

## మోడల్ కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..!

### తాగునీటిఎద్దడి నివారణకు చర్యలు: డిఎల్‌పిఓ కుమార్



కొయ్యూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఫిబ్రవరి 27న జరగనున్న శాసన మండలి ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసిందని, ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన మరుక్షణమే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ పంచాయతీ రాజ్ ఉద్యోగులకు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో ఎస్కెవి ప్రసాద్‌తో కలసి మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు పంచాయతీలలో విస్తృతంగా పర్యటించి, మోడల్ కోడ్ కోడ్ అమలును పరిశీలించారు. కొయ్యూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. రాజేంద్రపాలెం చెత్త నుండి సంపద కేంద్రమును పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై సమీక్షించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే త్రాగునీటి సరఫరాపై పంచాయతీలవారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ నెల12న రాష్ట్రవ్యాప్త మన్యం బందు



చింతూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

టూరిజం పారిశ్రామికవేత్తల సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేరని, ఎస్టీలను కించ పరుస్తూ, 1/70 భూ బాదలయింపు నిషేధ చట్టన్ని సవరణ చేయడానికి ఉన్నా అవకా శాలను అధ్యయనం చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలె క్టర్లకు సూచించడాన్ని నిరసిస్తూ ఈనెల 12న రాష్ట్రవ్యాప్త మన్యం బందకు ఆదివాసీ జెఏసి పిలు పునిచ్చింది. నాయకులు జల్లి నరేష్, మోసం మహేష్, కాకా సీతరామయ్య, బీరబోయిన లక్ష్మణ్, పొడి యం.జోగారావు, కాకా నాగేశ్వరావు, బీరబోయిన సత్యనారాయణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతా దురుద్దేశం.. వీఆర్పీ అవినీతి అవాస్తవం

### దొడ్డవరం గ్రామ ఉపాధి కూలీల ప్రకటన



కొయ్యూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఎన్ఆర్ఈజీఎస్ విఆర్ పి.జుర్రా సత్యనారాయణ పనుల్లో అవినీతికి పాల్పడుతున్నారంటూ కొంత మంది చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని, అంతా దురుద్దేశమేనని మండలంలోని మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామ ఎన్ఆర్ ఈజీఎస్ కూలీలు స్పష్టం చేశారు. వీఆర్పీ జుర్రా సత్యనారాయణ అవినీతికి పాల్పడుతున్నారంటూ, విచారణ జరిపించాలంటూ కొంతమంది డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే పలు మార్లు ఫిర్యాదులు చేశారని, పలుమార్లు విచారణ నిర్వహించారని అయినప్పటికీ వీఆర్పీ ఇటువంటి అవినీతికి పాల్పడినట్టు రుజువు కాలేదని స్పష్టం చేశారు. అయినా పదే పదే కక్షపూరితంగా వీఆర్పీపై ఆరోపణలు చేస్తున్నారన్నారని ఉపాధి కూలీలు జనుమూరు శ్రీను,, చెదల నడిపబ్బాయి, మడపల వెంక టేష్, సాగినభారతి మడపల నూకరాజు తదితరులు తెలియపరిచారు. విఆర్ పి.జుర్రా సత్యనారాయణ మాట్లాడుతూ తనను కొంతమంది లంచం డిమాండ్ చేశారని, తన వద్ద ఆడియో క్లిప్పింగులు కూడా ఉన్నాయని, తను లంచం ఇవ్వకపోవడంతో ఇలా పదే పదే ఆరోపణలు చేస్తున్నారని వివరించారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.శంకర్రావు, సభ్యులు



పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మాన్యాప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు, కమీషన్ సభ్యులు బుదవారం దర్శిం చుకున్నారు. కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకర్రావు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు స్వాగతం పలి కారు. అమ్మవారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని చైర్మన్ అందజేశారు. ఎస్టీ కమిషన్ చైర్మన్, బృందం సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రాజు, ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, సభ్యులు శాలువాలు కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. కమీషన్ సభ్యులు లిల్లీ సురేష్, డా.తమర్భా నరసింగరావు, కమీషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగుపై దృష్టి సారించి ముందస్తు సమాచారం అందించాలి



హుకుంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గ్రామాలలో గంజాయి సాగు, గంజాయి రవాణా, అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి సారించి ముందస్తు సమాచారం అందించాలని పాడేరు డిఎస్పి, షేక్ సహబాజ్ అహ్మద్ గ్రామ మహిళా పోలీసులను ఆదేశించారు. బుధ వారం పాడేరు, హుకుంపేట మండలాలకు చెందిన గ్రామ మహిళ పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గంజాయి సాగు మరియు గంజాయి రవాణా పైనే కాకుండా జూదం, బెల్ట్ షాపులు, నాటుసారవిక్రయం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన తక్షణం సమాచారం అందిం చాలని కోరారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు అపరిచిత వ్యక్తులు సంచారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా తగు చర్య నిమిత్తం సమాచారం ఇవ్వాలన్నారు. పాడేరు సీఐ దీనబంధు మరియు హుకుంపేట సిఐ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## క్రీడా కారుడుకి ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్



పాడేరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

గిరిజన క్రీడాకారులను ప్రోత్స హిస్తామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రన్నిం గ్లో మరిన్ని విజయాలు సాధిం చాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డుంబ్రిగుడ మండలం గేదెల బంద గ్రామానికి చెందిన అథ్లెటికి క్రీడా కారుడు చెట్టి లోహిత్కు కలెక్టర్ కార్యాయంలో బుధ వారం ఆర్థిక సహాయంగా అందించారు. లోహిత్ ఈనెల 9న విజయవాడలో జరుగుతున్న జాతీయ క్రీడల్లో పాల్గొనడానికి వెళుతున్నారు. అరకు వ్యాలీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువు కొనసాగిస్తూ ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ స్థాయి పరుగుల పోటీలలో పాల్గొనని 35 గోల్డ్ మెడల్స్ సాధించానని లోహిత్ చెప్పారు. క్రీడా కారుడు తండ్రి సంజీవ్ జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఇంకుడు గుంటలు లక్ష్యంలను పూర్తి చేయండి.. ఏ.పి.ఓ రెడ్డిబాబు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఇంకుడు గుంటల లక్ష్యంను మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని ఏ.పి.ఓ రెడ్డిబాబు ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నీకల్ అసిస్టెంట్స్‌కు సూచించారు. బుధవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో వారాంతపు ప్రగతిపై సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏ.పి.ఓ మాట్లా డుతూ 100 రోజులు పని, దినసరి వేతనం రూ.300లు పనిని కల్పించాలని అన్నారు. ఫారమ్ ఫండ్స్ పనులు మార్చి నెలాఖరుకు పూర్తి అవ్వాలన్నారు. 2025..26 సం.లో జీడిమామిడి, మామిడి, కొబ్బరి, పామాయిల్ తోటలు పెంపకాలకు ఆశక్తి ఉన్న గిరిజన రైతులు వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏ.పి.ఓ రెడ్డిబాబు, ఇ.సి.డి. రాజబాబు, టి.ఏలు బి.రామలక్ష్మి, వై.రామశ్రీను, ఎస్.తులసి తేజస్వని, కె.లోవకుమారి, యు.దుర్గా శ్రీను, జి.రాజబాబు, కె.వీర వరలక్ష్మి, కెరామలక్ష్మి, 20 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## భారీ లోడు వాహనాలను అడ్డుకున్న స్థానికులు

మాకవరపాలెం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మాకవరపాలెం-తాళ్లపాలెం రోడ్డులో ఆన్ రాక్ వెళ్లే వాహనాలు భారీ లోడుతో వెళ్లడంతో రోడ్డు పడవడంతో పాటు ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాలు అడ్డుకున్న స్థానికులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు బీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాతూ అనరాక్ (పయనీర్ )పరిశ్రమకు వెళ్లే హెవీ వెహికల్స్ వలన శెట్టిపాలెం, భీమబోయినపాలెం, జెడ్.గంగవరం గ్రామ ప్రజలు గత కొన్ని రోజులుగా అనేక ప్రమాదాలకు గురుఅవుతున్నారన్నారు. ఈ మధ్య కాలంలో సుమారు 25 ప్రమాదాలు జరిగాయి ఇదే విష్యాన్ని పలుమార్లు కంపెనీ దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి స్పందన లేదన్నారు.నవంబర్ నెలలో శెట్టిపాలెం శివారు రాజుపేట(వెంకన్నపాలెం)లో ఈ అనరాక్ వెళ్లే లారీలు వలన ప్రమాదానికి ఇద్దరు యువకులు మరణించడం జరిగిందన్నారు. ప్రమాదాలు వలన కొన్ని కుటుంబాలు రోడ్డునా పడి దిక్కుతోచని స్థితిలో వున్నారు. అన్ రాక్ కంపెనీ లారీలు నుంచి వచ్చే పొల్యూషన్ వలన చుట్టుపక్కల వున్నా ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయి. హెవీ వెహికల్స్ వలన రెగ్యులర్గా రోడ్లు పాడుయిపోయి గుంతలు పడడం కూడా జరుగుతుందన్నారు. మూడు గ్రామాల ప్రజలు యొక్క పిలుపు మేరకు నాయకులు ప్రజలు కలిసి వాహనాలను ఆపడం జరిగింది. మాసమస్యలు కంపెనికి, ప్రభుత్వానికి తెలియాలని ఈ రోజు ఈ కార్యక్రమం చేయడం జరిగింది.ఇది రాజకీయ పార్టీలకు సంబందించిన సమస్య కాదు శెట్టిపాలెం భీమబోయినపాలెం జెడ్.గంగవరం గ్రామాల ప్రజలు సమస్యలు పరిష్కరించాలని డిమాడచేసుతున్నారు.కార్యక్రమంలో అధిసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## గవరవరం పాఠశాలను సందర్శించిన డీఈవో

చోడవరం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి బుధవారం చోడవరం మండలం గవరవరం ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయుల తోనూ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తగు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులకు సూచనలు చేస్తూ జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే రానున్న వార్షిక పరీక్షలు నేపథ్యంలో అన్ని తరగతులు విద్యార్థులకు సూచనలు చేశారు. అలాగే జిల్లా క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో మాట్లాడారు. గత ఏడాది జిల్లాలో రెండో ర్యాంకు సాధించినందుకు హెచ్ఎంను ఉపాధ్యాయులను అభినందిస్తూ రానున్న పరీక్షల్లో కూడా మొదట ర్యాంకు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తుండగా 540 కిలోలు రేషన్ బియ్యం పట్టివేత

### దూసరపాములో ఇంటిలో మరో 300 కిలోలు -రెండు ప్రాంతాల్లో 840 కిలోలు

### బియ్యం పట్టుకొన్న రెవిన్యూ అధికారులు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



బుధవారం రాత్రి రాజవొమ్మంగి, దూసరపాము గ్రామాల్లో రెవిన్యూ అధికారులు తనిఖీల్లో 840 కిలోలు రేషన్ బియ్యాన్ని పట్టుకొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి నుండి బడదనాంపల్లి గ్రామం వైపు ఆటోలో 540 కిలోలు రేషన్ బియ్యంను తరలిస్తుండగా రాజవొమ్మంగి డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా, వీఆర్వో గొర్లె సూర్యాకాంతం పట్టుకున్నారు. బడదనాంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రేషన్ కార్డుదారులు నుండి కొనుగోలు చేసి తన సొంత ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా తెలిపారు. బియ్యాన్ని తూకం వేయించి, మధ్యవర్తులు సమక్షంలో పంచానామా అనంతరం కేసు నమోదు చేసి బియ్యాన్ని జడ్డంగి యం.ఎల్.ఎస్ గోడౌన్‌కు తరలించి, ఆటోను పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరుగుతుందని కరీముల్లా అన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు గొర్లె సూర్యా కాంతం, రామదాసు, నాగేశ్వరరావు మధ్యవర్తులు పాల్గొన్నారు. దూసరపాము గ్రామంలో ఆర్. ఐ చెల్లయ్యమ్మ, వీఆర్వో అన్నిక శ్రీనివాస్ కలిసి పోతురాజు అనే వ్యక్తి ఇంటిలో నిల్వ ఉంచిన సుమారు 300 కిలోలు రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. మధ్యవర్తులు సమక్షంలో పంచనామాను నిర్వ హించి బియ్యాన్ని జడ్డంగి గోడౌన్‌కు తరలిస్తున్నట్లు ఆర్.ఐ. చెల్లయ్యమ్మ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ. చెల్లయ్యమ్మ, వీఆర్వో అన్నిక శ్రీనివాస్, సర్వేయర్ రాంబాబు పాల్గొన్నారు.

## బోర్నగూడెంలో సిఆర్పీ సతీష్‌కు సన్మానం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రిపబ్లిక్ డే సందర్భంగా రంపచోడ వరంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ నుండి బోర్నగూడెం కాం ప్లెక్స్ సిఆర్పీ చవల సతీష్ బిటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కె.సింహాచలం, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి చేతులు మీదుగా విశిష్ట పురస్కారాన్ని అందుకొన్న విషయం తెలిసిందే. ఈనే పథ్యంలో బుధవారం బోర్న గూడెం గిరిజన సం క్షేమ ఆశ్రమోన్నత పాఠ శాలలో ప్రధానో పాధ్యాయులు యం. రమేష్‌బాబు అధ్యక్ష తన జరిగిన కార్యక్ర మంలో ఉపాధ్యాయు లు సిఆర్పీ సతీష్‌ను శాలువా కప్పి పూల మాలలు వేసి నూతన వస్త్రాలను అందించి సత్కరించారు. మం డల విద్యాధికారులు, కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులు సహా కారంతో ఈ పుర స్కారం వచ్చిందని సన్మానగ్రహీత సతీష్ అన్నారు. ప్రధానో పాధ్యాయులు రమేష్ బాబు, ఉపాధ్యాయు లు కోటేశ్వర రావు, దుంపా వర ప్రసాద్, విజయబాబు, బొడా రపుకృష్ణ, సతీష్, రా జుబాబు, ధర్మరాజు, పాండు, జ్యోతి, రాఘవ, సుశీల, అ ధ్యాపకేతర సిబ్బం ది, 303 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1.
8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్,
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
1. శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఎ. ఆది శేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం-530001.
2. శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఎ. ఆది శేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజపురం, విజయనగరం-535002.
3. శ్రీ అరసాడ ఆది శేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం-530001.
4. శ్రీ అరసాడ ఆది శేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజపురం, విజయనగరం-535002.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం - జారీ చేసిన 03-02-2023 నాటి నోటీసు మరియు తేది. 12.05.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 12.05.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధి, జోన్-V, అల్లిపురం, నరసింహనగర్, రైతు బజారు, వార్డు నెం.34, సర్వే నెం.538/6 & 7, ప్లాట్ నెం.11, డోర్ నెం.45-57-12/4, 'ఎస్పీ సౌధ' మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.202. ఆస్తికి హద్దులు (స్థలం/భూమి): తూర్పు: ఫ్లాట్ నెం.10 లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహ టవర్స్), పడమర: రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.12ఎ లోని ఆస్తి, దక్షిణం: రోడ్డు. ఆస్తికి హద్దులు (ఫ్లాట్): తూర్పు: బహిరంగ ప్రదేశం, పడమర: బహిరంగ ప్రదేశం, ఉత్తరం: బహిరంగ ప్రదేశం, దక్షిణం: వరండా, లిఫ్ట్ & మెట్లు తరువాత ఫ్లాట్ నెం.201.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా రూ.37,71,061.00 (అక్షరాల ముప్పై ఏడు లక్షల డబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్ముల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది: 16.01.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలుపుకు కృషి చేద్దాం..

### తణుకు నియోజక వర్గ పరిశీలకులు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త

ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభ ద్రుల ఎంఎల్సీ అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలనీ ఆరుకు పార్లమెంట్ అధ్యక్షులు తణుకు నియోజక వర్గ పరిశీలకులు రాష్ట్ర జీసీసీ చైర్మన్. కిడారి శ్రావణ్ కుమార్ తణుకులో ఇంటిటికీ తిరుగుతూ పట్ట భద్రుల ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖరాం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తనుకు ఇంటింటా తిరిగి రాష్ట్ర జిసిసి చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. చైర్మన్ శ్రావణ్ కుమార్ వెంట తణుకు నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు 'సిరిపురం' పరామర్శ



కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని సిరుసువాడ, పారాపురం గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం పరామర్శించారు. సిరుసువాడ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ క్రీయాశీలక సభ్యులు చంగళ హిమగిరి తాతయ్య చంగళ మిన్నారావు మరణించారు. విషయాన్ని తెలుసుకున్న సిరిపురం తేజేశ్వరరావు హిమగిరి కుటుంబ సభ్యులను కలిసి మృతుడు మిన్నారావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.అలాగే పారాపురం గ్రామంలో ఇటీవల రాకోటి జోగారావుతో పాటు లండ లచ్చుము అనే వ్యక్తి మృతి చెందారు. సిరిపురం తేజేశ్వరరావు గ్రామాన్ని సందర్శించి మృతి చెందిన వ్యక్తుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం ఇరువురి కుటుంబ సభ్యులను కలిసి విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఇరు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ పరామర్శల్లో సిరిపురం తేజేశ్వరరావు వెంట వెంట పాతపట్నం, కొత్తూరు మండలాల బిజెపి అధ్యక్షులు పడాల షన్ముఖరావు, బూరాడ భాస్కరరావు, సిరిసువాడ గ్రామ సర్పంచ్ వి.పోలినాయుడు, ఎంపీటీసీ చంగళ దివ్య గ్రామపెద్దలు చంగళ జగన్నాథం, వెంకటరావు, పార్టీ క్రీయాశీలక సభ్యులు పొగిరి రవి, కాపల దమయంతి, యందవ రవికుమార్, గోపాలకృష్ణ, అప్పలరాజు, పారాపురం గ్రామం బిజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు యందవ తులసీ, కొత్తూరు గ్రామ బూత్ అధ్యక్షులు రేగేటి భాస్కరరావు, ఉపాధ్యక్షులు తూత శంకరరావు, స్థానిక ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

# దట్టమైన పొగ మంచుతో వాహన చోదకులు ఇబ్బందులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త;



సంతబొమ్మాళి మండలం అంతటా పొగమంచు దుప్పటిలా కప్పేసింది. బుధవారం తెల్లవారి జామున పొగమంచు దట్టంగా పడింది. ఇంతకు ముందెన్నడు పొగ మంచు ఇంత దట్టంగా పడిన దాఖలాలు లేవు. ఎదుట ఉన్న వారు సైతం కనబడని విధంగా పొగమంచు కురవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వాహన చోద కులు మరింత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దట్టంగా అలము కున్న ఈ మంచు వల్ల కనీసం 100 మీటర్లు దూరంలో ఉన్న వ్యక్తులు కనిపించని పరిస్థితి ఏర్పడింది. అలాగే రహదారులపై తిరిగే వాహ నాలు హెడ్‌లైట్లు వెలుగులో సైతం ముందు వాహనాలు కనపడని దుస్థితి నెల కొంది. గ్రామీణ రహదారులు సంతబొమ్మాళి-బోరుభద్ర, మేఘవరం, ఉద యపురం, నౌపడ, రాజపురం, సున్నాపల్లి రమదారులలో పరిస్థితి మరింత దారుణంగా కనిపించింది. దాదాపు ఉద యం 8.30 గంటల వరకు ఈ మంచు దుప్పటి కప్పేయడంతో సూర్యుడు కనిపించలేదు. పొగ మంచు దట్టంగా పడడం వల్ల అపరాల పంటలు, జీడి, మామిడి తోటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు అంటు న్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పూత దశలో ఉన్న పంటలు, తోటలకు అపార నష్టం కలుగుతుంది.

# గుండెపోటు లక్షణాలపై పోస్టర్లు ఆవిష్కరణ



సీతంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గుండెపోటు వచ్చే ముందు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గుండెపోటు లక్షణాలు అనుమానం కలిగినప్పుడు సమీపం లో ఉన్న ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. దీనిపై పూర్తిస్థాయి అవగాహన కలిగే విధంగా ఉండడానికి వీలుగా పోస్టర్ల రూపంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూజీనిక్స్ హెయిర్ సైన్సెస్ ప్రసిద్ధి

టెక్కలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

యూజీనిక్స్ హెయిర్ సైన్సెస్, హెయిర్ రీస్టోరేషన్‌లో స్వర్ణ ప్రామాణికంగా స్థాపించబడింది. ఇది క్రికెట్ దిగ్గజాలు, అంతర్జాతీయ క్రీడాకారులు, బాలీవుడ్ ప్రముఖుల నమ్మకాన్ని పొందింది. ఢిల్లీ-ఎన్‌సీ ఆర్, ముంబై, హైదరాబాద్, భువనేశ్వర్‌లో ఆధునిక క్లీనిక్‌లు ఉన్న యూజీనిక్స్ హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ సొల్యూషన్స్ కోసం ప్రధాన గమ్యం అవుతుంది. ఇది శాస్త్రీయ నిపుణతతో కళాత్మక దక్షతను సమ్మిళితం చేస్తోంది. లెజెండ్స్‌తో చేరండి-క్రికెట్ ఎలైట్ నమ్మకంతో ఎంచుకున్న బ్రాండ్ క్రికెట్ దిగ్గజాలు మహ్మద్ షమీ, రవిశాస్త్రి, మహ్మద్ అజారుద్దీన్, మైఖెల్ బేవెన్ తమ నమ్మకాన్ని యూజీనిక్స్‌పై ఉంచారు.

# ఏపీఎస్ ఆర్టీసీ పలాస, టెక్కలి డిపోల ఆధ్వర్యంలో మహాకుంభమేళ యాత్ర

## ఏడు రోజుల యాత్రలో ఏడు పుణ్యక్షేత్రాల దర్శనం




సోంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరగుతున్న మహా కుంభమేళాకు దేశ నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. గత నెల 13న ప్రారంభం అయిన కుంభమేళాలో కనివిని ఎరుగని రీతిలో భక్తులు పాల్గొంటు నా్రు. మహాశివరాత్రి వరకు ఈ ఆధ్యాత్మిక సంబరాలు కొనసాగనున్నాయి. 45 రోజుల పాటు కొనసాగే కుంభమేళా కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు తరలి వస్తున్నారు. 144 ఏండ్లలో ఒకసారి వచ్చే మహాకుంభమేళాలలో ఖచ్చితంగా పాల్గొనాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రయాగ్‌రాజ్‌కు బయల్దేరుతున్నారు. ఇందులో భాగంగా ఏపీఎస్ ఆర్టీసీ టెక్కలి, పలాస డిపోల నుంచి మహాకుంభమేళ యాత్ర కొరకు సూపర్ లగ్జరీ బస్సులు వేసినట్లు పలాస డిపో మేనేజర్ చరవాణి ద్వారా తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏపీఎస్‌ఆర్టీసీ టెక్కలి, పలాస డిపోల నుంచి మహాకుంభ మేళా యాత్రకు ఈ నెల 12వ తేదీన బుధవారం సూపర్ లగ్జరీ బస్సులు మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరి నేరుగా ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాకు వెళ్లి అక్కడ స్నానం, దర్శనం అనంతరం బయలుదేరి తిరుగు ప్రయాణంలో కళ్యాణదేవి ఆలయం, త్రివేణి సంగమం, శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి (జ్యోతిర్లింగం), శ్రీకాశి అన్నపూర్ణ విశాలాక్షి (శక్తిపీఠం), బుద్ధగయ (బుద్ధుడు జ్ఞానోద యం పొందిన మహా బోధ ఆలయం), గయ (శ్రీవిష్ణు పాద ఆలయం, శ్రీమంగళ గౌరీ ఆలయం శక్తిపీఠం) కోణార్క్ (శ్రీసూర్యనారాయణస్వామి ఆలయం) పూరి (శ్రీజగన్నాధస్వామి ఆలయం), భువనే శ్వర్ (శ్రీలింగరాజస్వామి దేవాలయం) ఏడు రోజుల యాత్రలో ఏడు పణ్యక్షేత్రాల దర్శనం చేయబడునని ఇందు నిమిత్తం ఒక్కొక్కరికి ప్రయాణపు టికెట్ అల్పాహారం, భోజనంతో కలిపి ఏడు రోజులకు రూ.9500 నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై మరిన్ని వివరాల కొరకు డిఎం టెక్కలి 9959225611, డిఎం పలాస 9959225610, ఎఎంటి టెక్కలి 7382923311, ఎఎంటి పలాస 7382924758, డిఎంఈ పలాస 9110371033 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

సీతంపేట, పిబ్రవరి 5 ప్రభాతవార్త



అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవ గాహన కల్పించడం జరిగిందని పాల కొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు తెలిపారు. బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అగ్నిప్రమాదాలు సంభవించేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదంలో చిక్కుకోకుం డా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, అప్ర మత్తం చేశారు. గృహ సముదాయంలో వంటకు ఉపయోగించే లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ వినియో గం, నిర్వహణ మీద అవగాహన కల్పించారు. వివిధ రకాల అగ్నిప్రమాదాలను నివారించే పద్ధతులు తెలిపారు. హెచ్ఎం బి.అరుణజ్యోతి, ఉపాధ్యాయులు ఎల్.ఇందుమతి, కె.నిర్మల, కె.గౌరీశ్వరి, జి.రాజేశ్వరి, ఎస్.లక్ష్మి, పి.గాయత్రి, జె.సుధాశాంతి, కె.భవానీ, పి.గౌతమి, ఎస్.పార్వతి, కె.జయ, మంజులత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలన



కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

బుధవారం బొగాబెణి పంచాయతీ సొన్నేడు చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ వి.తిరుమలరావు పరిశీలించడం జరిగింది. 112 మంది వేతనదారులకు సమయపాలన పాటించి, వేతనరేటు పెరిగే విధంగా పని చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఎఫ్ఎ ఋషి హాజరయ్యారు.

# గోశాలను సందర్శించిన ఎంపీపీ

కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కంచిలి మండలం కేశరపడ గ్రామంలో ఉన్న ఇప్పిలి సురేష్ యొక్క గోశాలను ఎంపీపీ పైల దేవదాసురెడ్డి సందర్శించారు. అతను బి.కాం చదివి నిరుద్యోగిగా ఉండడం వలన జీవనోపాధి వెతుక్కుంటూ ఆవుల ఫారంను ఎంచుకున్నాడు. చక్కగా 12 ఆవులను పెంచుకుంటూ రోజుకి 90 నుంచి 100 లీటర్ల పాలును స్వీకరించి, పాలకేంద్రానికి అమ్ముతున్నాడు. అతనికి లాభసాటిగా ఉందా అని అడుగగా 50 శాతం ఖర్చులు పోను 50శాతం లాభాలు ఉన్నాయని చెబుతున్నాడు. నిరుద్యోగులగా ఉన్న యువత కూడ పైన తెలిపిన జీవనోపాధి విధానాన్ని ఆదర్శంగా తీసుకుంటారని కోరారు.

# బిసి వెల్ఫేర్ హాస్టల్ సందర్శన



కంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కంచిలి బిసి వెల్ఫేర్ హాస్టల్‌ను బుధవారం రాత్రి ఎంపీడీఓ తిరుమలరావు, ఎంఈఓ శివరాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో టాయిలెట్స్, బాత్‌రూమ్‌లు, విద్యార్థులు నివాసం ఉంటున్న గదులను పరిశీలించారు. రాత్రి భోజనం కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారి విద్యా ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే పదో తరగతి పరీక్షలు గూర్చి పలు సూచనలు చేశారు.

# జిల్లా బెంతు ఒరియా సంఘ అధ్యక్షుడుగా రజనికుమార్ దొళాయి

కవిటి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా బెంతు ఒరియా అధ్యక్షుడుగా శ్యాంపురియా ఉండేవారు. ఆయన కీర్తిశేషులు అయినందున ఆయన స్థానంలో కొత్తగా బెంతు ఒరియా కుల సంఘం అధ్యక్షుడుగా రజని కుమార్ దొళాయి, ఉపాధ్యక్షులుగా ఢిల్లీ మజ్జి, సెక్రటరీగా గంగాధర్ సాహు, గౌరవ అధ్యక్షులు గా మోహన్‌సాహులను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెంతు ఒరియా పెద్దలు దేవరాజు సాహు, భాస్కర్ దొళాయి, మేఘనాథ్ బిసాయి, శివ బిసాయి, బృందావన, కృష్ణ బిసాయి, భిలాయి పెద్దలు జగబందు సాహు, విశాఖపట్నం పెద్దలు సోవకోరో సాహు, పెద్దలు పాల్గొన్నారు.

# గీత కార్మికుల మద్యం షాపులకు నాలుగు దరఖాస్తులు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గీత కార్మికులకు కేటాయించిన మద్యం దుకాణాలకు నాలుగు ధరఖాస్తులు వచ్చినట్లు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీకి రెండు ధరఖాస్తులు, మండలానికి ఒకటి, కవిటి ఒకటి ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మొత్తం 3 దుకాణాలకు గాను 4 ధరఖాస్తులు రాగా ఈ నెల 7న లాటరీ తీస్తారని చెప్పారు.

# నేటి నుంచి అంతర్‌రాష్ట్ర మహిళా క్రికెట్ టోర్నమెంట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

స్థానిక సురంగిరాజా మైదానంలో అంతర్‌రాష్ట్ర మహిళా క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 6 నుంచి 7 వరకు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఐసీసీ క్లబ్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరగనున్నాయి. శ్రీకాకుళం మరియు ఒరిస్సా జట్లు మధ్య మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# అవినీతికి ఉపాధి

## బోగస్ మస్టర్లు... చేసిన పనికన్నా అదనంగా నమోదు -పనికి వస్తే వారానికి రూ.100, రాకపోతే రూ.750 వసూళ్లు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండలంలో ఉపాధిహామీ పథకం అవినీతిమయమైంది. మండల ఉపాధిహామీ ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లుతో క్షేత్రస్థాయి సిబ్బంది కుమ్మక్కై అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మస్టర్లలో మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. పనికి వచ్చే వారి నుంచి రూ.100, రాని వారికి మస్టర్ వేసి రూ.750 వసూలు చేస్తున్నారు. కూలీలు చేసిన పనికన్నా ఎక్కువ చూపి వారికి అదనంగా లబ్ధి చేకూరుస్తూ అందులో వారు కొంత మొత్తం మింగేస్తున్నారు. కొన్నిచోట్ల ఇతర ప్రాంతాల్లో ఉన్న వలస కూలీలకు ప్రైవేటు ఉద్యోగుల పేరుతో జాబ్‌కార్డులు జారీ చేసి వారు పనులకు హాజరవుతున్నట్లు చూపి జేబులు నింపుకుంటున్నారు. ఇక కుటుంబంలోని కొందరు పనికి వచ్చి కొందరు రాకపోతే రాని వారికి కూడా మస్టర్ వేసి వారినుంచి రూ.500 వసూలు చేస్తుండగా అసలు గ్రామాల్లో లేని కొందరికి మస్టర్లు వేసి అలాంటి వారి నుంచి పడిన కూలీలలో సగం వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రతి వారం కోట్లాది రూపాయలు బొక్కేస్తున్నారు. అందులో స్థానికంగా పెత్తనం చేసే అధికార పార్టీ నేతకు కొంత ముట్టజెబుతున్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పర్యవేక్షించే అధికారులకు వాటాలు ఇస్తున్నారు. సామాజిక తనిఖీలు జరిగినప్పుడు అధికారులు కూడా మామూళ్లు ఇచ్చి మమ అనిపిస్తుండడంతో సిబ్బంది వసూళ్ల పర్వానికి అడ్డు అదుపు లేకుండా పోయిందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

### కొలతల్లో కిరికిరి..

వాస్తవ లెక్కల ప్రకారం రోజువారీ చాలా ప్రాంతాల్లో చేసిన పనికి 150 నుంచి 180 రూపాయల వరకు కూలి వస్తుండగా అదనపు కొలతలు చూపి రూ.250 నుంచి 280 వరకు వచ్చేలా సిబ్బంది చేస్తున్నట్లు సమాచారం. అలా చేసిన పని కన్నా కూలీలకు వారానికి అదనంగా ఆరేడు వందల వస్తుండడంతో వారి నుంచి రూ.200లు వసూలు చేస్తున్నారు. చేసిన పని కన్నా ఎంతో కొంత తమకు కూడా అదనంగా వస్తుండడంతో కూలీలు చాలా ప్రాంతాల్లో కిమ్మనకుండా సిబ్బంది అడిగిన మొత్తం ఇస్తున్నట్లు సమాచారం. అక్కడక్కడా ఎవ్వరైనా ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు పంపాలని సిబ్బంది చెబుతున్నట్లు తెలుస్తోంది.

# 10న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## విద్యార్థులకు మాత్రలు వేయించాలని కలెక్టర్ ఆదేశం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకు నులిపురుగల నిర్మూలన మాత్రలు ఈ నెల 10న పక్కాగా వేయించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వివరిం చారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 10న డీ-వార్మింగ్‌డే, 17న మాప్ అప్‌డే కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. 17వ తేదీన మాప్‌అప్ కార్యక్రమంలో వివిధ కారణాల రీత్యా మాత్రలు వేసుకోని వారిని గుర్తించి ఆరోజు మాత్రలు వేయించడం జరుగుతుందని వివరించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుంచి రెండేళ్ల వరకు పిల్లలకు సగం మాత్ర, 3 నుంచి 19 ఏళ్ల వరకు గల విద్యార్థులతో పాటు పాఠశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా మాత్రలు వేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తర్వాత ప్రతి విద్యార్థికి ఒక మాత్రను వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో నమిలి తినిపించాలని పేర్కొన్నారు. అలాగే చేతలు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు మాత్రలు పంపిణీ చేసేందుకు ఆయా పిహెచ్‌సీలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ చిన్నారులు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 4,46,982 మందికి మాత్రల పంపిణీ చేయాల్సి ఉండగా ఐదు లక్షలకు పైగా మాత్రలు సిద్దంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, డిఎంహెచ్ఓ టీవీ బాలకృష్ణ, ఐసీడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, డీఈఓ తిరుమల చైతన్య, డీపీఎంఓ బి.రవీంద్ర, డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆముదాలవలస, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సోషల్ సొసైటీ ట్రాన్స్‌ఫర్మేషన్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. మండలంలో దూసి గ్రామంలో యూనియన్ బ్యాంక్, ఎస్ఎస్‌టి ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ టోల్‌ఫ్రీ నెంబర్ 1930, పిఎంజెజెవై, పీఎంఎస్‌బివై ఇన్సురెన్స్ కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్‌మెంట్ టోల్ ఫ్రీ నెంబర్ 1448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించి ప్రజలను, గ్రామీణులను సైబర్ నేరాలకు గురి కాకుండా చూడవల్సిన బాధ్యత మనందరిపై ఉందని గ్రామాల్లో ఉన్న మహిళలకు అవగాహన కల్పించారు. ఏటిఎం కార్డుల వల్ల కలిగే లాభాలను, ఉపయోగాలను ప్రజలకు వివరించారు. పీల్డ్ అసిస్టెంట్ కె.సంతోష్‌కుమార్, జిల్లా కోఆర్డినేటర్ ఎ.హరినాథ్, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పీయూసీ కమిటీ ఛైర్మన్ కూనకు శుభాకాంక్షలు



ఆముదాలవలస, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ (పీయూసీ) ఛైర్మన్‌గా ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఎంపిక కావడం పట్ల పలువురు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న రవికుమార్‌కు ఇటువంటి బాధ్యతను అప్పగించడం వలన ఎంతో బాధ్యతతో పని చేస్తారని తెలియజేశారు. పీయూసీ ఛైర్మన్‌గా రవికుమార్ ఎంపిక చేయడం పట్ల మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కాలింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, జిల్లా పార్లమెంటరీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ చాపర సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ఈ బాధ్యతను అప్పగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

# టెన్త్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతిలో వెనుకబడిన గిరిజన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, గురుకుల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ డి, ఈ గ్రేడ్ విద్యార్థులు సీ గ్రేడ్‌లో చేరడానికి ప్రత్యేక తర్ఫీదు సబ్జెక్టు టీచర్లు ఇవ్వాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు దత్తత తీసుకోవాలన్నారు. స్టడీ అవర్ పక్కాగా నిర్వహించాలన్నారు. టెన్త్ ఉత్తీర్ణతలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పాఠశాలకు ప్రోత్సహక బహుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నబాబు, డిడి అన్నదొర, ఉప విద్యాశాఖ అధికారి కె.ఆర్.ఏ.టి.డబ్ల్యూ.ఓ మంగవేణి, కార్యాలయ పర్యవేక్షకులు దేశ్, ఎఎంఓ కోటిబాబు, రాములమ్మ, పాలక నారాయణుడు, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ దొంగలపై ప్రత్యేక నిఘా

వీరఘట్టం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలో పెట్రోల్ దొంగలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై జి.కళాధర్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ నెల 5వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన పెట్రేగిపోతున్న పెట్రోల్ దొంగలు అన్న కథనానికి ఆయన తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే తనకు ఇదే విషయంపై సమాచారం ఉందని, దీనిపై తమ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. మెయిన్‌రోడ్డుతో పాటు రాత్రిపూట వీధుల్లో కూడా గట్టి నిఘా ఉన్నప్పటికీ ఇక నుంచి ప్రత్యేకంగా తమ సిబ్బందితో పెట్రోలింగ్‌ను విస్తృతం చేసే దిశగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించామని, ఇకపై అటువంటి చిల్లర దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

### పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు

మండల కేంద్రం వీరఘట్టంలో పలు చోట్ల సీసీ కెమెరాలను ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ విజినగిరి చంద్రశేఖర్, కానిస్టేబుల్ కొండగొర్రె గణేష్‌లు విస్తృతంగా శ్రమించి వీటిని ఏర్పాటు చేశారు. మెయిన్‌రోడ్డులోని ముఖ్యమైన కూడలితో పాటు పలు వీధులను అనుసంధానం చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. చలివేంద్రికు వెళ్లే రహదారిలోను, గౌడవీధి, బర్నాలవీధి, జంక్షన్‌లతో పాటు పొల్ల వెళ్లే దారిలోనూ కొట్టు గుమ్మడ, గడగమ్మ గ్రామాలకు వెళ్లే జంక్షన్‌లోను, ఇంకా పలు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. వీటి వల్ల నేరగాళ్లను పట్టుకునేందుకు వీలు కలగడంతో పాటు, నేరాలు అదుపుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్సై అన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# యధావిధిగా పాఠశాలను కొనసాగించండి

## జేసీని విన్నవించిన పివిఆర్‌పురం గ్రామస్తులు




వీరఘట్టం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలోని పివిఆర్ పురం గ్రామంలో కొనసాగుతున్న యూపీ స్కూల్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ బుధవారం పార్వతీపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కు గ్రామ ప్రజలు విన్నవించారు. తమ గ్రామంలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రస్తుతం పాఠశాల కొనసాగుతుందని అయితే తాజా ప్రభుత్వ నిబంధనలతో తమ గ్రామంలోని పాఠశాలను ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఇలా అయితే తమ పిల్లలకు ఇబ్బందులు తప్పవని వారు జెసి దృష్టికి తీసుకు వెళ్లారు. 6, 7, 8 తరగతులు ఎత్తివేస్తే సుదూర ప్రాంతాలలో ఉన్న బిటివాడ హైస్కూల్‌కు లేదా వీరఘట్టం హైస్కూల్‌కు వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా తమ గ్రామంలోనే ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు పాఠశాలను కొనసాగేలా చర్యలు తీసుకోవాలని జెసిని వారు కోరారు. ఇందుకు జెసి సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ ఉదయం జగన్మోహన్‌రావుతో పాటు గ్రామస్తులు తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## నేతలను పరామర్శించిన ఎమ్మెల్యే అదితి

విజయనగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి



టీడీపీ సీనియర్ నేతలను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు బుధవారం పరామర్శించారు. సీనియర్ నేత, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు సోదరుడు కిమిడి సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ తల్లి సావిత్రమ్మ కూడా ఇటీవలే మృతి చెందారు. ఈ నేపథ్యంలో అదితి గజపతి రాజు బుధవారం రేగిడిలో కిమిడి కళా వెంకట్రావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పార్వతీపురంలో ద్వారపురెడ్డి జగదీష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా నేతలను, వారి కుటుంబ సభ్యులను అదితి గజపతి రాజు తన సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, పూసపాటి రాజేష్ వర్మ (రాజేష్) తదితరులు అదితి వెంట ఉన్నారు.



## మారు జాతర ఆదాయం రూ.5.64 లక్షలు

మక్కువ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

శంబర పోలమాంబ మారుజాతర ఆదాయం రూ.5.64 లక్షలు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహక అధికారి వి.వి సూర్యనారాయణ తెలిపారు. కేశఖండన ద్వారా ప్రసాదముల శ్రీఘ్రదర్శనం ద్వారా వచ్చిందని ఆయన తెలిపారు. గత ఏడాది ఆదాయం కంటే ఈ సంవత్సరం మారు జాతర ఆదాయం మూడు లక్షల 54 వేల 695 రూపాయలు తగ్గిందన్నారు.

## పిఏసి సభ్యునిగా ఎమ్మెల్యే బేబినాయన నాయకులు హర్షం

రామభద్రపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్‌గా ఆముదాలవలస శాసనసభ్యుడు కూన రవికుమార్‌ను, సభ్యునిగా స్థానిక శాసనసభ్యుడు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు నియమించడం పట్ల స్థానిక మండల తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, నాయకులు కార్యకర్తలు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా కోటశిర్లాం సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొండకెంగు మాజీ సర్పంచ్ సిరిపురం శ్రీనివాసరావు, జన్నివలస మాజీ సర్పంచ్ పత్తిగుళ్ల యోగినాయుడు, తదితరులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కమిటీ సభ్యులుగా ఎన్నికైనందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## పరిశుభ్రతపై ఆయాలకు అవగాహన

తెర్లాం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో, మండలంలోని అన్ని స్కూల్ పని చేస్తున్న ఆయాలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని హైస్కూల్, యుపి స్కూల్ తదితర పని చేస్తున్న ఆయాలు పాల్గొన్నారు. వీరికి మరుగు దొడ్ల నిర్వహణ చేయడంలో ఏ విధమైన పద్ధతులు పాటించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎంఈఓ పాపారావు, అన్ని స్కూల్స్ ఆయాలు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై మహిళా పోలీసులకు అవగాహన

మెరకముడిదాం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు మేరకు బుదరాయవలస పోలీస్‌స్టేషన్లో మహిళా పోలీసులకు సైబర్ నేరాలపై చీపురుపల్లి సిఐ జి.శంకరరావు, బుదరాయవలస ఎస్.ఐ జె.లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు. అలాగే క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ వంటివి జరగకుండా చూడాలని సూచించారు. సైబర్ క్రైమ్‌కి బాధితులు కాకూడదని, దీనిపై ప్రజలో అవగాహన కల్పించాలని మహిళా పోలీసులకి తెలపడం అయింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రాజకీయ కురువృద్ధులకు ప్రముఖులు నివాళులు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ భవానీ నగర్ గ్రామానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు, సంఘ సేవకులు, గ్రామాభివృద్ధిలో ముఖ్య పాత పోషించిన స్వర్గీయ కాండ్రేగుల వెంకటస్వామినాయుడు (80)కు ప్రముఖులు నివాళులర్పించారు. కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆయన వద్ద ఖర్మ సందర్భంగా మాజీ ఎమ్మెలేయ కడుబండి శ్రీనివాసరావు, ఎస్.కోట నియజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అద్యక్షుడు బీశెట్టి బాబ్జి, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ మెంబర వెంకటరావు తదితరులు కార్యరకమానికి హాజరైన ఫొటో వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ఇక ఆయన కుమారుడు కాండ్రేగుల ప్రసాద్ ప్రస్తుతం లోక్‌సత్తాపార్టీ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

## నేటి నుంచి శ్రీ వెంకటేశ్వరస్వామి నూతన ఆలయ పున: ప్రతిష్ట కార్యక్రమం

గరుగుబిల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ది గాంచిన తోటపల్లి వెలసిన స్వయంభు శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి నూతన ఆలయ, విగ్రహా పున:ప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ మేరకు బుధవారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జరగనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి నూతన ఆలయ, విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమానికి సంబందించి ఏర్పాట్లు పూర్తి చేశామని దేశస్థానం కార్యనిర్వహణాధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, ప్రాయశ్చిత్తం రుత్విగ్వరుణ, దీక్ష వస్త్ర కంకణదారణ, మృత్యంగ్రహనం, తదితర పూజ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అదేవిధంగా సాయంకాలం యోగశాల ప్రవేశం, అంకురారోపణ, ద్వజారోహణం, వాస్తు హోమం, దేవతాపానం, పర్యగ్నికరణం, బింభవోధన నీరాజనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 6వ తేదీన సుప్రబాతసేవ, విష్ణ సూరక్త పారాయణం, సేవాకాలం, ద్రవిడ ప్రబందం, మండపారాధనలు, మూర్తి ప్రబందం, మూర్తి కుంభారాదన, అగ్ని ప్రతిష్టాపన, పంచగవ్యాధివాసం, హోమాలు, క్షీరాదివాసం, అదివాస హోమాలు జలాది వాసం, ప్రాయశ్చిత్త హోమాలు తదితరులు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వరస్వామి నూతన ఆలయ, విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమాలు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంటు సేవా ట్రస్టు సమన్వయంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి.వి.సూర్యనారాయణ కోరారు.

## మృతి చెందిన కళాసీకి సంతాప సభ

మక్కువ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



మక్కువ కళాసీ సంఘం సెక్రటరీ వడ్డీ సూరిబాబు అనారోగ్యంతో గత నెల 25వ తేదీన మృతి చెందారు. బుధవారం సూరిబాబు సంతాప సభను కళాసీ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ఐఎఫ్‌టియు జిల్లా నాయకుడు అధ్యక్షతన కళాసీ సంఘం నాయకులు బి.గౌరు, పి.గంగరాజు, ఎ.అప్పారావు, బి.అప్పారావు వి.సింహాలచం 120 మంది కళాసీ సంఘం సభ్యులు సంతాప సభలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

కురుపాం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



విద్యార్థిదశ నుంచే పలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నీలకంఠాపురం సబ్ ఇన్‌స్పెక్టర్ నీలకంఠ: అన్నారు. బుధవారం మండలంలో మొండెంఖల్ గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై సైబర్ క్రైంపైన, సంకల్పం కార్యక్రమంపై పలు విషయాలను తెలియజేస్తూ వాటికి సంబందించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు వార్డెన్ విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కురుపాంలో సంకల్పం కార్యక్రమంపై అవగాహన సదస్సును కురుపాం ఎస్.ఐ వి.నారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌లు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న సైబర్ నేరాలకు అవకాశం ఇచ్చిన వారమవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ సుడిగాలి పర్యటన

బలిజిపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలోని మిర్తివలస గ్రామంలో బుధవారం కలెక్టర్ శ్యాంప్రసాద్ సుడిగాలి పర్యటన చేశారు. మొదటిగా జాతీయ ఉపాధి హామీ పథకం పనీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గ్రామంలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు నిర్మాణం తప్పనిసరి అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రంథాలయం పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి పుస్తకాలు నిరుపయోగంగా ఉందని గ్రంథాలయ అధికారికి హెచ్చరించారు. మరోసారి ఈ తప్పు పునరావృతం కాకుండా చూసుకోవాల న్నారు. మండలంలోని గృహ నిర్మాణ సముదాయాన్ని పరిశీలించి అసంపూర్తిగా ఉన్నటువంటి పట్టా ఉండి కట్టుకోలేనటువంటి ఇళ్ల స్థలాలను త్వరితగతిన ప్రభుత్వానికి స్వాదీన పరచాల్సిందిగా కోరుతున్నారు. లేఅవుట్ల పరిశీలించిన తరువాత అధికారలకు బిల్లులు మంజూరు విషయంలో ఎటువంటి జాప్యం జరగరాదని ఆదేశించారు. ఈయనతో డిప్యూటీ తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడివో విజయలక్ష్మి, పంచాయతీరాజ్ అంబేద్కర్, హౌసింగ్ ఏఈ గుల్ల దివాకర్, ట్రాన్స్‌కో ఏఈ సింహచలం, ఎంఈఒ సింహచలం జాతీయ ఉపాధి హామీ జెఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 4నెలలో కొత్త రైల్వే స్టేషన్ పూర్తి డిఆర్ఎం

బొబ్బిలి:పిబ్రవరి 5ప్రభాతవార్త:



మరో4నెలలో బొబ్బిలి రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయబడతాయని విశాఖ డివిజన్ రీజనల్ మేనేజర్‌మనోజ్‌కుమార్ సాహూ అన్నారు. బొబ్బిలి -సాలూరు రైల్ బస్సు ట్రల్ రన్ చేసామని, 30 వరకు వివిదస్థాయిలో సమస్యలు ఉన్యాని దానిని పూర్తిచేయడానికి ఇదేశిస్తామన్నారు. ప్రయాణికులు సౌకర్యాలు మంచిగా ఉన్నాయా లేవా అన్నదానిపై చూచనలు సలహాలు అందజేసామని అన్నారు. 3వలైన్ వస్తే పాత రైల్వేస్టేసిన్ తొలగించబడతాయనిఅన్నారు. ఆయన దివ్యాంగుల మూత్ర శాల, బొబ్బిలి స్టేషన్‌లో అసౌకర్యాలు పైఅధికార్లును అడిగితెలుసుకొన్నారు.కొత్త డివిజన్‌పై సమాదానం ఆయనతోపాటు డిసిఎం సందీప్, డిసిఎం ఆవినాస్ తదితరులు పాల్గొన్నారు

## మనువాద కార్పొరేట్ ఫాజిజానికి వ్యతిరేకంగా పోరాడాలి

### ఇఫ్టూ రాష్ట ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నెల్లిమర్ల,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త




మనువాద కార్పొరేట్ ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎం.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నెల్లిమర్ల అమరవీరుల 31వ వర్ధంతి సభ స్థానిక ఇఫ్టూ కార్యాలయం ఆవరణలో మంగళవారం రాత్రిజరిగింది.తొలుత ఇఫ్టూ పతకాన్ని సీనియర్ నాయకుడు, జిల్లా ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలసూరి ఎగురవేశారు. అమరవీరుల చిత్రపటాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి సంఘం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.అరుణోదయ కళాకారులు పాటల ద్వారా నివాళులు అర్పించారు. ఇఫ్టూ సీనియర్ ఆఫీస్ బేరర్ నామాల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాడు నెల్లిమర్ల అమరవీరులుచేసిన ప్రాణ త్యాగం దేశంలో కార్మిక వర్గంపై పాలకులు చేపట్టిన హక్కుల దాడిని నిరోధించిందని అన్నార. సుదీర్ఘ కాలం పాటు ఆ ఉద్యమ ప్రభావం కొనసాగుతూ వచ్చిందని అన్నారు. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల కొనసాగింపు లో వాటిని అమలుచేసే క్రమంలోనే, అవి ఈ రోజు నాలుగు లేబర్ కోడ్‌లు రూపంలో కార్మిక వర్గంపై రుద్దబడుతున్నాయని అన్నారు. నెల్లిమర్ల అమర వీరుల స్ఫూర్తిగా చైతన్యవంతమైన పోరాటాలకు కార్మిక వర్గం సిద్దం కావాలని పిలుపునిచ్చారు. అదే మనం నెల్లిమర్ల అమర వీరులకు అర్పించే నిజమైన నివా ళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం జాతీయ నాయకులు జీడి సారయ్య, ఇఫ్టూ జిల్లా అద్యక్షుడు రొంగలి అప్పలరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గీత, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకుడు డి.ఏడుకొండలు, అప్పలనాయుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## పంట మార్పిడితో రైతులకు అధిక ఆదాయం

పాచిపెంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



రైతులు పంట మార్పిడి చేయాలని తక్కువ నీటితో పండి అధిక ఆదాయాన్ని ఇచ్చే పంటలను గిరిజన ప్రాంతాలలో పండించుకో వాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో నీలంవలస నాందేడ్‌వలసలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో నిమ్మగడ్డి సాగుతో అధిక లాబాలు పొందవచ్చని వంద ఎకరాల నిమ్మగడ్డి క్లస్టర్ ఏర్పాటు అయినట్లుయితే జిల్లా కల్టెర్ నిమ్మగడ్డి నుంచి నూనెను తీసే బాయిలర్‌ను ఉచితంగా రైతులకు అందిస్తారని ఒకసారి వేసినట్లయితే పది సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. నీలం వలస 20 ఎకరాలు రాయిగడ్డి వలసలో 50 ఎకరాలు నిమ్మగడ్డి సాగుకు రైతులు ముందుకు వచ్చిన విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా కలెక్టర్‌కి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిగణేష్, అనిల్‌కుమార్, ఉపాది హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తు సమర్పణ గడువు పెంపు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాలకు దరఖాస్తు సమర్పణ గడువును ఈ నెల 8కి పొడిగించినట్లు స్థానిక ఎక్సైజ్ శాఖ సిఐ ఎం.వెంకటరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల కల్లు గీత కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు కుల ధృవీకరణ పత్రంతో పాటు స్థానికత ధృవీకరణ పత్రం,ఏదైనా గుర్తింపు కార్డు, 3 పాస్ పోర్టు సైజ్ పోటోలు , 2 లక్షల రుసుము సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తు సొమ్ము తిరిగి వెనుకకు వాపసు చేయబడదని, ఈ విషయాన్ని దరఖాస్తుదారులు తెలుసుకోవాలని సూచించారు.

## అభినందించిన కేంద్రీయ హిందీ సంస్థాన్ రీజనల్ డైరెక్టర్ గంగాధర్ ఒనేడ

లక్కవరపుకోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ, కేంద్రీయ హిందీ సంస్థాన్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నంలో సెయింట్ జోసెఫ్ ప్రభుత్వ ఎయిడెడ్ మహిళా కళాశాలలో నిర్వహించిన నేషనల్ సెమినార్‌లో రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్ కిత్తన్నపేట యువ సాహితీ వేత్త డాక్టర్ కిలారి గౌరినాయుడు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఫిబ్రవరి 3,4 తేదీలలో ఈ జాతీయ సదస్సు నిర్వమించారు. మొదటి రోజు తెలుగు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతల సాహిత్య కృషి అనే అంశంపై ప్రసంగం చేసి, పత్ర సమర్పణ గౌరినాయుడు చేశారు. అలాగే రెండో రోజు నిర్వహించిన యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ సదస్సుకి ఆయన అధ్యక్షత వహించినట్లు తెలిపారు. సి.నారాయణరెడ్డి రచించిన గజల్ పాటలను ప్రత్యేకంగా పాడి ప్రేక్షకులకు చైతన్యవంతం చేశారు. కళారంగంలో గౌరీనాయుడు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ వివిధ సాహిత్య సంస్థల, ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన కార్యవర్గం

బొబ్బిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

బొబ్బిలి పంచాతీయితీ కార్యదర్శులు సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షుడుగా తెంటు రాఘవేంద్రరావు, ఉపాధ్యక్షులుగా కృష్ణమ్మ, సింహాచలం, కార్యదర్శులుగా నారాయణరావు, కోశాదికారిగా రఘనందకుమార్, సహాయ కార్యదర్శిగా టి పార్వతమ్మ, తోపాటు కార్యవర్గ సభ్యులుగా ఎంపిక కాబడ్డారని ఎన్నికల అదికారి ఎంపిడిఓ రవికుమార్, ఇఓఆర్‌డి అల్లు భాస్కరరావు తెలియజేసారు.

## లేబర్ కోడ్‌లు రద్దు కోరుతూ సిటు ధర్నా రాస్తారోకో

గరివిడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత దర్నా చేసిన నిరసన కారులు కొద్దిసేపు ప్రదాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విరుచుకుపడ్డారు. 44 కార్మికల చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌గా మార్చడం దుర్మార్గపు చర్యగా నిరసన కారులు పేర్కొంటూ మోడీ సర్కార్ తీరుని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా సిటు నాయకులు, కార్యకర్తలు కార్మికులు చేసిన ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంగణం హోరెత్తించింది. కార్మికుల కడుపు కొట్టి చట్టాలు అమలు చేసి మోడి సర్కార్ తీరుపై వారు విరుచకుపడ్డారు. శ్రమజీవులు బతకులతో ఆడుకునే ఎన్డీఏ సర్కార్ విధానాలపై కార్మిక లోకం గళమెత్తింది. సైటియు డివిజన్ కార్యదర్శి అంబళ్ల గౌరినాయుడు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్పొరేటర్లకు అనుకూలంగా కార్మికులకు నష్టదాయకంగా తీసుకురావడం గర్హణీయమన్నారు. పార్లమెంటు ఏ చర్చ జరగకుండా ఆమోదించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. కాగా నిరసన కార్యక్రమంలో జిల్లా మైన్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిసిని అప్పలనాయుడు, సిఐటియు ప్రతినిధులు కరణం సన్యాసినాయుడు, శానపతి రమణ, ఉత్తరాపల్లి ప్రకాష్, ముఖేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంపు

గజపతినగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



కల్లుగీత కార్మికులకు కేటాయించిన మద్యం దుఖానాల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెత 8వ తేదీ వరకు పొగించినట్లు గజపతినగరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.జనార్ధనరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పరిధిలో కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించిన ఒక మద్యం దుకాణం కేటాయించిగా దీనికి సంబందించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీ ఉదయం 9 గంటల నుంచి విజయనగరం కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ సమక్షంలో డ్రా నిరన్వహించి డ్రాలో వచ్చిన అభ్యర్థులకు షాపు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.

## ఆటోవాలాకు రోడ్ సేఫ్టీపై అవగాహన

సాలూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ఆర్డీవో కార్యాలయంలో బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా జిల్లా డిటిఒ ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.వి.ఎస్.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో, మ్యాక్సీ క్యాబ్ అలాగే డ్రైవర్లకు రహదారి భద్రత గురించి అవగాహన కల్పించారు. బుధవారం ఉదయం నిర్వహించిన ఈ అవగాహన కార్యక్మంలో డ్రైవర్లు ఉద్దేశించి ఎంవిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించరాదని తెలిపారు. అంతేకాకుండా మహిళారక్షణ, మత్తు పదార్థాలపై సూచనలు చేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్.పి.నారాయణ, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల ఆకస్మిక తనిఖీ

పార్వతీపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



గంజాయి, నాటుసారా, అక్రమ కలప రవాణా నియంత్రణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కూనేరు చెక్‌పోస్టును బుధవారం నాడు జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు ఏ విధంగా చేపడుతున్నది, ఎంతమంది సిబ్బంది విధుల్లో ఉంటున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెక్‌పోస్టు వద్ద నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని చెక్‌పోస్టు చుట్టుపక్కల ఉన్న చిన్న చిన్న రహదారుల మీద కూడా దృష్టి సారించలన్నారు. అనంతరం కొమరాడ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి పలు ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా ఉండాలని సూచించారు. అక్కడి అధికారులు తగు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరాడ ఎస్.ఐ నీలకంఠం, చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామంలోని సర్వే నెం.127 లో M/s. కోస్టల్ మినరల్స్, విశాఖపట్నం వారికి ప్రతిపాదిత క్వార్ట్జ్ జైట్ క్వారీకి పర్యావరణ అనుమతులు తేదీ. 01.02.2025 న మంజూరు చేసినది. సదరు అనుమతుల ఈ.సి ఐ.డి నెం. EC25B001AP149666 ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వెబ్‌సైట్ "environmentclearance.nic.in" లో అందుబాటులో ఉంది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8 (6)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం నోటీసు)

వీరికి :
1. శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఎ. ఆది శేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం-530001.
2. శ్రీమతి అరసాడ నాగ జ్యోతి, భర్త: ఎ. ఆది శేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజపురం, విజయనగరం-535002.
3. శ్రీ అరసాడ ఆది శేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం-530001.
4. శ్రీ అరసాడ ఆది శేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజపురం, విజయనగరం-535002.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూర్డు ఆస్తుల అమ్మకం గురించి

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువసంతకందారు/సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం - జారీ చేసిన 03-02-2023 నాటి నోటీసు మరియు తేది. 12.05.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది. 12.05.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.


విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధి, జోన్-V, అల్లిపురం, నరసింహనగర్, రైతు బజారు, వార్డు నెం.34, సర్వే నెం.538/6 & 7, ఫ్లాట్ నెం.11, డోర్ నెం.45-57-12/4, "ఎస్పీ సౌధ" మొదటి అంతస్తులోని రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.202. **ఆస్తికి హద్దులు (స్థలం/భూమి): తూర్పు:** ఫ్లాట్ నెం.10 లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహ టవర్స్), **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.12ఎ లోని ఆస్తి, **దక్షిణం:** రోడ్డు. **ఆస్తికి హద్దులు (ఫ్లాట్): తూర్పు:** బహిరంగ ప్రదేశం, **పడమర:** బహిరంగ ప్రదేశం, **ఉత్తరం:** బహిరంగ ప్రదేశం, **దక్షిణం:** వరండా, లిఫ్ట్ & మెట్లు తరువాత ఫ్లాట్ నెం.201.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా **రూ.37,71,061.00 (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది: 16.01.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# నా కెరీర్‌లో బిగ్గెస్ట్ మూవీ 'తండేల్'

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ సందర్భంగా హీరో అక్కినేని నాగచైతన్య విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాలు పంచుకున్నారు.


అక్కినేని నాగచైతన్య

**'తండేల్' సినిమాపై ఆడియన్స్ లో చాలా అంచనాలు వున్నాయి. మీలో ఎలాంటి ఎక్సయిట్మెంట్ వుంది?** నా కెరీర్‌లో బిగ్గెస్ట్ ప్రొడక్షన్, హై బడ్జెట్ మూవీ. క్యారెక్టర్, స్టోరీ అన్ని రకాలుగా బిగ్ స్పాన్ వున్న సినిమా ఇది. చాలా ఎక్సయిట్మెంట్ వుంది. ఆల్రెడీ సినిమా చూశాం. చాలా కాన్ఫిడెంట్‌గా వున్నాం. సెకండ్ హాఫ్ అయితే యునాని మాస్‌గా చాలా బాగా చెప్పారు. నాకు కూడా ఎమోషనల్ హై ఇచ్చింది. చివరి ముప్పై నిమిషాలు వెరీ సాటిస్ఫాక్షన్. క్లైమాక్స్ గ్రేట్ ఎమోషనల్ హై ఇస్తుంది. **'తండేల్' కథ ఎలా వచ్చింది?** దూత సమయంలో ఈ కథ విన్నాను. వాసు గీత ఆర్ట్స్‌లో ఈ కథని హోల్డ్ చేశారని తెలిసింది. డెవలప్ చేసి మంచి షేప్ వస్తే చెప్పమన్నాను. నేను మొదట విన్నప్పుడు ఒక డాక్యుమెంటరీలా వుంది. సినిమాటిక్ లాంగ్వేజ్‌లోకి తీసుకు రావడానికి వర్క్ చేయాలి. అలా వర్క్ చేసిన తర్వాత అద్భుతంగా వచ్చింది.

**శ్రీకాకుళం వెళ్లి అక్కడి వారిని కలవడం ఎలా అనిపించింది?** ఈ కథ మొదట ఓ ఐడియాగా చెప్పారు. పాత్రకు తగ్గట్టుగా మారాలంటే వాళ్ళ లైఫ్ స్టయిల్ తెలుసుకోవాలి. అలా తెలుసుకోవడానికి వాళ్ళని నేరుగా కలవాలని వెళ్లాం. మొత్తం హోం వర్క్ చేశాక నేను చేయగలనని కన్విన్స్ అయిన తర్వాత జర్నీ మొదలైయింది.

**మీరు ఈ సినిమాకి ప్రాణం పెట్టి వర్క్ చేశారని బన్నీ వాసు చెప్పారు. యాక్టర్ గా నెక్స్ట్ లెవల్ కి వెళ్తారని అంటున్నారు?** ప్రతి సినిమాతో ఇంకా బెటర్ అవ్వాలని ప్రతి యాక్టర్‌కి వుంటుంది. అయితే ఈ కథ రియల్ లైఫ్ క్యారెక్టర్ దొరికింది కాబట్టి ఇంకా మోటివేట్ అయ్యాను. యాక్టర్‌గా నెక్స్ట్ స్టెప్ వెళ్ళే అవకాశం ఈ సినిమాలో కనిపించింది. దాదాపు ఎనిమిది నెలలు స్క్రిప్ట్, నా ట్రాన్స్ ఫర్మేషన్ మీదే వున్నాను. శ్రీకాకుళం యాస గురించి ట్యూషన్ తీసుకున్నాను. యాస రియల్లీ ఛాలెంజింగ్‌గా అనిపించింది.

**రాజు పాత్రని ఎంచుకోవడానికి కారణం?** నాకు ఎప్పటి నుంచో రియల్ లైఫ్ స్టోరీస్ ఆధారంగా సినిమా చేయాలని వుండేది. పైగా ఇది మన తెలుగోళ్ళ కథ. ఇది నాకు స్ఫూర్తిని ఇచ్చింది. రూటెడ్‌గా వుండే కథలు చేయడానికి ఇష్టపడతాను.

**డైరెక్టర్ చందూ గురించి?** చందుతో నాకు ఇది మూడో సినిమా. తనతో ట్రావెల్ అవ్వడం ఇష్టం. నన్ను కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తాడు. నా కోసమే ఆలోచిస్తుంటాడు. ఈ సినిమా కమర్షియల్‌గా తీసుకు రావడానికి చాలా కష్టపడ్డాడు.

# 'తండేల్' సాంగ్స్‌కి భారీ రెస్పాన్స్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలకానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్స్‌గా టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాలు పంచుకున్నారు.

**'తండేల్' పాటలన్నీ చాలా పెద్ద హిట్స్ అయ్యాయి.. పాటలకి వస్తున్న రెస్పాన్స్ చూస్తే ఎలా అనిపిస్తోంది?** చాలా హ్యాపీ అండి. చాలా రోజుల తర్వాత వస్తున్న లవ్ స్టోరీ. బుజ్జితల్లి రిలీజైన వెంటనే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సుకుమార్ పాట విని నీ ఆల్ టైం టాప్ ఫైవ్ లో ఉంటుదని చెప్పారు. అలాగే శివుని పాట, హైలెస్సో పాటలు గొప్పగా జనాల్లోకి వెళ్ళాయి. ఆడియన్స్ సాంగ్స్‌ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు.

**లవ్ స్టోరీ అనగానే మీపేరే వినిపిస్తుంటుంది? ఎలా అనిపిస్తుంది?** బిగినింగ్ లో చేసిన నువ్వు వస్తావంటే నేనొద్దంటానా?, వర్షం, ఆర్య, 100% లవ్ లాంటి లవ్ స్టోరీస్ తో పాటు శంకర్ దాదా, మాస్ లాంటి కమర్షియల్ సినిమాలుకు కూడా అంతే అద్భుతమైన రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి వచ్చింది. ఎలాంటి సినిమా అయినా చేయగలననే పేరు రావడం, అందులో లవ్ స్టోరీస్‌కి నేనైతే బావుంటనని అందరూ భావించడం గాడ్ బ్లెస్సింగ్‌గా భావిస్తాను.

**సముద్రం బ్యాక్ డ్రాప్‌లో మీరు చేసిన ఉప్పెన పెద్ద హిట్. 'తండేల్'లో కూడా సముద్రం బ్యాక్ డ్రాప్ వుంది. కథ విషయంలో ఎలాంటి డిఫరెన్స్ వుంటుంది?** నాకు కంప్లీట్ రస్టిక్ ఫోక్ స్టోరీ వున్న సినిమా చేయాలనే వుండేది. ఆ కోరిక రంగస్థలంతో తీరింది. అందులో పాటలన్నీ జానపద మూలల్లో నుంచి చేసినట్లుగా వుంటుంది. మళ్లీ అలాంటి ఫోక్ టచ్ వున్న సినిమా ఉప్పెన. అయితే అందులో కంపోజిషన్ కాస్త సూఫీ స్టయిల్, క్లాస్ మిక్స్ చేసినట్లుగా వుంటుంది. కథలు పరంగా రెండిటికి పొంతనలేదు. 'తండేల్' కూడా అంతే. ఇది ప్యూర్ లవ్ స్టోరీ. పాకిస్తాన్ సరిహద్దులలో చిక్కుకున్న మన మత్స్యకారుల కథ.

**ఈ సినిమాలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలు ఏమిటి?** డైరెక్టర్ చందూ గ్రేట్ విజన్‌తో సినిమా తీశాడు. చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశాడు. చైతు ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఆయన ట్రాన్స్ఫర్మేషన్, పెర్ఫార్మెన్స్ చాలా సర్‌ప్రైజింగ్ గా వుంటుంది. ఎమోషన్స్ చాలా అద్భుతంగా పండించారు. కొత్త నాగచైతన్యని చూడబోతున్నారు. సాయి పల్లవి అద్భుతమైన నటి. ఇందులో కూడా సాయి పల్లవి పెర్ఫార్మెన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వుంటుంది. కళ్ళతో కూడా పెర్ఫార్మెన్స్ ఇచ్చారు, ఈ ఇద్దరి కెమిస్ట్రీ అదిరిపోయింది. సెకండ్ హాఫ్ లో వచ్చే ఓ సీక్వెన్స్ చాలా అద్భుతంగా వుంటుంది. అది బిగ్ స్క్రీన్‌పై చూడాల్సిందే.

**బుజ్జితల్లి పాట ఎలా పుట్టింది?** కథ చెప్పినప్పుడే కొన్ని ట్యూన్స్ వచ్చేస్తాయి. బుజ్జితల్లి ట్యూన్ కూడా అలా వచ్చింది. హమ్ చేస్తూ పియోనో ప్లే చేశాను. ఆ వీడియో చందూ షూట్ చేసి పోస్ట్ చేశాడు. అప్పుడు వచ్చిన ట్యూన్ అది. **మీది చాలా లాంగ్ కెరీర్ కదా.. ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది?** ఇది బ్యూటీఫుల్ జర్నీ. చాలా యంగ్ ఏజ్‌లో కెరీర్ స్టార్ట్ చేశా. నేనే నా మ్యూజిక్ వింటూ పెరిగాను. (నవ్వుతూ). అన్ని జోనర్ సినిమాలు చేసే అవకాశం వచ్చింది. అన్ని ఏజ్ గ్రూప్స్‌కి నచ్చే మ్యూజిక్ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాను.


దేవిశ్రీ ప్రసాద్

# జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యేక ప్రకటన

తనపై అభిమానులు చూపిస్తున్న అపారమైన ప్రేమ, గౌరవానికి జూనియర్ ఎన్టీఆర్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. తనను కలుసుకోవాలని ఎదురు చూస్తున్న అభిమానుల ఆసక్తిని అర్థం చేసుకుని, త్వరలో ఒక సజావుగా ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యక్తిగతంగా వారిని కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని అనుమతులు పొందుతూ, పోలీస్ డిపార్ట్‌మెంట్ మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని శాంతి భద్రతల సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇంత పెద్ద సమావేశం నిర్వహించటానికి కొంత సమయం అవసరం అవుతుంది కాబట్టి, అభిమానులు ఓర్పుగా ఉండాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో, అభిమానులు తనను కలుసుకోవడానికి పాదయాత్ర వంటివి చేయరాదని జూనియర్ ఎన్టీఆర్ విజ్ఞప్తి చేస్తున్నారు. తన అభిమానుల ఆనందమే కాదు, వారి సంక్షేమం కూడా తనకు అత్యంత ప్రధానం అని ఆయన మరోసారి స్పష్టం చేస్తున్నారు.



# కోర్టు నన్ను నిర్దోషిగా తేల్చింది..


నిర్మాత శింగనమల రమేష్ బాబు

మహాబలిపురంలో ఉన్న నా 10 ఎకరాల స్థలాన్ని ఒకరికి తెలియకుండా మరొకరికి.. ఇలా పలువురు వ్యక్తులకు అమ్మానని నాపై కేసు పెట్టారు. 14 ఏళ్ల పాటు న్యాయ పోరాటం చేశాను. అది తప్పుడు కేసని తేలింది. న్యాయస్థానం నన్ను నిర్దోషిగా తేల్చింది. తప్పుడు కేసులు కోర్టు ముందు నిలబడవు. నా న్యాయ పోరాటం గెలిచింది అన్నారు నిర్మాత శింగనమల రమేష్ బాబు. 'కొమరంపులి', 'ఖలేజా' లాంటి బిగ్ స్టార్ చిత్రాలని నిర్మించిన ఆయన ఓ కేసు నిమిత్తం 14 ఏళ్ల పాటు న్యాయపోరాటం చేశారు. ఈ కేసును విచారించిన కోర్టు ఇటీవల ఆయన్ని నిర్దోషిగా తేల్చి, కేసు కొట్టి వేసింది. ఈ క్రమంలోనే ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

**రమేష్ బాబు మీపై కేసు పెట్టిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనుకుంటున్నారు?** నాకు ఎలాంటి కక్ష సాధింపులు లేవు. ఏదైనా న్యాయ పరంగానే పోరాటం చేస్తా. **భవిష్యత్‌లో సినిమాల్లో కొనసాగుతారా?** నేనొక ఫిల్మ్ ఫైనాన్షియర్‌ని. సినిమా అంటే పాషన్‌తో నిర్మాతగా మారాను. సినిమా నాకు తల్లి లాంటిది. భవిష్యత్తులోనూ ఇదే రంగంలో కొనసాగుతా. నాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిద్దరూ హీరోలుగా చేశారు. హిట్ అందుకున్నారు. ఇప్పుడు డైరెక్షన్ రైటింగ్ చేయాలని అనుకుంటున్నారు. నేను కూడా నిర్మాతగా చేస్తా. ఫైనాన్షియర్‌గా చేస్తాను. **మీ మీద కేసు పెట్టింది ఎవరు? వాళ్లకు సినీ రంగంతో సంబంధం ఉందా?** నాపై కేసు పెట్టిన వాళ్లు ఇండస్ట్రీ చెందిన వారు కాదు.

**అగ్ర హీరోల చిత్రాలను నిర్మించి నష్టపోయారా?** అప్పట్లో సినిమాలు ఆరు నెలలు, లేదా సంవత్సరంలోగా పూర్తయ్యేవి. కానీ నా దురదృష్టం కొద్ది నేను తెరకెక్కించిన కొన్ని పెద్ద హీరోల చిత్రాలు దాదాపు మూడేళ్ల సమయం చిత్రీకరణలోనే గడిచిపోయింది. అందుకు చాలా కారణాలు ఉన్నాయి. ఆ రెండు చిత్రాలకు రూ.100 కోట్ల వరకూ నష్టపోయా. **అసలు మీపై పెట్టిన కేసు ఏమిటి?** రూ.14 కోట్లు మోసం చేశానని నా మీద అభియోగం. మహాబలిపురంలో ఉన్న నా 10 ఎకరాల స్థలాన్ని ఒకరికి తెలియకుండా మరొకరికి.. ఇలా పలువురు వ్యక్తులకు అమ్మానని కేసు పెట్టారు. సుదీర్ఘంగా న్యాయ విచారణ జరిగింది. న్యాయస్థానం నన్ను నిర్దోషిగా తేల్చింది. ఇప్పటికీ ఆ ఆస్తులు నా పేరు మీదే ఉన్నాయి. **మీ స్టోరీనే సినిమా కథలా వుంది.. సినిమా చేసే అవకాశం ఉందా?** వెబ్ సిరిస్ చేస్తే వెయ్యి ఎపిసోడ్ పెట్టొచ్చు. అయితే నా కథ ఎవరు చూస్తారు(నవ్వుతూ) **ఫైనాన్స్ బిజినెస్ ఎంత లాభదాయకం ?** మేము సంపాదించింది ఫైనాన్స్ బిజినెస్ వలనే. నాన్న నుంచి అది నాకు వచ్చింది. ఐతే సినిమా మేకింగ్ అనేది ఎప్పటికీ ఒజూదమే. ఆ గ్యాంబ్లింగ్ వలనే నాకు రెండు సినిమాల్లో వంద కోట్లు పోయింది.

# 'డబ్ల్యూ/ఒ అనిర్వేష్' చిత్ర బృందానికి అభినందనలు

గజేంద్ర ప్రొడక్షన్స్ పతాకంపై మహేంద్ర గజేంద్ర సమర్పణలో గంగ సప్తశిఖర దర్శకత్వంలో వెంకటేశ్వర్లు మెరుగు, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలుగా జబర్దస్త్ రాంప్రసాద్, జెమినీ సురేష్, కిరీటి, సాయి ప్రసన్న, సాయి కిరణ్, నజియా ఖాన్, అద్వైత చౌదరి తదితరులు నటించిన డబ్ల్యూ/ఒ అనిర్వేష్ చిత్రం యొక్క కొన్ని సన్నివేశాలను చూసి దర్శకుడు గంగ సప్తశిఖరను ప్రశంసించారు హీరో అల్లరి నరేష్. కొత్త తరహా స్క్రీన్ ప్లేతో అలరించబోతున్న ఈ సినిమాకి స్క్రీన్ ప్లే అందించింది సీనియర్ రైటర్ బాబీ కె ఎస్ ఆర్. ఒక కొత్త రకమైన క్రైమ్ థ్రిల్లర్ స్టోరీని ఎంగేజింగా ప్రేక్షకులకు త్వరలో చూపించబోతున్నటువంటి ఈ చిత్రం కచ్చితంగా విజయం చేకూర్చుతుందని అల్లరి నరేష్ అన్నారు. సంగీత దర్శకుడు షణ్ముఖ మ్యూజిక్ ఈ సినిమాకి ప్రాణం పోసిందని, వి ఆర్ కె నాయుడు కెమెరామెన్‌గా తన ప్రతిభను చూపించారని కొని ఆడారు చిత్ర దర్శకుడు గంగ సప్తశిఖర. ఈ చిత్రాన్ని ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర తెలంగాణలో త్వరలో రిలీజ్ చేయబోతున్నారు.


హీరో అల్లరి నరేష్


మృణాల్ ఠాకూర్ నయా లుక్

# 'ఒక పథకం ప్రకారం' హీరో ఇంటర్వ్యూ

స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ్ముడు, టాలీవుడ్ హీరో సాయి రామ్ శంకర్ నటించిన కొత్త సినిమా ఒక పథకం ప్రకారం. మలయాళ డైరెక్టర్ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వం వహించారు. గార్లపాటి రమేష్, వినోద్ కుమార్ విజయన్ నిర్మించారు. ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతున్న ఈ మూవీలో శృతి సోది, ఆషిమా నర్వాల్, సముద్రఖని కీలక పాత్రలు పోషించారు. ఇందులో సాయి రామ్ శంకర్ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారు. సినిమా రిలీజ్ సందర్భంగా ఇచ్చిన తాజాగా ఇంటర్వ్యూలో పలు ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు సాయిరాం శంకర్. ఆ విశేషాలు తెలుసుకోండి.

**విలన్ ఎవరో ఇంటర్వెల్‌కు చెబితే రూ. 10,000 పట్టుకెళ్ళండి, పట్టుకుంటే 10 వేలు అంటున్నారు. అసలు ఈ ఐడియా ఎవరిది? రెస్పాన్స్ ఎలా ఉంది? దీనికి ముందు ఇంకేమైనా ఆలోచించారా?** రెస్పాన్స్ అయితే అద్భుతంగా ఉంది. సినిమా పేరు, రిలీజ్ అవుతుందన్న విషయం తెలియడానికి ఇది బాగా ఉపయోగపడింది. మొదటి నుంచి ఇదొక్కటే అనుకున్నాం. సినిమా చూశాక మా యూనిట్‌లో కీలక సభ్యులు పట్టుకుంటే పదివేలు అని చెప్పడంతో దీన్నే ఫిక్స్ అయ్యాము.

**ఒక పథకం ప్రకారం అంటున్నారు.. టైటిల్ జస్టిఫికేషన్ ఏంటి?** ఒక పథకం ప్రకారం అంటే 80% క్రైమ్ జానర్ కథలకు వాడతాం. ఈ సినిమాలో ఉండే ప్రతి పాత్రకు ఎవరి ప్లానింగ్ వారికి ఉంటుంది. కాబట్టి ఒక పథకం ప్రకారం అనే టైటిల్ సెలెక్ట్ చేసుకున్నాం.

**దర్శకుడికి ఇదివరకే ఇంటర్నేషనల్ అవార్డు వచ్చింది. ఆయన ఎక్స్‌పీరియన్స్ ఈ సినిమాకు ఎంత వరకు ఉపయోగపడుతుంది?** ఆయన 17 ఏళ్లకే డైరెక్టర్ అయ్యారు. ఆయన నా ఫస్ట్ మూవీ తర్వాత నుంచి నా ఫ్రెండ్. మేం 2005 నుంచి చేద్దాం చేద్దాం అనుకున్నాం. అన్నిటి మీద అవగాహన ఉన్న మంచి టెక్నీషియన్. ఆయన దర్శకనిర్మాతగా ఫాహద్ ఫాజిల్‌తో రెండు సినిమాలు నిర్మించారు. తెలుగులో అలాగే దర్శక నిర్మాతగా సినిమాలు చేద్దామని చెప్పారు. మా ఇద్దరికీ ఉన్న కామన్ ఫ్రెండ్ వినీత్ ఉన్నారు. వీళ్లిద్దరూ కలిసి తెలుగులో చేద్దాం అనుకున్నపుడు నా పేరును అనుకున్నారు.

**సముద్రఖనితో వర్క్ చేశారు కదా. ఏం నేర్చుకున్నారు?** ఆయన ఆల్రెడీ సక్సెస్ ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్, నటుడు. డైరెక్టర్ కి ఏం కావాలో అదే చేస్తారాయన. **పూరి జగన్నాథ్ ట్రైలర్ చూశారా? ఆయన రియాక్షన్ ఏంటి?** సాయి రామ్ శంకర్: అన్నయ్య ట్రైలర్ చూశారు. కొత్తగా ఉందని అన్నారు. అలాగే పట్టుకుంటే రూ. 10,000 గురించి కూడా చెప్పాను.

**ఈ సినిమాలో మీ పాత్ర ఏంటి?** సాయి రామ్ శంకర్: మూవీ 50 సెంటర్స్‌లో రిలీజ్ అవుతుంది. ఇందులో నా పాత్ర క్రిమినల్ లాయర్. నెమ్మదిగా నా క్యారెక్టర్‌లో ఒక్కో షేడ్ బయట పడుతుంది. క్రిమినలా లేకపోతే క్రిమినల్ లాయరా అనిపించేలా ఉంటుంది. అయితే ఈ సినిమాలో నా పాత్ర కోసం వన్ మంత్ ట్రైనింగ్, వర్క్ షాప్స్ కూడా చేశాను.

**సినిమాలో యాక్షన్‌కి స్కోప్ ఉందా?** ఆయన మలయాళ డైరెక్టర్ అయినప్పటికీ తెలుగు సినిమాలు, ఇక్కడి స్టైల్ బాగా ఇష్టం. మలయాళంలో ఓ పాయింట్ పట్టుకుని వెళ్ళిపోతారు. కానీ ఇక్కడ అలా కుదరదు, కష్టం అంటారు డైరెక్టర్ విజయన్. కాబట్టి తెలుగు ఆడియన్స్ తగ్గట్టుగా ఫైట్ సీన్స్‌ని, సాంగ్స్ ను డిజైన్ చేశారు. తమిళ ఫైట్ మాస్టర్ ఢిల్లీ బాబు ఫైట్స్ డిజైన్ చేశారు.


సాయిరాం శంకర్

**సినిమా అంతా క్రైమ్ జానర్‌లో సాగుతుందా? లవ్ స్టోరీ కూడా ఉంటుందా?** ఇది లవ్ స్టోరీ బెస్ట్ క్రైమ్ మూవీ.

**షూటింగ్ చేసేటప్పుడు ఏదైనా మర్చిపోలేని అనుభవం?** షూటింగ్ కోసం 25 డాగ్స్ తెచ్చాము. ఆ క్లైమాక్స్ సీక్వెన్స్ ఏకంగా 4 రోజులు చేశారు. ఆ టైంలో డాగ్ పైకి బయటకు రావడంతో, గ్రిల్ ఎక్కేశాను. లక్కీగా ఎస్కేప్ అయ్యాను. ఆ ఫైట్ చాలా బాగుంటుంది. ముందుగా ఒక క్లైమాక్స్ సీన్ తీసి, సరిపోట్లేదని మళ్లీ ఎక్స్టెండెడ్ వెర్షన్ తీశారు డైరెక్టర్. ఏడెనిమిది రోజులు క్లైమాక్స్ కోసమే షూటింగ్ చేశాం. **ఈ మూవీ తర్వాత సాయి రామ్ శంకర్ కంటిన్యూగా సినిమాలు చేస్తారా?** నాకు ఈ సినిమా మీద గట్టి నమ్మకం ఉంది.

# నూతన హీరో మారిశెట్టి అఖిల్ చిత్రం షూరు

హీరో కావాలన్న తన తనయుడు మారిశెట్టి అఖిల్ అభిరుచిని గమనించి, అతనిని హీరోగా పరిచయం చేసేందుకు పూనుకున్నారు అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయవేత్త, మారిశెట్టి శ్రీకాంత్. మారిశెట్టి అఖిల్ హీరోగా, భానుశ్రీ హీరోయిన్‌గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె. టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై మారిశెట్టి శ్రీకాంత్. నిర్మించే నూతన చిత్రం చిత్రీకరణ అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయం లో ప్రారంభమైంది. టైటిల్ నిర్ణయించాల్సిన ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నిర్మాత నట్టి కుమార్ క్లాప్‌నిచ్చిన అనంతరం మాట్లాడుతూ, సినిమా పరిశ్రమ ఆంధ్ర ప్రదేశ్‌కు తరలి రావాలని, షూటింగులు ఆంధ్ర ప్రదేశ్‌లో చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏదైతే ఆకాంక్షించారో అందుకు అనుగుణంగా చిన్న సినిమా నిర్మాతలు ఆంధ్ర ప్రదేశ్ కు తరలివచ్చి, షూటింగులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అలా వచ్చిన నిర్మాతలకు సింగిల్ విండో సిస్టం లో పర్మిషన్‌లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా?. తెలియజేయాలని కోరుతున్నాను. టూరిజం లొకేషన్స్‌ను మరింతగా అభివృద్ధి చేయాలి. పాడేరు, అరకు, విశాఖ వంటి తదితర లొకేషన్స్‌లో షూటింగ్‌లకు అనువైన లొకేషన్స్ ను గుర్తించి, వాటి అభివృద్ధితో పాటు నిర్మాతలకు అక్కడ షూటింగులు చేసు కునేందుకు సింగిల్ విండో సిస్టమ్ కింద త్వరితగతిన అనుమతులు ఇవ్వాలి. చిన్న సినిమాల మనుగడకు తగిన చర్యలను తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడుని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ని, ఐటీ మంత్రి నారా లోకేష్‌ని, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేష్‌ని కోరుతున్నాను. అనకాపల్లి రాజకీయాలలో మంచి పేరున్న మారిశెట్టి శ్రీకాంత్ తన కుమారుడి ఆసక్తిని గమనించి, సినిమా నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయం' అని అన్నారు. నిర్మాత మారిశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ, 'ఈ చిత్రం చిత్రీకరణ ఈ చుట్టు పక్కల ఐదు రోజులపాటు జరు గుతుంది. ఇందులో భాగంగా ఒక పాట, ఒక ఫైట్ చిత్రీకరణ జరుపుతాం. ఆ తర్వాత హైదరా బాద్, విశాఖపట్నం, అరకు తదితరప్రదేశాలలో షూటింగ్ చేస్తాం. హైదరాబాద్‌లో పెట్టబోయే ప్రెస్‌మీట్‌లో మిగిలిన అన్ని విష యాలను వెల్లడిస్తాం' అని చెప్పారు. హీరో మారిశెట్టి అఖిల్ మాట్లాడుతూ, మొదట్నుంచి నాకు సినిమా రంగమంటే ఎనలేని మక్కువ. హీరో కావాలన్న నా అభిరుచికి మా నాన్న



## సౌతాఫ్రికా టి20 లీగ్‌లో.. ఫైనల్లోకి ముంబయి ఇండియన్స్

**న్యూఢిల్లీ:** ముంబై ఇండియన్స్ ఫ్యామిలీకి చెందిన ఎంఐ కేప్‌టౌన్ తొలి సారిసౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఫైనల్‌కు చేరింది. తొలి క్వాలిఫయర్లో ఎంఐ కేప్‌టౌన్ పార్ల్ రాయల్స్‌పై 39 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ప్రస్తుత సీజన్‌లో ఎంఐకు ఇది మూడో అత్యధిక స్కోర్. ముంబై ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు ర్యాన్ రికెల్టన్ (27 బంతుల్లో 44; 4 ఫోర్లు, 2 సిక్సర్లు), వాన్ డర్ డస్సెన్ (32 బంతుల్లో 40; 3 ఫోర్లు, 2 సిక్సర్లు) సహా డెవాల్డ్ బ్రెవిస్ (30 బంతుల్లో 44 నాటౌట్; 4సిక్సర్లు), జార్జ్ లిండే (14 బంతుల్లో 26; 3 సిక్సర్లు), డెలానో పోట్‌గెటర్ (17 బంతుల్లో 32 నాటౌట్; 4 ఫోర్లు, సిక్స్) రాణించారు. రాయల్స్ బౌలర్లలో దునిత్ వెల్లలగే 2, ఫోర్టుయిన్, డేవిడ్ గేలియమ్ తలో వికెట్ పడగొట్టారు. 200 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన రాయల్స్, ఎంఐ బౌలర్లు కలిసికట్టుగా సత్తా చాటడంతో 19.4 ఓవర్లలో 160 పరుగులకే ఆలౌటైంది. ట్రెంట్ బౌల్ట్, కగిసో రబాడ, కార్బిన్ బాష్, కెప్టెన్ రషీద్ ఖాన్ తలో 2 వికెట్లు పడగొట్టగా, జార్జ్ లిండే ఓ వికెట్ దక్కించుకున్నాడు. రాయల్స్ ఇన్నింగ్స్‌లో డేవిడ్ మిల్లర్ (45) టాప్ స్కోరర్గా నిలువగా, దినేశ్ కార్తీక్ (31) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. ఇక లక్ష్య ఛేదనలో రాయల్స్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. ఈ మ్యాచ్‌లో 2 వికెట్లు తీసిన రషీద్ ఖాన్ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించాడు. ఈ మ్యాచ్ ఓడినా ఫైనలుకు చేరేందుకు రాయల్స్‌కు మరో అవకాశం ఉంటుంది. ఈ నెల 6న జరుగబోయే క్వాలిఫయర్-2లో రాయల్స్, ఎలిమినేటర్ మ్యాచ్‌లో విజేతతో తలపడుతుంది.



## పతకాల పంట.. స్విమ్మర్లు ధినిధి, శ్రీహరి ఖాతాలో చెరో 9 పసిడి పతకాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో కర్ణాటక స్విమ్మర్లు ధినిధి డెసింగు, శ్రీహరి నటరాజ్ పతకాల పంట పండించారు. ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల స్విమ్మింగ్ ఈవెంట్లో ఈ ఇద్దరూ చెరో 9 పసిడి పతకాలు ఖాతాలో వేసుకున్నారు. పారిస్ ఒలింపిక్స్లో దేశానికి ప్రాతినిధ్యం వహించిన 14 ఏళ్ల ధినిధి మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్లో జాతీయ రికార్డు తిరగరాస్తూ స్వర్ణం చేజిక్కించుకోవడంతో పాటు, 400 మీటర్ల ఫ్రీస్టయిల్, మిక్స్‌డ్ 4న400 ఫ్రీస్టయిల్, 200 మీటర్ల ఫ్రీస్టయిల్, 100 మీటర్ల బటర్‌ఫ్లయ్, 4న100 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలే, 50 మీటర్ల ఫ్రీస్టయిల్, 4న200 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలే, మిక్స్‌డ్ 4న100 మీటర్ల మెడ్లేలో పసిడిపతకాలతో మెరిసింది. దీంతో పాటు 50 మీటర్ల బటర్‌ఫ్లయ్‌లో రజతం, 4న100 మీటర్ల రిలే మెడ్లేలో కాంస్యంతో మొత్తం 11 పతకాలు ఖాతాలో వేసుకుంది. పురుషుల విభాగంలో శ్రీహరి మొత్తం 10 పతకాలు (9 స్వర్ణాలు, 1 రజతం) సాధించాడు. ఈ జాతీయ క్రీడల్లో స్విమ్మింగ్ పోటీలు ముగియగా ఓవరాల్‌గా పట్టికలో కర్ణాటక 37 పతకాలతో (22 స్వర్ణాలు, 10 రజతాలు, 5 కాంస్యాలు)తో అగ్రస్థానంలో ఉంది.



## ముంబయి ఓపెన్ టెన్నిస్: హైదరాబాద్ అమ్మాయి రష్మిక సంచలనం

**న్యూఢిల్లీ:** ముంబై ఓపెన్ డబ్ల్యూటీఏ-125 టెన్నిస్ టోర్నమెంట్లో భారత మూడో ర్యాంకర్, హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సంచలనంతో శుభారంభం చేసింది. ముంబైలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 325వ ర్యాంకర్ రష్మిక 6-1, 6-0తో ప్రపంచ 182వ ర్యాంకర్, రష్యాకు చెందిన ఎలీనా ప్రిడాన్కినాపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 64 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రష్మిక కేవలం ఒక్క గేమ్ మాత్రమే కోల్పోవడం విశేషం. రెండు ఏస్లు సంధించిన రష్మిక మూడు డబుల్ ఫాల్టులు చేసింది. తన సర్వీసును ఒక్కసారి చేజార్చుకున్న రష్మిక ప్రత్యర్థి సర్వీసును ఏడు సార్లు బ్రేక్ చేసింది. ఓవరాల్‌గా మ్యాచ్ మొత్తంలో ప్రిడాన్కినా తన సర్వీసును ఒక్కసారి కూడా నిలబెట్టుకోక పోవడం గమనార్హం. ఇక భారత్‌కే చెందిన అంకిత రైనా, మాయ రేవతి రాజేశ్వరన్ కూడా తొలి రౌండ్లో నెగ్గి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రశించారు. 15 ఏళ్ల క్వాలిఫయర్ మాయ 6-4, 6-1తో బెలారస్‌కు చెందిన ఇరీనా షైమనోవిచ్‌పైన, అంకిత రైనా 6-2, 6-2తో భారత్‌కే చెందిన వైష్ణవి అడ్కర్‌పై విజయం సాధించారు.

## నేటి భారత్, ఇంగ్లండ్ మ్యాచ్‌కు.. టీమిండియాలో 10మంది ఔట్

### జట్టులో భారీ మార్పులు

### ప్రక్షాళన చేసిన బిసిసిఐ

**న్యూఢిల్లీ;** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే సిరీస్ కోసం భారత జట్టులో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. టీమిండియాను ప్రక్షాళన చేసే పనిలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఉంది. ఇందులో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంగ్లండ్‌తో జరిగే వన్ డే టెస్టు మ్యాచ్‌లో భారత్ జట్టు నుండి 10 మంది ఆటగాళ్లను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానంలో మరో 9 మంది ఆటగాళ్లకు అవకాశం కల్పించింది.



ఈ మార్పు ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన భారత జట్టులో చేయలేదు. కేవలం ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు జట్టులో మాత్రమే ఈ మార్పులు చేసింది. నిజానికి, ఇంగ్లాండ్‌తో జరిగే 5 టీ20ల సిరీస్‌కు ఎంపికైన 15 మంది ఆటగాళ్లలో 10 మంది వన్డే సిరీస్‌లో భాగం కాలేదు. వారిని మినహాయించడం ద్వారా, మరో 9 మంది ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో స్థానం లభించింది. టీ20 సిరీస్ ఆడిన, వన్డే సిరీస్ కోసం టీమిండియా నుంచి తొలగించబడిన 10 మంది ఆటగాళ్ళలో సంజు సామ్సన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, శివం దుబే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, ధ్రువ్ జురెల్ పేర్లు చేరాయి. సూర్య, శాంసన్, అభిషేక్, బిష్ణోయ్, వరుణ్, తిలక్ టీ20 సిరీస్‌లోని 5 మ్యాచ్‌లలోనూ ఆడటం కనిపించింది. కాగా, రింకు సింగ్ మొదటి 3 మ్యాచ్‌లలో పాల్గొన్నాడు. జురైల్, దూబే తలో 2 మ్యాచ్‌లు ఆడగా, రమణ్‌దీప్ సింగ్‌కు ఏ మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు.

ఇప్పుడు వన్డే సిరీస్ కోసం టీమిండియాలోకి ప్రవేశించిన ఆటగాళ్లలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్ ఉన్నారు. ఆ పేర్లలో కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. వీరిలో కుల్దీప్ యాదవ్ అక్టోబర్ 2024 తర్వాత, శ్రేయాస్ అయ్యర్ ఆగస్టు 2024 తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడటం కనిపిస్తుంది. కాగా ఈ నెల 6 నుంచి ఇంగ్లాండ్‌తో ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌లో భాగంగా తొలి వన్డే నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండవ వన్డే కోసం, భారత, ఇంగ్లాండ్ జట్లు ఫిబ్రవరి 9న మ్యాచ్ జరిగే కటక్‌కు వెళతాయి. వన్డే సిరీస్‌లోని మూడవ, చివరి మ్యాచ్ ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.



## జాతీయ బాస్కెట్‌బాల్ టోర్నీలో.. తెలంగాణ ఖాతాలో తొలి స్వర్ణం

### ఆంధ్రప్రదేశ్‌కు మూడు కాంస్యాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో తొలి స్వర్ణం చేరింది. మహిళల బాస్కెట్‌బాల్ 3న3 ఈవెంట్లో తెలంగాణ జట్టు తొలి స్థానంలో నిలిచింది. ఫైనల్లో తెలంగాణ 21-11 పాయింట్ల తేడాతో కేరళపై విజయం సాధించింది. పసిడి పతకం సాధించిన మహిళల జట్టులో గులాబ్ షా అలీ, ఎస్.పుష్ప, కేబీ హర్షిత, పి.ప్రియాంక సభ్యులుగా ఉన్నారు. రెండేళ్ల క్రితం గోవా జాతీయ క్రీడల్లోనూ ఇదే ఈవెంట్లో విజేతగా నిలిచిన తెలంగాణ తమ స్వర్ణాన్ని నిలబెట్టుకుంది. మూడోస్థానం కోసం జరిగిన పోరులో 14-12 తేడాతో తమిళనాడును ఓడించి మధ్యప్రదేశ్ కాంస్యం సొంతం చేసుకుంది. అంతకుముందు సెమీస్‌లో తెలంగాణ 18-11తో తమిళనాడును, కేరళ 13-10తో మధ్యప్రదేశ్‌ను ఓడించాయి. మరో వైపు పురుషుల బాస్కెట్‌బాల్ 3-3 ఈవెంట్లో మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు స్వర్ణ, రజత, కాంస్యాలు గెలుచుకున్నాయి. ఫైనల్లో మధ్యప్రదేశ్ 22-20 తేడాతో కేరళను ఓడించింది. కాంస్యం కోసం జరిగిన పోరులో తమిళనాడు చేతిలో 16-21తో ఓడిన తెలంగాణ నాలుగో స్థానంతో సరిపెట్టు కుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు ఒక్క రోజులేనే మూడు కాంస్య పతకాలు లభించాయి. పురుషుల బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కర్రి సాయిపవన్-షేక్ గౌస్ జోడీ, కనోయింగ్-కయాకింగ్ క్రీడాంశంలోని పురుషుల స్లాలోమ్-కే1 ఈవెంట్లో కొల్లకాని విష్ణు, మహిళల స్లాలోమ్-సీ1 ఈవెంట్లో దొడ్డి చేతన భగవతి కాంస్య పతకాలు సాధించారు. ఇక బ్యాడ్మింటన్ డబుల్స్ సెమీఫైనల్లో సాయిపవన్-షేక్ గౌస్ ద్వయం 13-21, 12-21తో నితిన్-ప్రకాశ్ రాజ్ (కర్ణాటక) జంట చేతిలో ఓడి కాంస్య పతకాన్ని ఖరారు చేసుకుంది. ఈ రోజు పోటీలు ముగిసిన తదుపరి ఆంధ్రప్రదేశ్ ఆరు పతకాలతో 21వ స్థానంలో, మూడు పతకాలతో తెలంగాణ 24వ స్థానంలో ఉన్నాయి.

## పసిడి డిమాండ్ పైపైకి

**వాణిజ్యం**

**ముంబై, ఫిబ్రవరి 5:** దిగుమతి సుంకం తగ్గించడంతో దేశంలో బంగారానికి గిరాకీ పెరిగింది. దీనికి తోడు పెళ్లిళ్ల, పండగ సీజన్ కారణంగా 2024లో పసిడి డిమాండ్ 5శాతం పెరిగి 802.5 టన్నులకు చేరిందని ప్రపంచ స్వర్ణ మండలి వెల్లడిం చింది. ఈ యేడాదిలోనూ పుత్తడి గిరాకీ ఇదే స్థాయిలో ఉండొచ్చని అంచనా వేసింది. 2024 యేడాదికిగానూ ప్రపంచ వ్యాప్తంగా పసిడి వినియోగంపై ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజిసి) బుధవారం గణాంకాలు విడుదల చేసింది.



దాని ప్రకారం 2023లో బంగారం గిరాకీ 761 టన్నులుగా ఉండగా, గతేడాది ఆ మొత్తం 802.8 టన్నులకు పెరిగింది. 2025లో బంగారం గిరాకీ 700-800 టన్ను లు ఉండొచ్చని అంచనా వేస్తున్నాం. అయితే ఈ యేడాది ధరల్లో కొంత స్థిరత్వం వచ్చే అవకాశం ఉంది. దీంతో పెళ్లిళ్ల సీజన్‌లో బంగారు ఆభరణాల కొనుగోళ్లు పెరగొచ్చు. దిగు మతి సుంకాలు తగ్గించినప్పటికీ, గత యేడా ది కాలంలో దేశీయ మార్కెట్లో పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. కొన్ని నగరా ల్లో పది గ్రాముల పుత్తడి ఏకంగా రూ.86 వేల పైన పలుకు తోంది. మరోవైపు గతేడాది బంగారంలో పెట్టుబడులు 29శాతం పెరిగి 239.4 టన్నులకు చేరినట్లు జైన్ తెలిపారు. 2013 తర్వాత పసిడి పెట్టుబడుల్లో ఇదే అత్యధికం కావడం విశేషం. ఇక గతేడాది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ఏకంగా 73 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు జైన్ వెల్లడించారు. 2023లో కొనుగోలు చేసిన 16 టన్నులతో పోలిస్తే ఇది ఏకంగా నాలుగు రెట్లు కావడం విశేషం. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను పరిగణనలోకి తీసుకొని రిస్కును తగ్గించుకునే ఉద్దేశంతో కేంద్ర బ్యాంకు బంగారం నిల్వలు పెంచుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తు న్నారు.

## హోండా, నిస్సాన్ విలీనం లేనట్లే!

**ముంబై, ఫిబ్రవరి 5:** జపాన్‌కు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థలు హోండా మోటార్, నిస్సాన్ మోటార్ విలీనం కోసం గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఈ విలీన ప్రక్రియ ముందుకు కొనసాగడం లేదని తెలుస్తోంది. హోండా కంపెనీతో విలీనం ప్రతిపాదనలను రద్దు చేసుకోవాలని నిస్సాన్ భావిస్తోందని సంబంధిత వ్యక్తులు తెలియచేసి నట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. త్వరలో ఈ అంశంపై భేటీ అయి నిస్సాన్ బోర్డు సభ్యులు నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని ఎదుర్కొనేందుకు జపాన్‌లోని రెండో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ హోండా, మూడో అతి పెద్ద సంస్థ నిస్సాన్ విలీన ప్రక్రియ కోసం చర్చలు జరుపుతున్నట్లు గతేడాది ప్రకటించాయి. చైనా వాహన తయారీ సంస్థ బివైడి, ఇతర ఎలక్ట్రిక్ వాహనాల సంస్థల నుంచి పోటీ ఎదుర్కొంటున్న తరుణంలో విలీనం కోసం సిద్ధమయ్యాయి. అయితే రెండు కంపెనీల మధ్య పెరుగుతున్న విభేదాల కారణంగా చర్చలు కష్టంగా మారాయని సంబంధిత వ్యక్తులు



పేర్కొన్నారు. నిస్సాన్‌కంటే దాదాపు ఐదురెట్లు ఎక్కువ మార్కెట్ విలువ కలిగిన హోండా, దాని పునరుద్ధరణ ప్రణాళికలో భాగంగా నిస్సాన్ పురోగతిపై ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఈ విలీనం రద్దు కావచ్చని జపాన్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే అంశంపై ఇతర సంస్థల ప్రతినిధులు స్పందించేందుకు నిరాకరించారు.

## ఎఐలో రూ.2వేల కోట్లు పెట్టుబడి: భవీశ్ అగర్వాల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ కృత్రిమ మేధలో క్రమంగా పెట్టుబడులు పెంచుకుంటున్నారు. తాజాగా ఈ స్టార్టప్‌లో రూ.2వేల కోట్లు పెట్టుబడి పెట్టారు. వచ్చే యేడాది నాటికి ఈ పెట్టుబడిని రూ.10వేల కోట్లకు పెంచాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని అగర్వాల్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. కృత్రిమ మేధ సాంకేతికతను మెరుగు పరిచేందుకు కొత్త ఎఐ ల్యాబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. యేడాది నుంచి కృత్రిమ మేధ సాంకేతికతపై పనిచేస్తున్నట్లు అగర్వాల్ తెలిపారు. భారత్ కోసం ఎఐని అభివృద్ధి చేయడంపైనే తమ దృష్టి ఉందని పేర్కొన్నారు. దేశీయ భాషలు, డేటా కొరత వంటి వాటిపై ఎఐ పనితీరును మెరుగుపరిచేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే భారత్ మొట్టమొదటి లార్జ్ లాంగ్వేజ్ మోడల్ కృత్రిమ్-1ను లాంచ్ చేసింది. అది బేసిక్ 7బి మోడల్. తాజాగా కృత్రిమ్-2 పేరిట మెరుగైన మోడల్‌ను విజన్ లాంగ్వేజ్ మోడల్ చిత్రార్థ్-1, స్పీచ్ ప్రాసెసింగ్ కోసం ధ్వని-1ను ప్రవేశపెట్టనుంది. ఈ కృత్రిమి మోడళ్లు తెలుగుతో పాటూ, ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, తమిళం, మరాఠీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, ఒడియా, అస్సామీ ఈ భాషలకు సపోర్ట్ చేస్తాయి. ఇప్పటి వరకు అమెరికా, చైనా సంస్థలు ఆవిష్కరించిన కృత్రిమమేధ మోడళ్లను ప్రపంచం వినియోగిస్తుండగా, మన దేశం నుంచీ సొంత ఎఐ మోడల్‌ను ఈ యేడాదిలో ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్రం తాజాగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్‌లో మొట్టమొదటి జిబి200ఎఐ సూపర్ కంప్యూటర్‌ను ఎన్విడియా భాగస్వామ్యంలో తీసుకొచ్చేందుకు కృత్రిమ్ సిద్ధమవుతోంది. మార్చి నాటికి ఇది అందుబాటులోకి రానున్నట్లు ఓలా సిఇఒ తెలిపారు. క్లౌడ్ ఆధారిత ఎఐ సేవ కృత్రిమ్ క్లౌడ్‌ను కూడా కంపెనీ ప్రారంభించినట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కృత్రిమ్ ఎఐని 2023లో ప్రారంభించారు. ఇప్పటికే వెంచర్‌కేపిటల్ ఫండ్ మ్యాట్రిక్స్ పార్టనర్స్ ఇండియా నేతృత్వంలోని ఇతర పెట్టుబడిదారుల నుంచి 50 మిలియన్ డాలర్లను సమకూర్చుకుంది. దీంతో 2024లో భారత్ మొదటి యూనికార్న్‌గా అవతరించింది. బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన మొదటి భారతీయ ఎఐ సంస్థగానూ నిలిచింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అమెరికా-చైనా మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు, అధిక వెయిటేజీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. దీంతో పాటు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలు శుక్రవారం వెలువడ నున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తుండడం సూచీలు నష్టాలకు కారణమయ్యాయి. నిఫ్టీ 23,700 దిగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 312.53 పాయింట్లు నష్టపోయి 78,271.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.95 పాయింట్ల నష్టంతో 23,696.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 39 పైసలు క్షీణించి రూ.87.46 వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. ఏసియన్ పెయింట్స్, టైటాన్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.